జనవరి - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



జోహార్
మైనేని వెంకటరత్నం




# 15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు

## 2017 డిసెంబర్ 9,10,11 తేదీలు; శ్రీకాకుళం


జస్టిస్ టి.రజని, హైకోర్టు న్యాయమూర్తి


రమాదేవి, ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి


పి.మధు , సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి


కె.రామకృష్ణ , సిపిఐ, రాష్ట్ర కార్యదర్శి


కిల్లి కృపారాణి, మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ


కింజరపు రామ్మోహన్‌నాయుడు, పార్లమెంట్ సభ్యులు, శ్రీకాకుళం


చౌదరి ధనలక్ష్మి, జెడ్‌పి చైర్‌పర్సన్, శ్రీకాకుళం


గుండ లక్ష్మీదేవి, శాసన సభ్యురాలు, శ్రీకాకుళం


ఏపియుటియఫ్ న్యూస్ యాప్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు


కె.ఎస్.లక్ష్మణరావు, మాజీ శాసనమండలి సభ్యులు

# ఐక్య ఉపాధ్యాయ

**విద్యా విషయక మాసపత్రిక**

**జనవరి - 2018**

సంపుటి- 44 సంచిక : 01



## సంపాదక వర్గం

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు** ప్రధాన సంపాదకులు

**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు

**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు

**సిహెచ్.శ్రీహరి** సంపాదకవర్గ సభ్యులు

**కె.నాగమల్లేశ్వరరావు** సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| మహోన్నత వ్యక్తి మైనేని | -05 |
| స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయిపూలే | -06 |
| 15 రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు | -07 |
| ఫ్యాప్టో ఛలో అసెంబ్లీ | -16 |
| ఆంధ్రప్రదేశ్ విద్యారంగం | -17 |
| పరీక్షలే మన చదువులకు ..... | -19 |
| టీచర్లపై దుష్ప్రచారం.... | -21 |
| ఉద్యోగుల ఆదాయపు పన్ను | -23 |
| ప్రతిభ - జ్ఞానం - నైపుణ్యం | -25 |
| రాష్ట్ర మహాసభల దృశ్యమాలిక | -27 |
| ఎఫ్ఆర్‌డిఏ బిల్లు | - 31 |
| పెన్షన్ సాధన సమితి ఆవిర్భావం | - 33 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -35 |
| ప్రశ్నోత్తరాలు | -37 |
| ఉద్యమ వార్తలు | -38 |
| ప్రభుత్వఉత్తర్వులు | -54 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBINO534641**



**ఐక్య ఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website: www.aputf.org
E-mail: ikyopadhyaya1975@gmail.com


# సామాజిక చైతన్యమే లక్ష్యంగా ఐక్యఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 1974 ఆగస్టు 10న చారిత్రక అవసరంగా ఏర్పడిన ఆరు నెలలకు ఐక్యఉపాధ్యాయ మాసపత్రిక ప్రారంభించబడింది. 1975 జనవరిలో ప్రారంభించబడిన పత్రిక 43 సంవత్సరాలు పూర్తిచేసుకొని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్నది.

ప్రారంభంనుండి నేటివరకు నిర్దేశించుకున్న లక్ష్యంవైపు సాగిపోతున్నది. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్ళు, ఎన్నో అవాంతరాలు, ఎన్నో అడ్డంకులు అన్నింటిని అధిగమిస్తూ సామాజిక చైతన్యమే లక్ష్యంగా పయనిస్తోంది.

ఉపాధ్యాయుల సమస్యలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఉపాధ్యాయుల సందేహాలకు సమాధానాలతో ఉపాధ్యాయులకు కరదీపికగా ఉంటున్నది. విద్యారంగం పోకడలూ, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ గమనం తదితర అంశాలను లోతుగా విశ్లేషణ చేస్తూ తన సూత్రబద్ధ వైఖరిని చాటుకుంటున్నది.

పాలకులు విద్యను కార్పోరేటీకరణవైపు వేగంగా పరుగులు తీయిస్తున్న నేపథ్యంలో, మత చాంధసవాదం పెచ్చరిల్లుతున్న తరుణంలో ఏ ప్రయత్నం వెనుక ఏ ఉద్దేశ్యం ఉందో తెలియజేస్తూ ఉపాధ్యాయులను చైతన్య పరిచేందుకు శతధాప్రయత్నిస్తూనే ఉంది.

నాటి ఎమర్జెన్సీ కాలంనుండి, ఈనాటి వేర్పాటువాద ఉద్యమాలను, సమైక్యపోరాటా లను తనదైన శైలిలో విశ్లేషణచేస్తూ పాఠకులనూ చైతన్యం చేయడానికి ప్రయత్నిస్తూనే ఉంది. అవినీతిని సాధారణీకరించే పరిస్థితులు ప్రబలంగా నాటుకుంటున్న తరుణంలో అవినీతికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులను చైతన్య పరిచేసేందుకు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నది.

విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులు తమ కబంధహస్తాలతో కబళించాలనే ప్రయత్నం ఒకవైపు, వాటికి వెన్నుదన్నుగా పాలకవర్గాలు మరోవైపు, మతతత్వ ధోరణులను పాఠ్యాంశాలలోకి, విద్యారంగంలోకి చొప్పించాలనే ప్రయత్నం ఇంకోవైపు సవాళ్ళను విసురుతున్న పరిస్థితులలో ప్రభుత్వ విద్యారంగాన్ని నిలబెట్టుకోవడం, లౌకికతత్వాన్ని కాపాడుకోవటం తక్షణ కర్తవ్యాలుగా భావించి ఐక్యఉపాధ్యాయ కృషిని కొనసాగిస్తోంది.

విషయం ఎంతున్నా దానిని ఉపాధ్యాయులవద్దకు చేర్చడం పెద్ద సవాల్‌గా మారింది. అత్యధిక సర్క్యులేషన్ కలిగిన పత్రికగా ఉన్నప్పటికీ ఇంకా అనేకమంది ఉపాధ్యాయుల వద్దకు చేర్చవలసిన బాధ్యత అత్యవసరంగా స్వీకరించాలి. ప్రతి యుటియఫ్ కార్యకర్త ఈ బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకోవాలి. మరింతమంది ఉపాధ్యాయుల చెంతకు పత్రికను చేర్చాలి. మైనేనిగారి వారసులంగా ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార వాణిని ఉపాధ్యాయుల మధ్యకు చేర్చే సాధనంగా “ఐక్యఉపాధ్యాయ” సర్క్యులేషన్‌ను పెంచాలి. పత్రిక ఎదుగుదలకు అవసరమైన సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తూ ఈ పత్రికా పుత్రికను దీవించమని ఉపాధ్యాయ లోకాన్ని కోరుతున్నాం.

**అందరికి నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు....**

# జాతీయం అంతర్జాతీయం

**దబోల్కర్, పన్సారే హత్యకేసుల దర్యాప్తుపై బోంబే హైకోర్టు బెంచ్ తీవ్ర వ్యాఖ్యలు**

కళాకారులపైనా, ఇతరులపైనా బెదిరింపులకు పాల్పడడం, తమ అభిప్రాయం చెప్పిన వారిపై దాడులు చేయడం ద్వారా దేశం తన ప్రతిష్ఠను తానే దిగజార్చుకుంటున్నదని, తలదించుకొనే దుస్థితి నెలకొందని బాంబే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హత్యకు గురైన నరేంద్ర దబోల్కర్, గోవింద్ పన్సారే కుటుంబ సభ్యులు దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. 2013లో దబోల్కర్, 2015లో పన్సారే హత్య చేయబడ్డారు. దర్యాప్తు సంస్థలు ఇప్పటివరకు అనుమానితులను అరెస్టు చేయక పోవడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కళాకారులను, ప్రదర్శన కారులను ఇలా బెదిరించడం ఏ దేశంలో అయినా మీరు చూశారా? అంటూ పద్మావతి సినిమా వివాదాన్ని ప్రస్తావించింది. "మనది ఒక పెద్ద ప్రజాస్వామ్యదేశం. ఒక ప్రజాస్వామ్య దేశంగా దాని కీర్తి ప్రతిష్టలు ఆందోళనకరంగా మారాయి" అని జస్టిస్ ధర్మాధికారి వ్యాఖ్యానించారు.

**ఉద్యోగ, కార్మిక సమస్యలపై ఆర్థికమంత్రికి కేంద్ర కార్మిక సంఘాల వినతి**

కేంద్ర ఆర్థికమంత్రి కేంద్ర కార్మిక సంఘాలతో డిసెంబర్ 5న సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌కు ముందు ఇటువంటి సమావేశం ప్రతి సంవత్సరం జరగడం రివాజు. ఈ సమావేశానికి 12 సంఘాలను ఆహ్వానించారు. ప్రతి సంఘానికి 3,4 నిమిషాలు సమయం ఇచ్చి చెప్పనున్నారు. దీంతో పెద్ద ప్రయోజనం లేదని ఈసారి 10 సంఘాలు కలిసి ఒక ఉమ్మడి రెప్రజెంటేషన్ ఇచ్చాయి.

అందులోని కొన్ని అంశాలు....

1. నూతన పెన్షన్ విధానం ఉపసంహరించుకోవాలి.
2. గ్రాట్యుటి 20 లక్షలకు పెంచాలి.
3. ఆదాయపరిమితి 5 లక్షలకు పెంచాలి.
4. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు, క్యాజువల్ ఉద్యోగులకు రెగ్యులర్ వేతనం ఇవ్వాలి.
5. ఆరోగ్యం, విద్య, ఆహారభద్రత తదితర రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి.
6. పోస్టుల రద్దు ఆపాలి. కొత్త పోస్టుల సృష్టించడంలో నిషేధం ఎత్తివేయాలి.
7. పిఎఫ్ మొత్తాలను షేర్ మార్కెట్‌కు తరలించడం ఆపాలి.
8. ధరలను నియంత్రించాలి.
9. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి.

సిఐటియు నాయకులు హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్ల వ్యాపార ప్రయోజనాలకోసం కాకుండా, ప్రపంచ ఆకలి సూచిలో భారత్‌స్థానం మెరుగుపడేందుకు బడ్జెట్ ప్రతిపాదనలు చేయాలని కోరారు.

**జాతీయ విద్యావిధాన రిపోర్టు మార్చి తర్వాతనే**

దాదాపు రెండేళ్ళుగా ఎదురుచూస్తున్న జాతీయ విద్యావిధాన రిపోర్టు మరో మూడు నెలలు వాయిదా పడింది. 2016లో టిఎస్ఆర్ సుబ్రహ్మణ్యం కమిటీ కేంద్రానికి రిపోర్టు సమర్పించగా దాన్ని బహిర్గతపర్చకుండా తాను కోరుకొన్న మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకొంది. తాను నియమించిన కమిటీ రిపోర్టు తానే ఒప్పుకోని వైఖరి కేంద్ర ప్రభుత్వం తీసుకొంది. పునఃపరిశీలనకు ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరిరంగన్‌తో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ మార్చి వరకు గడువు కోరడంతో మరో మూడు నెలలు రిపోర్టుకై ఆగాల్సివుంది.

నవంబర్‌లో ఫిక్కి 67 దేశాల ప్రతినిధులతో ఉన్నత విద్యపై 3 రోజుల సదస్సు నిర్వహించింది. ఈ సమావేశంలో కేంద్ర మానవ వనరుల శాఖ జాయింట్ సెక్రటరీ డా॥ యన్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ "త్వరలో జాతీయ విద్యావిధానం ప్రకటించనున్నాము. విద్యావ్యవస్థను సరళీకరించనున్నాము. ప్రైవేటు భాగస్వామ్యంను ప్రోత్సహిస్తాము" అని చెప్పారు.

కాబట్టి ఈ రిపోర్టు ఎలా వుండబోతుందో అర్థం చేసుకోవచ్చు. ఫిక్కి జోక్యం కూడా స్పష్టంగానే కనిపిస్తోంది. భారతదేశంలో 30 కోట్ల నుండి విద్యార్థుల చదువును కొన్ని వ్యాపారవర్గాలు, సామాజిక సంస్థలు నిర్ణయించపూనుకొంటున్నాయి.

**ముగిసిన ముగాబే శకం**

ఒకప్పటి జింబాబ్వే స్వాతంత్ర్య సమరయోధుడు, వామపక్ష వాది అయిన రాబర్ట్ ముగాబే దేశాధ్యక్షుడుగా అవమానకరంగా గద్దె దిగాల్సి వచ్చింది. ఆరు దశాబ్దాల పాటు జింబాబ్వే రాజకీయాలను శాసించిన ముగాబే మిలటరీ జోక్యంతో గృహ నిర్బంధంలో వుండి, చివరకు మాజీ ఉపాధ్యక్షుడు మంగాగ్వాకు అధికారం అప్పగించవలసివచ్చింది.

బ్రిటీష్ కాలనీగా వుండిన రొడీషియా (జింబాబ్వే) స్వాతంత్ర్య పోరాటంలో ముగాబేది కీలకపాత్ర. దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు ఉద్యమంతో, ఏఎన్‌సితో సంబంధాలు కలిగి ఒక ప్రగతిశీల శక్తిగా వుండినాడు. శ్వేత జాతీయుల చేతిలో వున్న భూములను ప్రజలకు పంపకం చేయడం ద్వారా తిరుగులేని నేతగా మారాడు. కానీ ముగాబే తర్వాత అనుసరించిన నయాఉదారవాద విధానాల వలన ప్రజలకు దూరమైనాడు. తన భార్యకు అధికార బదలాయింపుకు సిద్ధపడడంతో స్వంత పార్టీలోనే తిరుగుబాటు మొదలై ఉద్వాసన పలికే పరిస్థితి వచ్చింది.


**బాషా నైపుణ్యాల పెంపుకు ఫిన్‌లాండ్ ప్రత్యేక కృషి**

100యేళ్ళక్రితం పేద దేశంగా వుండిన ఫిన్‌లాండ్, విద్యావ్యవస్థ వల్లనే నేడు ప్రముఖ దేశంగా మారింది. చిన్నదేశమైనా పెద్ద "నోకియా కంపెనీ"ని సృష్టించింది. 2030 నాటికి దేశంలో అత్యున్నత విద్యా నైపుణ్యాలు లేని "ఒక్క వ్యక్తీ లేకుండా" ఉండేందుకు, వలసలు పెరుగుతున్న కారణంగా వచ్చే పరిస్థితులు తనకు అనుకూలంగా మలచుకోవడానికి ప్రణాళికలు తయారు చేస్తోంది.

భాషలమీద ప్రత్యేక దృష్టి పెడుతూ ఒక రిపోర్టు తయారుచేసింది. "భాష ప్రాథమిక తరగతుల్లో సమర్థవంతంగా నేర్పాలి. భాషా నైపుణ్యాభివృద్ధికి ఫిన్‌లాండ్ విద్యావ్యవస్థ కట్టుబడుతుంది. విదేశీ భాషలు నేర్చుకోవడం ద్వారా పిల్లలు అనేక సంస్కృతులను అర్థం చేసుకొంటారు. ప్రపంచంలో ఎక్కడికైనా ఎగిరి పోగలరు" అని రిపోర్టు తెలిపింది. అయితే విదేశీ భాషలు రోజువారీ తరగతుల్లో కాకుండా పని స్థలాలలో, వివిధ కృత్యాలలో నాన్ ఫార్మల్‌గా నేర్పాలనుకొంటున్నారు. వలసలు పెరుగుతున్న కారణంగా విదేశీ భాషల్లో సామర్థ్యం పెంచడం ఒక అవసరంగా ఫిన్‌లాండ్ విద్యావ్యవస్థ గుర్తించింది. జాతీయ భాషా విధానం రూపకల్పనకోసం సూచనలను, సలహాలను కోరుతూ ఈ రిపోర్టును ప్రజలముందుంచింది.

జనవరి 12న మైనేని వర్ధంతి సందర్భంగా....

# మహోన్నత వ్యక్తి మైనేని



టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

పదునైన కలం, గంభీర స్వరం, మృదువైన మాట, చెరగని చిరునవ్వు, భాషపై పట్టు, నాయకత్వ లక్షణం కలబోసిన మహోన్నత వ్యక్తి మైనేని.

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకులలో ముఖ్యులైన మైనేని వెంకటరత్నం 1928 సం॥ అక్టోబర్ 29న గుంటూరు జిల్లా అమర్తలూరులో జన్మించారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రారంభకులుగా ఆయన చూపిన చొరవ మరువలేనిది. పత్రికలో వైవిధ్యభరితమైన శీర్షికలు, కవితలు, గేయాలు ముఖ్య ఆకర్షణగా ఉండేవి. ఆయన నిర్వహించిన గుసగుసలు శీర్షిక విశేష ప్రాచుర్యం పొందింది. నియమ నిబంధనలు, జాబులు – జవాబులు తదితర శీర్షికలతో ఐక్యఉపాధ్యాయ పత్రిక పట్ల ఉపాధ్యాయులు ఆర్షితులయ్యేలా చేసిన ఘనత మైనేనిదే.

రాశిలోను, వాసిలోను మెరుగుగా ఉండేవిధంగా ఐక్య ఉపాధ్యాయ పత్రికను తీర్చిదిద్దారు. కార్యకర్తలకు దిక్సూచిగా, కరదీపికగా ఉండేదిగా, ఆలోచింపచేసే కార్టూన్‌లతో పాఠకులకు ఆసక్తికరంగా ఉండే విధంగా పత్రికను తీర్చిదిద్దారు. స్వయంగా పలు శీర్షికలను నిర్వహించడంతోపాటు ఎంతోమంది రచయితలను ప్రోత్సహించే వారు.

అభ్యుదయభావాలతో, భాషానైపుణ్యంతో, ఆయన చేసే గంభీర మైన ఉపన్యాసాలు శ్రోతల ను కట్టిపడేసేవి. విద్యా గోష్టులలో, సభలు సమా వేశాలలో విద్యారంగం గురించి సాధికారికంగా ప్రసంగించే వారు. వారికి సాహిత్యంపట్ల మక్కువ ఎక్కువ. యుటియఫ్ కాసెట్లు తయారు చేయాలనే ఉద్ధేశ్యంతో పాటలు సేకరించి, ప్రజానాట్య మండలి వారితో పాడించి, రికార్డు చేయించి విడుదల చేయడం జరిగింది. నెల్లూరు మహాసభలలో తొలి స్వాగత గీతం నేటికి నాటి కార్యకర్తలు మదిలో నిలిచిపోయింది.

యుటియఫ్‌తోపాటు పలు ప్రజాసంఘాలలో పనిచేసేవారు. అభ్యుదయ వివాహాలే నిర్వహించేవారు. జనవిజ్ఞాన వేదిక కార్యకర్తగా, సాహితీ కార్యక్రమాలలో వక్తగా బహుముఖ సేవలందించారు.

1990 జనవరి 12న ప్రయాణమార్గంలో మరణించారు. ఉద్యమ కార్యక్రమంలోనే తుదిశ్వాస విడిన ధన్యజీవి మైనేని. వారి ఆశయాల సాధనలో కృషి చేయడం, ఐక్యఉపాధ్యాయ పత్రిక సర్క్యులేషన్ పెంచుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలం. మైనేని వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిద్దాం. సాహితీ వెలుగులను, ఉద్యమ స్ఫూర్తిని మనకి వదిలివెళ్ళిన మైనేని వెంకటరత్నం మరుపురాని మహోన్నత వ్యక్తి.

## మన మైనేని

– వడ్లమాను వెంకటేశ్వర్లు, తెనాలి

అమృతలూరులో అరుణోదయం
తెలుగుతల్లికి కళాపూర్ణోదయం
సాహితీసౌరభాల చంద్రోదయం
ఆంధ్రమాత జిలుగువెలుగుల వసంతోదయం
ఉత్తమ బోధనా పటిమ సౌరభం
కమనీయ కవిత్వ చందన సుగంధం
లలిత లలిత భావభరిత పాండిత్యం
ఆదర్శక్రియాశీల అగ్రనాయకత్వం
సమత సౌరభాలను సమంగా పంచాలని
మమత మాధుర్యాన్ని అందరికి అందించాలని
హక్కుల సాధనకై అగ్రభాగాన నిలిచి
ఆత్మత్యాగంతో కొవ్వొత్తిలా కరిగిపోయె
కార్యకర్తలను కంటితో కదిలించి
గళంతో కర్తవ్యాన్ని ప్రబోధించి
ఐక్యతా వేదికకు సోపానాలు నిర్మించి
ఉపాధ్యాయ ఉద్యమానికి ఊపిరి లూదె.

(పునఃముద్రణ)

**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | | |
|---|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ₹ | 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ₹ | 11,000 |

మందరపు హైమవతి

# స్ఫూర్తిప్రదాత సావిత్రిబాయిపూలే



నలిగిన దారుల్లో నడవడం గొప్పకాదు. కొత్తదారి వేయగలిగిన వాళ్ళే నాయకులు, స్ఫూర్తిప్రదాతలు. అలాంటివారిలో సావిత్రీ బాయిపూలే ఒకరు. ఒక అట్టడుగు కులంలో పుట్టి స్వయంకృషితో పైకెదిగి, సమాజానికి సేవ చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే.

ఈ దేశంలో పాములకు పాలుపోస్తారు. చీమలకు పంచదార పెడ్తారు. చెట్లను పూజిస్తారు. కుక్కలకు గుళ్ళు కడతారు. కానీ సాటిమనిషిని అంటరానివానిగా భావిస్తారు. తాకితే మైల పడతామని వెలివాడలనే చిరునామాలుగా చేస్తారు. పంచములకు చదువక్కర లేదని నిషేధిస్తారు. ఆడవాళ్ళు అక్షరాల కవాటాలు తెరవకూడదని ఆజ్ఞాపిస్తారు. అజ్ఞాన కూపంలోనే పడివుండమని నియమాలు విధింస్తారు.

సావిత్రిబాయిపూలే శతాబ్దాలకిందటే సమాజంలోని పితృ స్వామ్య భావజాలాన్ని ధిక్కరించి చదువుకొని తన తోటివారికి చదువు చెప్పింది. తక్కువ కులాలవాళ్ళకు, స్త్రీలకు చదువెందుకన్న ఆనాటి రోజుల్లోనే మూఢ నమ్మకాలను ఎదురించింది. చదువు నేర్చుకొని స్త్రీలు జ్ఞాన నేత్రాలు తెరవాలని ఉద్భోధించింది. తాను చదువుకొని అణగారిన వర్గాలకు ఉపాధ్యాయిని అయింది. సుమారు 200ఏళ్ళకిందటే అలా ఒక ఆడపిల్ల వీధిలోకి వచ్చి అట్టడుగు కులాల వారికి చదువు చెప్పడం ఒక సాహసోపేతమైన చర్య అప్పట్లో.

సావిత్రిబాయి ఆ కాలంలోనే నిమ్నవర్గాలకు ఆంగ్లభాష అందు బాటులోకి రావాలని కోరుకుంది. భర్తకు బానిసలాగా కాకుండా, ఒక వ్యక్తిలా, ఒక శక్తిలా ఎదిగింది. దానికి భర్త జ్యోతిరావుపూలే తోడ్పాటు అందింది. ఆమె గతించి ఒక శతాబ్దం గడిచినా, ఇంకా బాలికల విద్య అలాగే వుంది. హైస్కూలుకు వచ్చే సరికి ఆడ పిల్లల్లో చదువుకొనే వారి శాతం తగ్గిపోతుంది. ఉద్యో గినుల శాతమూ తక్కువే.

అభివృద్ధి చెందిన దేశాలలో విద్య ప్రభుత్వరంగంలోఉంటూ అందుబాటులో వుంటే భారత దేశంలో అది అతి తక్కువ శాతం వుంది. 189 దేశాల మానవాభివృద్ధి సూచికలో మన దేశం 125వ స్థానంలోవుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆడపిల్లలపై జరుగుతున్న హింస, రక్తహీనత, బడిమానివేయటం వంటి సమస్యలు అధికంగానే వున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సంఖ్య తక్కువగా ఉంటూ మహిళా ఉపాధ్యాయినులపై భారం అధికంగా ఉంటోంది. పని ఒత్తిడి, సౌకర్యాలలేమి, మహిళా ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయితే ప్రైవేట్, కార్పొరేట్ రంగాలలో పనిచేసే మహిళల స్థితి మరీ తీసికట్టుగా వుంది. మహిళా సాధికారికత కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, పని ప్రదేశాలలో రక్షణ, సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులదే. కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవు 2 సం॥లు ఉండగా ఆంధ్ర ప్రదేశ్‌లో 60 రోజులు మాత్రమే ఉండటం మహిళల పట్ల ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెబుతున్నాయి.

బాలికలకు సమాజం, కుటుంబం అండదండలుగా ఉండాలి. శాస్త్రీయ భావ జాలాన్ని ప్రేరేపిస్తూ మూఢత్వాన్ని తొలగించేం దుకు ప్రయత్నించాలి. కంటి తుడువుగా మధ్యాహ్న భోజనం కాకుండా పౌష్టికాహారాన్ని పాఠశాలల్లో అందించాలి. అందుకొరకు నిధులు పెంచాలి. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా శానిటరీ నాప్‌కిన్స్‌పై వేసిన 12% జిఎస్‌టిని రద్దుచేయాలి. పాఠశాలలోని బాలికలకు ప్రభుత్వమే ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్ అందించాలి. పాఠశాల స్థాయినుండే జీవన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలి.

తరాలు గడిచినా ఈనాటికీ బాలికలు ఉన్నత పాఠశాలల్లో సరియైన మలమూత్ర శాలలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మంచినీళ్ళు కూడ తాగకుండా ఆరోగ్యాన్ని చెడగొట్టు కుంటున్నారు. 21వ శతాబ్దంలో కూడ ఇంకా చదువుల వెలుగులకు దూరంగా వున్నవారు చాలా శాతమే వున్నారు. ఆడ పిల్లల్లో ఇంకా అడపాదడపా బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. పురుషాధిక్య సమాజంలో మానవ సంబంధాలు తరిగిపోయి ఆర్థిక సంబంధాలు పెరిగిపోయిన నేపథ్యంలో మహిళ మార్కెట్ వస్తువుగా మారిపోయింది. స్త్రీ ఒక భోగ వస్తువుగా, ప్రచార సాధనంగా, అందాల బొమ్మగా పరిణమించింది. పట్టపగలే మానభంగాల మారణహోమాలు జరుగు తున్నాయి. నిర్భయ ఘటనలు నిర్భయంగా కొనసాగుతూనే వున్నాయి.

నేడు కడుపులో వున్నది ఆడపిండమని తెలిసాక కడుపులోనే అంతమొందిస్తున్నారు. ఈనాడు ప్రతి వెయ్యిమంది పురుషులకు సమానంగా ఆడ పిల్లలు వుండడం లేదు. పెళ్ళి వయసువచ్చిన మగపిల్లలకు అమ్మాయిలు దొరకకపోవడం నేటి నగ్న సత్యం.

ఇలాంటి పరిస్థితుల్లో ఒక తక్కువ జాతికులంలో పుట్టి చదువుకొని విద్యావంతురాలై, బాలికలకు ఎన్నో పాఠశాలలు స్థాపించి, తాను స్వయంగా ఉపాధ్యాయినై ఎందరినో అక్షరాస్యుల్ని చేసి వారి జీవితాల్లో వెలుగులు వెదజల్లిన సావిత్రీబాయిపూలే జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం. కేవలం విద్యావ్యాప్తే కాక ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నలుగురికీ ఆదర్శంగా నిలిచిన ఆమె ప్రేరణతో ఆడ పిల్లలు బాగా చదువుకొని ఆత్మవిశ్వాస గీతాలుగా ఎదగాలి.

ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో సావిత్రీబాయిపూలే బోధనలు ఆచరణ రూపంలో తేవాలి. ఇదే మనం ఆమెకిచ్చే అపురూప నివాళి.

# ఉద్యమ స్ఫూర్తిని నింపిన 15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు శ్రీకాకుళంలో అత్యంత ఉత్సాహ పూరితమైన, ఉత్తేజభరితమైన వాతావరణంలో 2017 డిసెంబర్ 9,10,11 తేదీల్లో జరిగాయి.

అమరజీవి దాచూరి రామిరెడ్డినగర్ (ప్రభుత్వ డిగ్రీకళాశాల) విశాలమైన ప్రాంగణంలో 9వ తేదీ ఉదయం 9:30 గంటలకు పతాకావిష్కరణలు ప్రారంభం అయ్యాయి.

మొదటి మహాసభ జరుపుకున్న (రాజమండ్రి) తూర్పుగోదావరి జిల్లా నుండి 14వ మహాసభలు జరిపిన పశ్చిమగోదావరి (ఏలూరు) వరకు రాష్ట్ర మహాసభలు నిర్వహించిన అన్ని జిల్లాల నుండి పతాకాలతో జాతాగా వచ్చిన కార్యకర్తలు వారి వారి జిల్లా పతాకాలు తీసుకురాగా రాష్ట్ర ఆఫీసుబేరర్లు పతాకాలు స్వీకరించి ప్రాంగణంలో ప్రతిష్టించారు. కార్యకర్తల నినాదాలతో ఉత్తేజపూరిత వాతావరణంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥బాబూరావు జాతీయ పతాకావిష్కరణ చేయగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు యుటియఫ్ పతాకాన్ని, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటియఫ్ జిందాబాద్, ఎస్‌టిఎఫ్ఐ జిందాబాద్ అంటూ కార్యకర్తల నినాదాలతో సభాప్రాంగణం హోరెత్తింది. అనంతరం అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం అంటూ అమర వీరుల స్థూపం వద్ద రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.



మహాసభల ప్రారంభ సభకు రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తొలుత అమరజీవి చెన్నుపాటి చిత్రపటానికి సీనియర్ కార్యకర్త టి.కొండాచారి పూలమాలవేసి నివాళులర్పించారు. వేదికమీద ఆసీనులైన వారందరూ చెన్నుపాటికి జోహార్లు అర్పించారు.

15వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కాళీపట్నం రామారావు (కారా మాస్టారు) స్వాగతోపన్యాసం చేశారు.

ఎంతోమంది గొప్ప సాహిత్యవేత్తలు ఉద్యమకారులకు నిలయమైన శ్రీకాకుళం మహాసభలకు ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందంటూ శ్రమ జీవుల కృషి వలనే సమాజ అభివృద్ధి జరుగుతుందని, కావున శ్రమజీవుల ఋణం తీర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు నిచ్చారు.

## విద్యతోనే అభివృద్ధి



ముఖ్య అతిథి పార్లమెంట్ సభ్యుడు ఎం.బి. రాజేష్ (కేరళ) మహాసభలను ప్రారంభిస్తూ ప్రసంగించారు. విద్యారంగంలో నయా ఉదారవాద విధానాలు, మతోన్మాద విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ఆ విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు లక్షలకోట్లు రాయితీలు కల్పిస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతున్నాయని అన్నారు. కేరళ ప్రభుత్వం విద్యారంగంలో కార్పొరేట్‌లకు అవకాశం ఇవ్వకుండా పాఠశాల విద్యను ప్రభుత్వరంగంలో ఉచితంగా అందిస్తుందన్నారు. కేరళ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలనే అంతర్జాతీయ ప్రమాణాలు గల పాఠశాలలుగా తీర్చి దిద్దాలని ఒక్కో పాఠశాలకు కోటి రూపాయలు వంతున 1000 పాఠశాలలకు బడ్జెట్ కేటాయించిందని తెలిపారు.

కేరళ ప్రభుత్వం సిపిఎస్ పథకం రద్దు చేయుటకు కేబినెట్‌లో తీర్మానం చేసి ప్రత్యేకంగా కమిటీ వేసిందని, అవసరమయితే ఉద్యోగుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అలా చేయాలని కోరారు.



### జస్టిస్ టి.రజని

ప్రారంభ సభలో ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిన్ టి.రజని మాట్లాడుతూ మహిళా విద్యను లిటరసీ రేట్‌తో పోల్చరాదని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు అలవర్చుకొనేలా, నీతి వ్యాక్యాలు, సమాజంలో పరిస్థితిని అర్థం చేసుకునేలా పాఠాలు చెప్పాలని అన్నారు. పాఠాలు ప్రేమతో చెప్పాలని, పిల్లల ప్రవర్తన మీద ఉపాధ్యాయుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు.

మహిళా సాధికారిత అంటే చదువులో, ఆర్థికంగా ఉన్నతస్థాయిలో ఉండటమేనా అని ప్రశ్నించారు. మనిషి ఏ స్థాయిలో ఉన్నాడనడం కంటే ఏ దృకృధంతో ఉన్నారనేది ప్రధానమైన విషయమని అన్నారు. సమాజం పట్ల, ప్రజల పట్ల మంచి దృక్పథం లేనివారు ఏ స్థాయిలో ఉన్నా ప్రయోజనం లేదన్నారు.

మహిళలకు పార్లమెంటులో సీట్లు, ఉన్నతస్థాయి పదవులు ఉద్యోగాలు ఎన్ని ఉన్నాయనే నెంబర్ గేమ్‌కన్నా స్త్రీ దృక్పథం కలిగి ఉంటేనే అది ప్రయోజనమన్నారు.

విద్యార్థుల వ్యక్తిత్వాన్ని పెంపొందించే అవకాశం టీచర్స్‌కి మాత్రమే ఉందని, నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పిలుపునిచ్చారు.

### కింజారపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం ఎంపి కింజారపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, బడ్జెట్ పెంచుతున్నదని తెలిపారు. కాంట్రి బ్యూటరీ పెన్షన్ విధానం శాపం లాంటిదని ముఖ్యమంత్రి చర్చించి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని అన్నారు.



### స్థానిక శాసన సభ్యులు

శ్రీమతి గుండ లక్ష్మిదేవి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని, ఉపాధ్యాయులే అభివృద్ధికి కీలకమని అన్నారు.



### జిఎస్‌టి వల్ల ప్రజలకు భారాలు – ప్రొ॥ కె.నాగేశ్వర్

చైతన్య సదస్సులో మాజీ ఎమ్మెల్సీ ప్రొ॥ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టి వెనక సామాజిక, రాజకీయ దృక్పథాన్ని అర్థం చేసుకోవాలన్నారు. సామాన్య ప్రజలు ఉపయో గించే వస్తువులపై పన్నులభారం పెంచార న్నారు. మహిళలు వాడే నాప్‌కిన్స్ పై జిఎస్‌టి పెంచడం ప్రభుత్వ వైఖరి తెలుస్తోందన్నారు. జిఎస్‌టి వల్ల రాష్ట్రాలకున్నా అధికారాలు కోల్పోయి అన్ని రాష్ట్రాలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలు అవుతున్నాయని అన్నారు. పెట్రోలు లాంటివి జిఎస్‌టి పరిధిలోకి తేకుండా కార్పొరేట్‌ల ప్రయోజనాలను కాపాడుతూ సామాన్యప్రజలపై బారాలు మోపుతు న్నారన్నారు.

ఉపాధ్యాయులు బడిలో పాఠాలు చెప్పడమే కాదు, సమాజానికి చెప్పాలని పిలుపునిచ్చారు.



### ప్రజాస్వామ్య హక్కులపై దాడి – కెఎస్ లక్ష్మణరావు

ప్రారంభ సభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులపై దాడి జరుగుతోందన్నారు. స్వేచ్ఛగా ప్రజల అభిప్రాయాలు తెలియజేస్తే దాడులు చేస్తున్నారని అన్నారు. గౌరీ లంకేష్‌పై దాడి అలాంటిదేనని, ఇటీవల సోషల్ మీడియాలో అభిప్రాయాలు తెలిపిన ఉద్యోగుల్ని సస్పెండ్ చేస్తున్నారు. దాన్ని మేధావులంతా కలిసి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, యండపల్లి శ్రీనివాసులరెడ్డి, బొడ్డు నాగేశ్వరరావులు పాల్గొని సందేశాలు ఇచ్చారు.

## కదంతొక్కిన ఉపాధ్యాయులు



మధ్యాహ్నం 2.30 గంటలకు మహాసభ ప్రాంగణం నుండి వేలాదిమంది ఉపాధ్యాయులతో మహాప్రదర్శన ప్రారంభం అయింది. మొదటి వరుసలో రాష్ట్ర నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఎర్రని యుటియఫ్ జెండాలతో శ్రీకాకుళం నగర వీధుల్లో ఉపాధ్యాయులు చేసిన ప్రదర్శన నగర ప్రజల్ని ఆకర్షించింది. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం, సిపిఎస్ రద్దు చేయాలి, కార్పొరేటీకరణ నశించాలి, ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన 3 కి.మీ. పైగా కొనసాగిన ప్రదర్శన తిరిగి మహాసభ ప్రాంగంణానికి చేరుకొంది.

## విద్యా సదస్సు

ప్రదర్శన అనంతరం సాయంత్రం 4 గంటలకు విద్యా సదస్సు ప్రారంభం అయింది. సదస్సుకు రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా కార్పొరేటీకరణల మతోన్మాదం వైపు తీసుకెళ్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలవల్ల పేదలు విద్యావకాశానికి దూరం అవుతున్నారని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితులపై పత్రాన్ని ప్రవేశపెట్టి స్థూలంగా వివరించారు.

సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెసు పార్టీల నాయకులు వారి అభిప్రాయాలు తెలియజేశారు.

కాంగ్రెసు పార్టీకి చెందిన మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ గురువులకు సమాజంలో గొప్ప స్థానం ఉందని, మంచి



సమాజాన్ని నిర్మించాలంటే గురువులే ప్రధానమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అందుకు తగిన బడ్జెట్ కేటాయించాలని అన్నారు.



సిపిఎం రాష్ట్రకార్యదర్శి పి.మధు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న కార్పొరేట్ అనుకూల విధానాలవల్ల ప్రభుత్వ విద్యకు ప్రమాదం ఏర్పడిందన్నారు. 1990 తర్వాత సరళీకరణ విధానాలు అమలు ఫలితంగా విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయా యన్నారు. బిజెపి తెచ్చిన జాతీయ విద్యావిధానం 2016వల్ల విద్య పూర్తిగా కార్పొరేటీకరణ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు జేయకపోగా రేషనలైజేషన్ చేసి పాఠశాలలు మూతవేస్తోం దన్నారు. పాత పెన్షన్ కోసం అందురు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ విద్యారంగాన్ని



ఒక పద్ధతి ప్రకారం కార్పొరేట్‌లకు అప్పజెప్పాలని, మాతృభాషలో విద్యా విధానాన్ని రద్దు చేస్తున్నా రని, కార్పొరేట్‌లకు అనుకూలంగా చట్టాలు తెస్తున్నారని అన్నారు.

ప్రభుత్వ విద్య పరిరక్షణకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

## 2018 యుటియఫ్ డైరీ ఆవిష్కరణ

రాష్ట్ర మహాసభల వేదిక నుండి 2018 యుటియఫ్ నూతన డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీసు బేరర్లతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సదస్సు

10వ తేదీ ఉదయం 9.30 గంటలకే మహిళా సదస్సు ప్రారంభం అయ్యింది. మహిళా సదస్సుకు రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి ఆహ్వానం పలుకగా రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అధ్యక్షత వహించారు.

యుటియఫ్ రాష్ట్ర మహాసభల్లో మహిళా సదస్సు నడపడం ద్వారా మహిళా టీచర్ల సమస్యలు ప్రత్యేకంగా చర్చిస్తామని అన్నారు. జిల్లాల్లో మహిళా విభాగాలు ఏర్పాటుచేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. మహిళలపై వివక్షతను, దాడులను వ్యతిరేకిస్తూ పోరాడాలని, మహిళా సాధికారితకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మహిళా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ఉపా ధ్యాయుల్లో మహిళల శాతం



పెరుగుతోందని, మహిళా ఉపాధ్యాయులు ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళ ల్లో అక్ష రాస్యత ఇంకా తక్కువగానే ఉందని అభి వృద్ధిచెందిన జిల్లాలో కూడ బాలికలు చదువుల్లో వెనకబడి వున్నారని, ఆడ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తే సమానత్వం వైపు అడుగులు వేసినట్లేనని అన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనతోపాటు విద్యార్థుల్లో సామాజిక చైతన్యం కూడా నింపాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారిత సాధించినప్పుడే సమాజం అభివృద్ధి అన్నారు. జిఎస్‌టిలో శానిటరీ నాప్‌కీన్స్‌ని సరుకుగా, విలాస వంతంగా చూసి టాక్స్ పెంచడం ప్రభుత్వాలకు తగదన్నారు.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైరపర్సన్ చౌదరి



ధనలక్ష్మి మాట్లాడుతూ సమాజానికి చక్కని పౌరులను అందించడం వల్ల పురోగతి సాధ్య మవుతుందని, అది ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. తాను ఉపాధ్యాయ కుటుంబం నుండి వచ్చానని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు. అందుబాటులో ఉన్న పాఠశాలలు మూసివేస్తున్నారు. మరోవైపు బెల్టుషాపుల రూపంలో మద్యం ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. పాలకుల చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే విద్యారంగం అభివృద్ధి అవుతుందన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి పాలకులు మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నారని మనుధర్మ సూత్రాలు పాటిస్తున్నా రని అన్నారు. మహిళలు ఉద్యమల్లోకి ఎక్కువ మంది రావాలని పిలుపునిచ్చారు.

## సిపిఎస్ రద్దు చేయాలి


### సదస్సులో వక్తల పిలుపులు

రాష్ట్ర మహాసభల్లో రెండవ రోజు (10వ తేదీ) జరిగిన సిపిఎస్ సదస్సుకు రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ అధ్యక్షత వహించారు.



సదస్సులో ముఖ్య అతిథిగా అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీకుమార్ మాట్లాడుతూ దేశ వ్యాపితం గా నూతన పెన్షన్ విధానం అమలు చేయడం వల్ల లక్షలాది మంది పెన్షన్ కోల్పోయారన్నారు. ఇప్పటికే కొన్ని దేశాల్లో ఈ పథకం అమలు చేయడం వల్ల ఆర్థికభారం భరించలేక ప్రభుత్వాలు సంక్షో భంలో పడ్డాయన్నారు. భారతదేశంలో వామపక్షాలు తప్ప అన్ని రాజకీయపార్టీలు ఏకమై పిఎఫ్ఆర్‌డిఏ చట్టం తెచ్చారని అన్నారు. దేశవ్యాప్తంగా సిపిఎస్ ఉద్యమాలు నడుస్తున్నాయని, కేరళ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయుటకు కమిటీని నియమించిందని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు అందరు కలిసి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఏపి జెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు మాట్లాడుతూ పిఎఫ్ఆర్‌డిఏ



బిల్లు పార్లమెంట్‌లో పెట్టినప్పుడు వామపక్షాలు అడ్డుకోవడంతో 10 సం॥లపాటు ఆగిందని ఆ తర్వాత వామపక్షాలు బలం తగ్గడంతో పిఎఫ్ఆర్ డిఏ చట్టం అయ్యిందని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పోరాటాలకు వా మపక్షాలు అండగా ఉన్నప్పటికి ఎన్నికల్లో ఓట్లు మాత్రం వేరే పార్టీలకు వేస్తున్నా రని అన్నారు. అలా ఎన్నికైన వారే మన పెన్షన్ తొలగిస్తూ చట్టాలు చేస్తున్నారని గుర్తుచేశారు. సిపిఎస్ రద్దుకోసం రాష్ట్రంలో అనేక రూపాల్లో

ఉద్యమాలు నడుస్తున్నాయని త్వరలో అన్ని సంఘాలను కలుపుకుని ఐక్యవేదికను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సిపిఎస్ రద్దుకోసం పోరాడదామని పిలుపు నిచ్చారు.



ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నాగటి నారాయణ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమాలు తీవ్రతరం అయినాయని నవంబర్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టిన 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమం వల్ల అధికార ప్రతిపక్ష పార్టీలు స్పందించాయని ఇదే విధమైన స్ఫూర్తితో పోరాడాలని అన్నారు.



ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఉపాధ్యాయ సంఘాలు ఫ్యాప్టోగా ఏర్పడ్డంవల్ల అనేక ఉద్య మాలు నిర్వహించామని, సిపిఎస్‌పై కూడ పోరాటాలు చేస్తామని ప్రకటించారు.



పిడిఎఫ్ ఫ్లోర్‌లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై శాసనమండలిలో పోరాడామని, కేబినెట్‌లో చర్చిస్తామని మంత్రి ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. సిపిఎస్ రద్దు కోసం సంఘాలతో కలిసి పోరాడతామని ప్రకటించారు.



కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని శాఖల్లో సిపిఎస్ ఉద్యో గులున్నారని, అందరు ఐక్యంగా పోరాటా లన్నారు. విద్యాశాఖలోని కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలపై యుటియఫ్ పోరాడాలని అన్నారు.



సిపిఎస్ సదస్సులో ఏపిఎన్‌జిఓల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు యుగంధర్, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు పి.జనార్ధన్‌రెడ్డి తదితరులు సందేశాలు ఇచ్చారు.

## 'సిపిఎస్ రద్దు చేయాలి' ఏకగ్రీవ తీర్మానం

సిపిఎస్ పథకం రద్దుచేసి, పాత పెన్షన్ పునరుద్ధరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నూతన పెన్షన్ పథకంనుండి వెనక్కిరావాలి అంటూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. సిపిఎస్ రద్దు చేయాలి, పాత పెన్షన్ ఇవ్వాలి అంటూ నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలి

యుటియఫ్ 15వ రాష్ట్ర మహాసభల ప్రతినిధుల సభ 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభం అయింది. రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుటియఫ్ అమరవీరుల స్ఫూర్తితో, సమరశీల పోరా టాలతో ముందుకు వెళుతోందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత లక్ష్యపైగా సభ్యత్వం కలిగి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలలో అగ్రగామిగా వుంటూ జెఏసి, ఫ్యాప్టోలలో కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. విద్యారంగం కార్పొరేటీకరణ జరుగుతున్న సమయంలో యుటియఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ప్రజాస్వామిక హక్కులమీద దాడి పెరుగుతోందని, మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా ఉద్య మాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ప్రయోజనాలేగాక, విద్యారంగ పరిక్షణకు ఉద్యమాలు చేపట్టాలని అన్నారు.

## నివేదికలు – చర్చలు

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి గత మహాసభల అనంతరం సంఘం నిర్వహించిన కార్యకలాపాలను, పోరాటాలు, సాధించిన విజయాలు, అనుభవాలు, సంఘ నిర్మాణం పరిస్థితిని సమీక్షిస్తూ నివేదికను సమర్పించారు.

కోశాధికారి కె.సంజీవరెడ్డి ఆర్థిక నివేదికను, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు యన్.కుమార్‌రాజా పత్రిక నివేదికలు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఆడిట్ రిపోర్టును, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ ప్రచురణల రిపోర్టులను సమర్పించారు.

రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ నిబంధనావళి సవరణలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. హాజరైన ప్రతినిధులు జిల్లాలవారీగా చర్చించుకున్న అనంతరం జిల్లాల వారీగా సమావేశమై చర్చల్లో పాల్గొన్నారు.

ఆయా జిల్లాల డెలిగేట్స్ పక్షాన చర్చల్లో సిహెచ్.రవీంద్ర, రెడ్డి మోహన్ రావు (శ్రీకాకుళం), కె.శేషగిరి, కె.శ్రీనివాసరావు (విజయ నగరం), కె.కె.జాజులు (విశాఖ), టి.కామేశ్వరరావు, డి.వి.రాఘవులు (తూర్పు గోదావరి జిల్లా), బి.గోపీమూర్తి, పి.జయకర్ (పశ్చిమగోదావరి జిల్లా), కె.ఏ.ఉమామహేశ్వరరావు, ఎస్.పి. మనోహర్‌కుమార్ (కృష్ణా జిల్లా), ఎం.హనుమంతరావు, కె.నాగ మల్లేశ్వరరావు (గుంటూరు జిల్లా), పి.రమణారెడ్డి, ఎస్.రవి (ప్రకాశం), ఎం.మస్తానయ్య, ఎన్.నవకోటేశ్వరరావు (నెల్లూరు), జి.వి.రమణ, కె.ముత్యాలరెడ్డి (చిత్తూరు జిల్లా), ఎస్.వి.సుబ్బరాజు (కడప), జె.యల్లప్ప, ఎం.సుధాకర్ (కర్నూలు), ఎం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య (అనంతపురం), మహిళా ప్రతినిధులు బి.ధనలక్ష్మి (శ్రీకాకుళం), ఎం.విజయగౌరి (తూర్పుగోదావరి), ఎం. లెనీనా (ప్రకాశం) పాల్గొన్నారు.

చర్చల అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సమాధానం ఇచ్చిన అనంతరం అన్ని నివేదికలను మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం సీనియర్ నాయకులు ఎన్.నరసింహుడు ఎన్నికల అధికారిగా, ఐ.వెంకటేశ్వరరావు సహకారంతో నూతన కమిటీకి జరిపిన ఎన్నికల్లో 100మంది కార్యవర్గ సభ్యులు, 18మంది రాష్ట్ర ఆఫీసు బేరర్స్, 5మంది ఆడిట్ కమిటీ, 5మందితో ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి నూతన కమిటీలచే ప్రమాణస్వీకారం చేయించారు.

### ఆహ్వాన సంఘానికి అభినందనలు

శక్తికి మించిన శ్రమతో ఆతిథ్యమిచ్చి, చక్కటి వసతి, రుచికరమైన భోజన సౌకర్యం కల్పించి మహాసభల విజయవంతానికి కృషి చేసిన శ్రీకాకుళం జిల్లాశాఖకు, జిల్లా నాయకులు, కార్యకర్తలకు, పలు రూపాల్లో సహకరించిన దాతలు, ఉద్యమ శ్రేయోభిలాషులకు, ప్రజాసంఘాల కార్యకర్తలకు, ఆర్థిక సహకారం అందించిన ఉపా ధ్యాయులకు, ప్రెస్, మీడియా వారందరికీ ధన్య వాదాలు, ఆహ్వాన సంఘానికి రాష్ట్ర సంఘం అభినందనలు తెలిపింది. అనంతరం మహాసభల నిర్వహణలో కృషి చేసిన శ్రీకాకుళం జిల్లా కార్యకర్తలం దరిని వేదికపైకి పిలిచి రాష్ట్ర నాయకత్వం అభినందనలు తెలిపింది.



# ఆహ్వాన సంఘ అధ్యక్షోపన్యాసం

# కాళీపట్నం రామారావు

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 15వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు, విద్యాభిమానులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులకు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం తరపున సాదర స్వాగతం.

మీకు ఆతిథ్యమిస్తున్న మన శ్రీకాకుళం జిల్లా నగరం నాగావళి ఒడ్డున ఉంది. విశాఖపట్నం జిల్లా నుంచి 1950 ఆగష్టు 15న ఈ జిల్లా ఏర్పడింది.రాష్ట్రంలో 193 కి.మీ అత్యధిక తీర ప్రాంత విస్తీర్ణం కలిగిన సముద్ర తీర ప్రాంతమున్న జిల్లా. వ్యవసాయం, చేపల వేట, మామిడి, కొబ్బరి, జీడి పంటలు, కూరగాయలు తదితరాలు ఉపాది కల్గిస్తున్నాయి. ఉపాది లేక ఎక్కువ మంది ప్రజలు గ్రామాలు విడిచిపెట్టి వలసలు పోతున్నారు. జిల్లాలో బారువ, కళింగపట్నం, బావనపాడు, మొగదలపాడు, అక్కుపల్లి బీచ్‌లు విహార కేంద్రాలుగా ఉన్నాయి.

జిల్లాలో 3 డివిజన్లు, 38 మండలాలు, 1 నగరం, 3 మున్సిపాలిటీలు, 4,134 గ్రామాలతో 5,93,350 కుటుంబాలు నివసిస్తున్నాయి. మొత్తం జిల్లా విస్తీర్ణం 5,837 చ కి.మీ. జిల్లాలో శ్రీముఖలింగం, సూర్యదేవాలయం (అరసవల్లి), శ్రీకూర్మంలు ప్రసిద్ధి చెందినవి. బౌద్ధారామాలైన శాలిహుండం, దంతపురి, జగతి మెట్టలు వున్నాయి. శ్రీకాకుళం నగరంలో అతిపెద్ద జామియా మసీదు వున్నది.

జిల్లాలో నాగావళి, వంశధార, మహేంద్రతనయ, చంపావతి, బహుదా మొదలైన ముఖ్యనదులు ప్రవహిస్తూ వ్యవసాయానికి ఆధారంగా వున్నాయి. నారాయణపురం డామ్, గొట్టా బ్యారేజి, కళింగాంధ్ర ప్రోజెక్టులు ముఖ్యమైన ప్రోజెక్టులుగా వున్నాయి. పైడిభీమవరం, రాజాం ప్రాంతాలలో పరిశ్రమలు విస్తరిస్తున్నాయి. అక్షరాస్యత శాతం పురుషులు 71.6%, స్త్రీలు 52.08%గా వున్నాయి.

శ్రీకాకుళం పట్టణము ఈ మధ్యనే నగరంగా మారింది. నగరం ఈ కాలంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నది. ఈ జిల్లాను పేదవాని స్వర్గం (ఖశీశీతీ మీఱఅం ఖఱతీఉఎఅంవ)గా పిలుస్తారు. (వేసవి కాలంలో చల్లగా ఉండే ప్రదేశం కావడం వలన). జిల్లాలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం, రిమ్స్ మెడికల్ కళాశాల, ఐఐఐటిలు వున్నాయి.

అనేకమంది సాహితీవేత్తలు కళా ప్రపూర్ణ గిడుగు రామమూర్తి పంతులు స్వాతంత్ర సమరయోధులు గరిమెళ్ళ సత్యన్నారాయణ, సర్ధార్ గౌతు లచ్చన్న, లుకలాపు లక్ష్మణదాసు, చౌదరి సత్యన్నారాయణ, సాహితీవేత్తలు రాచకొండ విశ్వనాధ శాస్త్రి, అట్టాడ అప్పలనాయుడు, ఛాయరాజ్, కళాకారులు చట్టి పూర్ణయ్య, అమరాపు సత్యన్నారాయణ, యడ్ల గోపాలం, బండారు చిట్టిబాబు, దివిలి అప్పారావు (శిల్పి), వడ్డాది పాపయ్య (చిత్రకారుడు), జి. ఆనంద్ (గాయకుడు), జె.వి సోమయాజులు, శరత్ బాబు (నటులు) కోడి రామమూర్తి, కరణం మల్లేశ్వరి, పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మి వంటి క్రీడాకారులకు చెందిన జిల్లా. కథలకు నిలయం "కథా నిలయం" శ్రీకాకుళం నగరంలో నిలయంగా ఉంది.

ఈ విధంగా శ్రీకాకుళం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భిన్నత్వాన్ని సంతరించుకొని, అనేక ప్రత్యేకతలు కలిగిన జిల్లాగా అభివృద్ధి చెందాల్సిన జిల్లాగా మీ అందరికీ ఆతిధ్యమిస్తున్నాము.

ప్రియమైన ఉపాధ్యాయ మిత్రులారా!

నేను ఉపాధ్యాయ వృత్తిలో సుమారు 31 సం॥లు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా సేవలందించిన అనుభవంతో నా యొక్క అనుభవాలను మీతో పంచుకుంటున్నాను.

సమాజ అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యం అని నా ప్రగాఢ విశ్వాసం. ప్రపంచ దేశాలలో, మన దేశంలోని వివిధ రాష్ట్రాలు ఉదా కేరళ, త్రిపుర లేదా ఏదైనా సమాజం అభివృద్ధి చెందిందంటే ఆ సమాజంలో విద్యాభివద్ధి బాగా జరిగిందన్నదే వాస్తవం. కాని ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రధానంగా ప్రభుత్వ విద్యా వికాసానికి ఆస్కారం లేకుండా విద్య పేరిట దోపిడీ చేయడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉపాధ్యాయునికి సామాజిక బాధ్యత వుంటుంది. కార్పొరేట్ వర్గాలు విద్యను వ్యాపారంగా చూస్తున్నాయి. సమాజంలో భిన్న వర్గాల ప్రజలు వుంటారు. అందులో అత్యంత పేద, బలహీన వర్గాల ప్రజానీకం నకు విద్య అందించడం ప్రభుత్వాల బాధ్యత.

ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యతగా తన విద్యార్థులందరికీ న్యాయమైన శాస్త్రీయ విద్యను అందించగలగాలి. వెనుకబడిన విద్యార్థులను దృష్టిలో వుంచుకొని బోధించాలి. తన బోధన ముఖ్యం కాదు విద్యార్థి ఏమి నేర్చుకోగలుగుతున్నాడన్నది చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు పని గంటలకు మాత్రం పరిమితమవడం మంచి ఫలితాలను ఇవ్వదు. సమాజానికి దగ్గర కావాలి. సమాజ అవసరాలు తీర్చే పౌరులను తయారు చెయ్యాలి. ఉపాధ్యాయుడు కొంతమంది చిన్నారులకు చదువు చెబుతున్నానని భావించకూడదు. భవిష్యత్‌లో ఆ చిన్నారులే దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి దోహదపడే అనేక రంగాల్లో నిష్ణాతులైన భావి భారత పౌరులన్న విషయం మరువరాదు. కళలు, సాహిత్యం కూడా సమాజాభివృద్ధికి దోహదపడే అంశాలే. వాటి అభివృద్ధికి కూడా కృషి చేయాలి. కళలు, సాహిత్యం పట్ల



# అగ్నిప్రమాద బాధిత గిరిజనులకు యుటియఫ్ అండ

నెల్లూరు జిల్లా చేజర్ల మండలం, నాగుల వెల్లటూరు గ్రామంలో డిసెంబర్ 22 అర్ధరాత్రి గిరిజనులకు చెందిన 7 పూరి గుడిసెలు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. 7 కుటుంబాలకు చెందిన 25మంది వీధినపడ్డారు. వేటకు ఉపయోగించే సామగ్రి, దాచుకొన్న అరకొర డబ్బు... అంతా బూడిదైంది.

నాగులవెల్లటూరు గ్రామం సస్యశ్యామలమైనదే అయినా స్వంత ఆస్థిలేని అనాగరికులు వీళ్ళు. వ్యవసాయ కూలీకి వెళ్ళడం, చేపలవేట, కార్యాలప్పుడు శుభ్రం చేసే పనులతో పొట్టనింపు కొనేవారు.

వీరికి జరిగిన విపత్తుకు యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రవిబాబు ఆధ్వర్యంలో టీచర్లు కదిలారు. సహాయం చేద్దాం అంటూ ఒక అప్పీలు సోషల్‌మీడియాలో పెట్టారు. అనూహ్య స్పందన టీచర్లనుంచి వచ్చింది. రాత్రి సంఘటన జరిగితే మరుసటి రోజు సాయంత్రానికి 50,000 రూపాయలు పోగయింది. అందులో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్యావి రూ. 15000/–లు. మరుసటి రోజు ఉదయానికి ప్రతి కుటుంబానికి రెండు బస్తాల బియ్యం, వంటసామగ్రి, దుప్పట్లు, చాపలు, దుస్తులు తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం. మస్తానయ్య, ఎన్.నవకోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్. శ్రీహరి, చేజర్ల ఎంఇఓ పి.కళాధర్, చేజర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, వెంకటకృష్ణారెడ్డి, నాగుల వెల్లటూరు హెడ్మాష్టరు పుల్లయ్య, బుజ్జయ్య, వెంకటేశ్వర్లు, పెంచల ప్రసాద్, రమణయ్య, పి.వి.కిరణ్‌కుమార్ తదితరులు హాజరైనారు.

ప్రక్కనే వున్న కలువాయి మండల టీచర్లు కూడా స్పందించారు. రూ. 11000/–లు పంపారు. టికె పాడు హైస్కూల్ టీచర్లు రూ. 8,500/–లు ఇచ్చారు. మిగిలినవి చేజర్ల టీచర్లు భరించి కుటుంబానికి ఒక బీరువా వంతున అందించారు.

ఈ స్ఫూర్తితో నెల్లూరు నుంచి మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డికి చెందిన స్వచ్ఛంద సంస్థ రూ. 25000/–లు, బియ్యం అందించారు. హైదరాబాద్ నుండి స్వచ్ఛంద సంస్థ బట్టలు, రగ్గులు తదితర వస్తువులు అందించింది. నెల్లూరు నుండి మరొక స్వచ్ఛంద సంస్థ బట్టలు తదితరాలు అందించింది. వీళ్ళంతా "టీచర్లు చేసిన పని మమ్మల్ని కదిలించింది" అని చెప్పుకొచ్చారు.

### అధ్యక్షోపన్యాసం

ఆసక్తి, అభిలాషలు తగ్గుతున్నాయి. స్వప్రయోజనాల కోసం వాటిని వినియోగించుకోకూడదు.

సమాజంలో కుల మత భావనలు బాగా పెరుగుతున్నాయి. మత చాంధస వాదాలు అభివృద్ధి చెందడం సమాజానికి అనారోగ్యం, అభివృద్ధికి ఆటంకం. సమాజం కులం, మతం, వర్గం, ప్రాంతం లాంటి సంకుచిత భావజాలంతో ముక్కలు కాకూడదు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజానీకం కోసం, వారి ప్రయోజనాల కోసం ప్రజల మధ్య ఐక్యత వుండాలి. ప్రజల హక్కులను హరించే కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు అవసరం.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఎపియుటియఫ్) రాష్ట్రంలో 1లక్షా 10 వేల మంది ఉపాధ్యాయులతో రాష్ట్రంలో అతి పెద్ద పోరాట సంఘంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా పనిచేస్తూ ఉపాధ్యాయుల హక్కుల కోసం మాత్రమే కాకుండా, బాధ్యతల కోసం పనిచేసే పోరాట సంఘంగా ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు పొందటం గర్వించదగ్గ విషయం. ప్రభుత్వ విద్యా రంగ బలోపేతానికి నికరంగా కృషి చేస్తూ, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరు బాటలో వుండడం అభినందనీయం.

1974 ఆగష్టు 10న ప్రాంతాల, కేడర్ల యాజమాన్యాల కతీతంగా విశాలాంధ్రలో చారిత్రాత్మక అవసరం రీత్యా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 43 వసంతాలు పూర్తి చేసుకొని 44వ ఏట ఉత్తరాంధ్రలో మొదటిసారిగా శ్రీకాకుళం జిల్లాలో తన 15వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు 3రోజులు (డిసెంబర్ 9,10,11) నిర్వహించడం జిల్లాకు అపూర్వ సంఘటన.

ఈ రాష్ట్ర మహాసభలలో వివిధ జిల్లాల నుండి వస్తున్న 14 మహాసభల జాతాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, బుక్ ఎగ్జిబిషన్స్, ప్రారంభసభ, చైతన్య సదస్సు, సిపియస్ సదస్సు, మహిళా సదస్సు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతినిధుల సభలు విజయవంతం కావాలని ఆశిస్తున్నాను. సామాన్యునికి నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించేందుకు ప్రభుత్వాల, ఉపాధ్యాయుల, సమాజం యొక్క బాధ్యతలు చర్చించాలని, లోపాలను ఎత్తి చూపించి సరిచేసే విధంగా చర్చలు జరపాలని కోరుతున్నాను.

విద్య విజ్ఞానానికి, వికాసానికి, ఉపాధికి అంతిమంగా సమాజ శ్రేయస్సుకు, అభివృద్ధికి దోహదపడేందుకు గాను ఈ మహాసభలు ఓ మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వాలు విద్య, వైద్యం, తదితర ప్రజా సంక్షేమ రంగాలను నిర్లక్ష్యం చేయని విధంగా ఉద్యమాల రూపకల్పన చేయాలని, విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపక వర్గం మరియు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు వేదిక కావాలని, ప్రతీ ఉపాధ్యాయుడు, నిస్వార్థంగా నూతన సమాజం అభివృద్ధి కోసం కృషి చేయాలని అభిలషిస్తూ, ఆకాంక్షిస్తూ...

# ఉత్తేజపరిచిన అధ్యక్షోపన్యాసం



**కామ్రేడ్స్ !**

యుటియఫ్ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా 15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా శాఖకు ఉద్యమాభినందనలు.

శ్రీకాకుళం జిల్లా ఉద్యమాలపరంగానూ, సాహితి రంగంలోనూ, కళారంగంలోనూ ఎన్నదగినపాత్ర నిర్వహించింది.

యుటియఫ్‌కు 43యేండ్లునిండాయి. మరో 7 సం॥లలో మనం స్వర్ణోత్సవాలకు సిద్ధంకావాలి. మన సంఘం ఆవిర్భావం యొక్క నేపథ్యం రాష్ట్రం సమైఖ్యంగా ఉండాలని, రాష్ట్ర వ్యాపిత సంఘంగా విస్తరించాలని, పాఠశాల విద్యారంగంలో అందరి ఉపాధ్యాయులను (కేడర్లు, ప్రాంతీయ, మేనేజమెంట్లు) ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చెంతకు చేర్చాలని మన నేతలు భావించారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (ఉమ్మడి ఫెడరేషన్)లో చెన్నుపాటి ఆశయానికనుగుణంగా సూత్రబద్ధ విధానాల కోసం జరిగిన అంతర్గత మధనంనుండి మన సంఘం ఆవిర్భవించింది. ఈ నలభైమూడు యేండ్ల కాలం జరిగిన పోరాటాలకు, ప్రాతినిధ్యాలకు ఉపాధ్యాయ ఉద్యమ సారధిగా యుటియఫ్ నాయకత్వం వహించింది. స్వతంత్రంగా పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగుల ఐక్య ఉద్యమాల నిర్మాణానికి గట్టి కృషి చేశాము. గత నాలుగు దశాబ్దాలుగా యుటియఫ్, ఉపాధ్యాయ ఐక్యవేదికలు, ఉద్యోగుల ఐక్యవేదికల ద్వారా గొప్ప గొప్ప విజయాలు సాధించాము. ఉపాధ్యాయుల తొలి పోరాటంగా 1939 మలబారు ఉపాధ్యాయుల సమ్మె, సంఘం పెట్టుకొనే హక్కుకోసం నేటికి రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమానికి 78యేండ్ల చరిత్ర ఉంది.

చెన్నుపాటి నాయకత్వంలో 1947-68 మధ్య ఉమ్మడి ఫెడరేషన్ సాధించిన విజయాలు - తదుపరి 1974 నుండి యుటియఫ్‌గా సుదీర్ఘకాలం నాయకత్వం వహించిన రామిరెడ్డి, వెంకటస్వామి సారధ్యంలో 25 సం॥లు కాలంలో సాధించిన విజయాలు - తదుపరి 2000 నుండి ఈ 18 సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలు ఉపా ధ్యాయుల ఆర్థిక పరిస్థితి ఉన్నత స్థితికి చేరింది. నేడు ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరితే ఇన్నేండ్లుగా సాధించిన హామీలు, రాయితీలు అందరం అనుభవిస్తున్నాము. ఎవరి చదువు వారి కష్టార్జితం అనిపించినా హక్కులు, రాయితీలు మాత్రం ఉద్యమాలు సాధించిపెట్టినవేనని గుర్తుంచుకోవాలి. నేడు ఈ స్పృహలేకుండా మాట్లాడే వారు మన మధ్య చాలామంది వున్నారు. ఎవరో ఎందరెందరో సాధించనవి అనుభవించడమే కాదు తమ కాలపు సవాళ్ళు ఎదుర్కోవాలి. పరిష్కరించుకొనే చైతన్యం పెంచుకోవాలి. ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలి.

నడుస్తున్న కాలంలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు విధాన పరంగా తేడాలేదు. ఈ విధానాలు ఆందోళన కల్గిస్తున్నాయి. మితవాద శక్తులకు అధికారం అందడంతో పేట్రేగిపోతున్నాయి.

1917-2017 అక్టోబరు విప్లవానికి ఇది శత సంవత్సరం దినోత్సవం. ఇది నాటినుండి నేటిదాకా ప్రపంచవ్యాప్తంగా పీడిత శక్తులకు, శ్రమ జీవులకు గొప్ప ఉత్సాహాన్ని ఇస్తూనే వుంది. దేశదేశాల కార్మికులు, ఉద్యోగులకు పోరాడే శక్తినిచ్చింది. పోరాడితే పోయేదేమిలేదని అభయహస్తం అందించింది. మన దేశంలో స్వాతంత్రోద్యమంలో ఒక పాయగా రైతాంగ, కార్మిక, విద్యార్థి, ప్రజా ఉద్యమాలు ఈ స్ఫూర్తితో నడిచాయి. సాహిత్యపరంగా వెలువడిన అనేక రచనలు ఉద్యమాలకు ఊపునిచ్చాయి. కార్మికుల సంఘాలు, ఉద్యోగుల సంఘాలలో నాడు వచ్చిన నాయకత్వం చాలా చైతన్యవంతమైంది. సమరశీలమైంది. త్యాగ సంప్రదాయం కలిగింది. నిర్బంధాలు, జైళ్ళను లెక్కచేయనిది. నేటి పరిస్థితులు, పాలకుల విధానాలు సమస్త రంగాలలో ప్రజావ్యతిరేకంగా వున్నాయి. నేటికి ఇదే స్ఫూర్తితో ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వుంది.

ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలనే నేడు దేశంలో, రాష్ట్రాలలో అమలు జరుగుతున్నాయి. దాదాపు 3 దశాబ్దాలుగా అమలు జరుగుతున్న ఈ విధానాల వలన ప్రజలకు ప్రయోజనం లభించలేదు సరికదా పరిస్థితులు దిగజారిపోయాయి. కార్పొరేట్లు, నియో సంపన్న వర్గాలు మరింత అభివృద్ధి అయ్యాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు దివాళతీసాయి. ఉన్న ఉపాధి ఊడి పోయింది. కనీస హామీలు, వేతనాలు లేని అసంఘటిత రంగం పెరిగిపోతుంది. స్వాతంత్ర్యనంతరం కార్మికులు పోరాడి సాధించిన హక్కులు యాజమాన్యాలకనుగుణంగా మార్చబడుతున్నాయి.

ప్రభుత్వ విద్యారంగం ప్రజలకు మరింత దూరమయ్యింది. కార్పొరేట్ విద్య భారమయ్యింది. ప్రభుత్వమే తమ బాధ్యతల నుండి వైదొలగి ప్రైవేట్‌కు ఊతమిచ్చే విధానాలు అవలంభించింది. పాఠశాలలు మూసివేసి ప్రభుత్వ విద్యకు పాడెగడుతున్నారు. ఉపాధ్యాయుల సంఖ్య తగ్గింపుతో విద్యార్థుల సంఖ్య రానురాను తగ్గిపోతుంది. తమ బిడ్డల భవిష్యత్ కొరకు ఇల్లు, ఒళ్ళు, ఆస్తులు అమ్ముకొని కార్పొరేట్ పాఠశాలలకు ఎంతైనా చెల్లించి చదివించాలనే కోరిక తల్లిదండ్రులకు వచ్చింది. మీడియం పేరుతో, ర్యాంకుల పేరుతో కొద్దిపాటి ఉద్యోగ అవకాశాల పేరుతో ఈ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు కోట్ల వ్యాపారం చేసుకొన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, నిరంతర శిక్షణలు రిపోర్టులు, విద్యేతర కార్యక్రమాలు, సౌకర్యాల కొరత ఇవన్నీ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పోయేటట్లు చేశాయి.

మళ్లీ డిటెన్షన్ విధానం ముందుకు తెచ్చారు. ఒకే విద్యావిధానం పేరుతో విద్య కాషాయీకరణగావిస్తున్నారు. సెక్యులర్ విలువలను ధ్వంసం చేస్తున్నారు. ప్రజల భాషకు పాడెగడుతున్నారు. స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం తీసుకువస్తున్నారు.

ఈ నేపథ్యంలో మన సంఘం 15వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. మనవైపు నుండి వృత్తి నిబద్ధత పెంచుకోవాలి. పాఠశాల విద్య రాజకీయ పార్టీల ఎజెండాలోకి ఎక్కించాలి. వ్యవస్థీకృత మార్పుల కోసం పోరాడాలి. ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించు కొంటున్నదన్న అవగాహన ప్రజలకు కల్పించాలి. ప్రభుతాన్ని దోషిగా నిలబెట్టాలి.

మరోవైపు పాత పెన్షన్ తిరిగి సాధించుకోవడం కోసం తీవ్రస్థాయిలో ఉద్యమించాలి. సర్వీస్‌రూల్స్ అమలు, స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు, 2008 హామీ పత్రాలలో నియమకమైన వేతన రక్షణ, 11వ పిఆర్‌సి ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి హెల్త్‌కార్డులు అమలు, మున్సిపల్, గిరిజన సంక్షేమ, మోడల్ స్కూల్స్, కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ భవిష్యత్ ఉద్యమాలు నిర్మించాలి. కర్తవ్యాల అమలుకు కార్యాచరణకు సిద్ధంకావాలని ఆకాంక్షిస్తున్నాను.

## రాష్ట్ర మహాసభలలో ఆమోదించిన తీర్మానాలు

**1) నూతన పెన్షన్ విధానం (కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం) రద్దు చేయాలి :**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సిపిఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నాయి. నయా ఉదారవాద సరళీకరణ విధానాల నుండి పుట్టుకొచ్చిన పిఎఫ్‌ఆర్‌డిఏ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన రోజు నుండి ఈ బిల్లు ఆమోదం పొందితే జరిగే పరిణామాలను అర్థం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనేక పోరాటాల ద్వారా దీనిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. పార్లమెంటులో వామపక్ష పార్టీల బలం బాగా ఉన్నంతవరకు ఎన్‌డిఏ ప్రభుత్వంగానీ, యుపిఏ ప్రభుత్వంగానీ ఈ బిల్లును బయటకు తెచ్చే సాహసం చేయ లేకపోయారు. పార్లమెంటులో వామపక్ష పార్టీల బలం తగ్గిన నేపథ్యంలో యుపిఏ-2 ప్రభుత్వ హయాంలో ఈ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందింది. లెఫ్ట్‌పార్టీలు మినహా ఈ దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు మద్ధతుగా ఓటువేశాయి. ఇటీవల ఫ్యాప్టో, ఇతర ఉద్యోగ సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తున్నాము. సిపిఎస్ రద్దు అయ్యేవరకు యుటియఫ్ పోరాటాన్ని కొనసాగిస్తుంది. సిపిఎస్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.

**2) పిఆర్‌సి నూతన కమిటీని నియమించాలి :**

ప్రస్తుతం 01.07.2013 నుండి ఆర్‌సిఎస్-2015 అమలు అవుతూ ఉంది. అనగా 01.07.2018 నుండి మరొక పిఆర్‌సి అమలు చేయవలసి వుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలవల్ల వస్తువుల సేవలు, ధరలు అధికంగా పెరిగాయి. భారాలు ఎన్ని పడ్డా ఉద్యోగులు, ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించాలి. తక్షణమే పిఆర్‌సి నూతన కమిటీని నియమించి 01.07.2018 నుండి నూతన పిఆర్‌సి అమలుతోపాటు పెంచిన జీతభత్యాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలి.

**3) పిఆర్‌సి అరియర్లు, డిఏ బకాయిలు చెల్లించాలి :**

జిఓ ఎంఎస్ నం.46 ఫైనాన్స్; తేది.30.4.2015 ద్వారా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఆర్‌పిఎస్-2015 వర్తింపజేశారు. అరియర్లు చెల్లించాలని జెఏసి కోరగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 02.06.2014 నుండి 31.03.2015 వరకు చెల్లించవలసిన పిఆర్‌సి అరియర్లు తరువాత చెల్లిస్తామని పెండింగులో వుంచారు. కాని, ఈనాటికీ పిఆర్‌సి అరియర్లు ఏ విధంగా చెల్లిస్తారనేది ప్రభుత్వం తేల్చలేదు. పెరుగుతున్న ధరల దృష్ట్యా సామాన్య ఉద్యోగులు తమపై పడుతున్న భారాలను మోయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పిఆర్‌సి అరియర్లను 2 విడతల డిఏ బకాయిలను నగదు రూపేణా చెల్లించాలి.

**4) అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకునే సౌకర్యాన్ని వెనుకటి తేదీనుండి అమలు చేయాలి :**

9వ పిఆర్‌సి కమీషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వ, పంచాయితీ రాజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వారి ఖాతాలో యున్న అర్ధజీతపు సెలవును సంపాదిత సెలవుతో కలుపుకొని 300 రోజుల వరకు నగదుగా మార్చుకునే సౌకర్యాన్ని 2010 పిఆర్‌సిలో కల్పించారు. ఆ మేరకు జిఓ ఎంఎస్ నం.154 ఆర్థిక; తేది.04.05.2010 ఉత్వర్వులు కూడా జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులు ప్రభుత్వ ఉద్యోగులకే తప్ప స్థానిక సంస్థల ఉద్యోగులకు వర్తించవని ఒక ఆర్థికశాఖ అధికారి అభ్యంతరం పెట్టడంతో 04.05.2010 నుండి పంచాయితీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్ ఉద్యోగులు అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకునే అవకాశం కోల్పోయారు. అనేక ప్రాతినిధ్యాల ఫలితంగా ఈ సౌకర్యాన్ని పునరుద్ధరిస్తూ జిఓ ఎంఎస్ నం.148, తేది.21.08.2017 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి ముందు రిటైరైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాన్ని కోల్పోతున్నారు. ఈ సదుపాయం 2010 పిఆర్‌సి నుండి వర్తింపజేసినది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపట్ల సానుకూలంగా స్పందించి, ఈ సదుపాయం నిలుపుదలచేసిన తేదీ నుండి రిటైరు అయిన వారందరికీ అర్ధజీతపు సెలవును నగదుగా మార్చుకునే అవకాశం కల్పించాలి.

**5) ఆదాయపు పన్ను రేట్లు సవరించాలి :**

రకరకాల పేర్లతో పన్నులు విధించి స్థితి నుండి "ఒకే దేశం – ఒకే పన్ను" దిశగా జిఎస్‌టిను అమలులోకి తెచ్చామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. కాని మధ్య తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి వృత్తిపన్ను, ఆదాయపు పన్ను.... పేర్లతో రకరకాల పన్నులు వసూలు చేస్తోంది. ఒక ప్రక్క సంపన్నులు పన్నులు ఎగగొడుతూ వుంటే, ఉద్యోగుల నుండి మాత్రం పన్నులు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కలిగించేలా ఈ క్రింది విధంగా రాయితీలు ఇస్తూ 2018-19 ఆర్థిక సంవత్సరం నుండి వర్తించేలా ఆదాయపు పన్ను రేట్లు సవరించాలి.

**1) 5 లక్షల వరకు – పన్ను ఉండరాదు.**

| | | |
|---|---|---|
| 5 లక్ష లనుండి 10 లక్షల వరకు | - | 5% పన్ను + 2% సర్‌చార్జి |
| 10 లక్షల నుండి 20 లక్షల వరకు | - | 10% పన్ను + 3% సర్‌చార్జి |
| 20 లక్షల నుండి 50 లక్షల వరకు | - | 20% పన్ను + 5% సర్‌చార్జి |
| 50 లక్షల నుండి కోటి వరకు | - | 30% పన్ను + 10% సర్‌చార్జి |
| కోటి రూపాయలు పైబడి | - | 30% పన్ను + 15% సర్‌చార్జి |

2) **గృహ నిర్మాణాలకు** సంబంధించిన ఋణాలు అసలు + వడ్డీ 3 లక్షల రూపాయలు వరకు ఆదాయం నుండి మినహాయింపునివ్వాలి

3) **పిల్లల చదువులకు** సంబంధించిన లోన్లు అసలు + వడ్డీ 2.5 లక్షల వరకు ఆదాయం నుండి మినహాయింపు నివ్వాలి.

**6) మున్సిపల్ పాఠశాలల్లో పిఎస్‌హెచ్ఎం, ఎస్ఏ పోస్టులు మంజూరు చేయాలి :**

మున్సిపల్ పాఠశాలల్లో ఇటీవల జరిగిన రేషనలైజేషన్ వల్ల అనేక చోట్ల ఎస్‌జిటి పోస్టులు సర్‌ప్లస్‌గా గుర్తించబడ్డాయి. అదే సమయంలో యుపి స్కూల్సు, హైస్కూల్సులో అవసరమైన మేరకు సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నట్లు గుర్తించారు. మున్సిపల్ పాఠశాలల్లో సరిపడినన్ని లాంగ్వేజి పండిట్, పిఇటి పోస్టులు లేవు. వాటి అప్‌గ్రేడేషన్ కూడా పూర్తికాలేదు. ఈ నేపథ్యంలో సర్‌ప్లస్‌గా యున్న ఎస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి స్కూలు అసిస్టెంట్లు, పిఎస్‌హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి. అర్హులైన వారికి ఆ పోస్టులలో ప్రమోషన్లు ఇవ్వాలి. అట్లాగే అన్ని పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్‌చేసి ప్రమోషన్లు ఇవ్వాలి.

**7) మున్సిపల్ టీచర్లకు ట్రెజరీల ద్వారా పిఎఫ్ అక్కౌంట్లు నిర్వహించాలి :**

మున్సిపల్ టీచర్లకు ఆయా మున్సిపాలిటీలే పిఎఫ్ ఖాతాలు నిర్వహిస్తున్నాయి. ఆ పోస్టులకు ఇపిఎఫ్ వడ్డీ రేట్లు కాక సాధారణ బ్యాంకు వడ్డీలు మాత్రమే చెల్లిస్తూ వస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీత భత్యాల నుండి మినహాయించిన సొమ్ములు బ్యాంకుల్లో జమచేయక అనేకచోట్ల నిధులు గల్లంతైన పరిస్థితి ఉంది. మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలు ట్రెజరీలద్వారా నిర్వహిస్తామని ఇప్పటికే రాష్ట్ర ట్రెజరీ డైరెక్టర్ సంసిద్ధత వ్యక్తం చేసియున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలను జిపిఎఫ్ ఖాతాలుగా మార్పుచేసి ట్రెజరీల ద్వారా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**8) మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీషు, తెలుగు మీడియంలు సమాంతరంగా నిర్వహించాలి :**

ఈ విద్యా సంవత్సరం నుండి మున్సిపల్ హైస్కూల్సును ఇంగ్లీషు మీడియం స్కూల్సుగా మార్పుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అసెంబ్లీలో సాక్షాత్తు ముఖ్యమంత్రే తెలుగుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, అన్ని పాఠశాలలు తెలుగును తప్పనిసరిగా బోధించాలని పేర్కొన్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్ట సభలలో మంత్రి వైఖరిని తప్పుబట్టారు. కాబట్టి ఇకనైనా మంత్రి, అధికారులు వారి వైఖరి మార్చుకోవాలి. విద్యార్థులు తమకు ఇష్టమైన మీడియంను ఎంచుకునేలా మున్సిపల్ పాఠశాలల్లో రెండు మీడియంలు సమాంతరంగా నిర్వహించాలి.

**9) మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లను ఉమ్మడి సర్వీస్‌రూల్సులో చేర్చాలి :**

సుదీర్ఘకాలం న్యాయపోరాటం తర్వాత ఉమ్మడి సర్వీస్‌రూల్సు అమలు చేసేందుకు ప్రభుత్వం పూనుకుంటు న్నది. 1998 ఉమ్మడి సర్వీస్‌రూల్స్ రూపొందించేటప్పుడు ప్రభుత్వం పంచాయితీరాజ్ ఉపాధ్యాయులతోబాటు మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ల సర్వీసులను కూడా చేర్చాలని యుటియఫ్ డిమాండు చేసింది. మొదట ప్రభుత్వ, పంచాయితీరాజ్ టీచర్లను కలిపి ఉమ్మడి సర్వీస్‌రూల్సు అమలు పరచిన తర్వాత, ఆయా మేనేజిమెంట్లు అంగీకారంతో వారిని ఉమ్మడి సర్వీసురూల్సులో చేర్చుతామని ప్రభుత్వ నమ్మబలికింది. కాని రెండు మేనేజిమెంట్లకు సర్వీసురూల్సు లేవన్న సాకుతో వాయిదా వేసింది. కాని ప్రస్తుతం రెండు మేనేజిమెంట్లు సర్వీసురూల్సు సాధించుకోవడమే కాక ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 010 హెడ్ ద్వారా జీతభత్యాలు పొందుతున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఉన్న చిన్నచిన్న ఆటంకాలను సరిచేయడం పెద్ద కష్టమేమీ కాదు. అవసరమైతే రాష్ట్రపతి ఆమోదంతోనైనా, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ల సర్వీసులను కూడా ఉమ్మడి సర్వీసురూల్సులో చేర్చాలి.

**10) స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం -2017 ప్రతిపాదనలను విరమించాలి :**

బిల్లు రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టబడి ఆమోదం పొందకుండానే ఏకంగా స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం–2017 పేరుతో ఒక చట్టాన్ని తెచ్చిపెట్టింది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం–2017, ఫిక్కీ చేత తయారు చేయబడి ఆంధ్రప్రదేశ్‌లోని ఏ చట్టానికీ లోబడని విధంగా ఉంది. దీనికిదే సర్వస్వతంత్రంగా ఉన్నది. దీని మీద రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ కూడా ఉండదు. దీనితో చట్టబద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు స్వయం పోషకాలవు తాయి. ఇది ఫక్తు వ్యాపారం తప్ప మరొకటి కాదు. ఫీజులు కూడా వాళ్ళ ఇష్టారాజ్యంగా ఎంతైనా పెట్టవచ్చు. ఎప్పుడైనా పెంచుకోవచ్చు.కేవలం కార్పొరేట్ విద్యా వ్యాపారులకు లాభం కలిగించే ఉద్దేశ్యంతోనే ఈ చట్టాన్ని తెచ్చినట్లుగా అర్థం అవుతుంది. అందువల్ల ఇటువంటి ప్రమాదకర వ్యాపార చట్టం ప్రతిపాదనలను వెంటనే విరమించాలి.

**11) సిసిఇ పరీక్షా విధానాన్ని సమీక్షించాలి :**

విద్యార్థుల అభ్యసనా నైపుణ్యం మెరుగుపరచే పేరుతో సిబిఎస్ఇ బోర్డు నిరంతర సమగ్ర మూల్యాంకనా విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశమంతటా ఒకే విద్యా విధానం పేరుతో అన్ని రాష్ట్రాలు సిబిఎస్ఇనే రాష్ట్ర సిలబస్‌గా మార్పు చేశారు. కనుక సిసిఇ పరీక్షా విధానాన్ని కూడా అనుసరించాలని నిర్ణయించారు. మొత్తం పరీక్షా విధానమే అపహాస్యం పాలయింది. ప్రశ్నాపత్రాలు అంతర్జాలంలో బహిర్గతమవడంతో సమ్మేటివ్–1 పరీక్షలు అర్ధాంతరంగా ముగించడమే కాక రద్దు చేశారు. తరువాత 3 సమ్మేటివ్‌లను 2 సమ్మేటివ్‌లుగా, బాహ్య మూల్యాంకనం రద్దు వంటి కొన్ని సవరణలు చేశారు. 8,9 తరగతుల విద్యార్థులకు పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఆబ్జెక్టివ్ టైపులో పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇది అశాస్త్రీయం. ఎన్ని మార్పులు చేసినా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పనిభారం, ఒత్తిడి తగ్గే పరిస్థితి లేదు. కొద్దికాలం పరిశీలించిన తర్వాత ప్రవేశపెట్టిన సిబిఎస్ఇ బోర్డే సిసిఇ పరీక్షా విధానాన్ని రద్దుచేసి క్రొత్త పరీక్షా విధానాన్ని ప్రతిపాదించింది. ఒత్తిడిలేని చదువులంటూనే విద్యార్థులపై మరింత ఒత్తిడి పెంచడం మంచిది కాదు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా, వారి నైపుణ్యాన్ని సమీక్షించేలా సిసిఇ పరీక్షా విధానంలో సమూల మార్పులు చేబట్టాలి.

**(తరువాయి 36వ పేజీలో)**





## CPS రద్దుచేస్తూ తీర్మానించాలి

# ఫ్యాప్టో ఛలో అసెంబ్లీ

## రాష్ట్ర వ్యాపితంగా ఉపాధ్యాయుల అరెస్టులు



CPS రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో ఆధ్వర్యంలో మొదటి దశ కార్యక్రమంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు పెద్ద ఎత్తున జరిగాయి. ధర్నా సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలకు, శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు సిపిఎస్ రద్దుకై చట్ట సభల్లో చర్చించాలని రిప్రజెంటేషన్స్ ఇవ్వడమైనది.

ఈ ధర్నాలతో అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్‌పై స్పందించారు. రాజకీయ పార్టీల అజెండాలో సిపిఎస్ సమస్యను చేర్చగలిగాం. వామపక్షాలు మద్ధతు తెలుపగా అధికార, ప్రతిపక్ష పార్టీలు విభిన్నంగా స్పందించాయి.

2017 నవంబర్ 16న 'ఛలో అసెంబ్లీ'కి ఫ్యాప్టో పిలుపు నిచ్చింది. వేలాదిమంది ఉపాధ్యాయులు అన్ని జిల్లాల నుండి అమరావతికి బయలుదేరారు. ఉప్పెనలా కదలిన ఉపాధ్యాయుల్ని చూసి ప్రభుత్వం పోలీసులు సాయంతో అణిచివేయాలని ప్రయత్నించింది.

శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు అన్ని మండల / జిల్లా కేంద్రాల్లో నవంబర్ 15వ తేదీ సాయంత్రం 3 గంటలనుండే ఉపాధ్యాయుల నాయకుల అరెస్టులు మొదలైనాయి. ఎన్నడూలేని విధంగా అర్ధరాత్రి ఇళ్ళవద్దకు వెళ్ళి అరెస్టులు చేశారు. ఎంఇఓలచే బెదిరింపులకు దిగారు. పోలీసు స్టేషన్లకు పిలిపించి బెదిరించారు.

ఎన్ని ఆటంకాలు కలిగించిన పోలీసుల నిరభందాన్ని ఛేదించు కుని విజయవాడకు తరలివచ్చారు. వెయ్యిమంది పోలీసులు నగరంలో జల్లెడపట్టారు. బస్టాండు, రైల్వేస్టేషన్‌లు, టోల్‌గేట్‌లవద్ద చెకింగ్‌లు చేసి ఎక్కడి వారిని అక్కడే అరెస్టులు చేశారు. ఫ్యాప్టో నాయకత్వం పోలీసుల కళ్ళుగప్పి కళాక్షేత్రం వరకు చేరుకుంటే వందలాదిమంది పోలీసులు చుట్టిముట్టి కృష్ణా జిల్లాలోని దూరప్రాంతంలోని స్టేషన్‌లకు తరలించి సాయంత్రం వదిలారు.

నవంబర్ 15వ తేదీ రాత్రి నుండి యుటియఫ్ కార్యాలయాన్ని పోలీసులు దిగ్బంధనం చేశారు. ఇతర జిల్లాల నుండి వచ్చిన వారిని కార్యాలయంలో దిగ్బంధనం చేశారు.

'ఛలో అసెంబ్లీ' భగ్నం చేశామని ప్రభుత్వం అనుకున్నా సమస్య తీవ్రత అసెంబ్లీని తాకింది. ఫ్యాప్టో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

యుటియఫ్ మొదటి నుండి చెబుతున్నట్లుగా పెన్షన్ సాధన సమితి ఏర్పాటుకు పునాది పడింది. అన్ని సంఘాలు ఏకమై ఒక వేదికమీదకు రావడం కూడా పోరాటాల ఫలితమే. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాడుదాం!







# ఆంధ్రప్రదేశ్ విద్యారంగం

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా ప్రకటిస్తాం. 2029 నాటికి దేశంలో ప్రథమ స్థానంలోకి తెస్తాం. ఇది మన ముఖ్యమంత్రి ప్రతిచోట చెప్పేమాట!

విద్యాశాఖ రివ్యూలో ఏం ఫలితాలు సాధించారంటూ విమర్శలు ఏది నిజం?

దేశంలో అక్షరాస్యత 74.04% ఉంది. 67.02% అక్షరాస్యతతో ఆంధ్రప్రదేశ్ 31వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 11 జిల్లాలు దేశ సగటుకంటే తక్కువగా ఉన్నాయి. 6 జిల్లాలు రాష్ట్ర సగటు కంటే తక్కువగా ఉన్నాయి.

భారత్ దేశంలోనే మన రాష్ట్ర పాఠశాల విద్యారంగం చాలా బలహీనమైనది. పంజాబ్, హర్యానాల తర్వాత ఎక్కువమంది పిల్లలు ప్రైవేటు రంగంలో చదువుతున్నది ఆంధ్రప్రదేశ్‌లోనే. ఒక పెద్ద కార్పొరేట్ సామ్రాజ్యం విద్యా వ్యవస్థను శాసిస్తోంది.

**ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యలో**

| క్రం. సం. | యాజమాన్యం | పాఠశాలలు | టీచర్లు | విద్యార్థులు |
|---|---|---|---|---|
| 1. | కేంద్రం ప్రభుత్వం | 63 | 826 | 2,670 |
| 2. | రాష్ట్ర ప్రభుత్వం | 3,753 | 17,030 | 4,95,923 |
| 3. | మండల / జిల్లా పరిషత్ | 38,719 | 1,56,438 | 29,81,746 |
| 4. | మున్సిపల్ | 2,119 | 12,051 | 2,53,735 |
| 5. | ఎయిడెడ్ | 2,269 | 7,705 | 2,19,510 |
| **ప్రభుత్వరంగంలో మొత్తం** | | **46,923** | **1,94,050** | **39,76,984** |
| 6. | ప్రైవేట్ | 14,005 | 91,691 | 28,25,752 |
| 7. | ఇతరులు | 600 | 2,324 | 44,561 |
| | **మొత్తం** | **61,528** | **2,88,065** | **68,47,297** |

ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు ప్రతి సంవత్సరం సుమారు 1.5 లక్షలు తగ్గుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పెరుగుతున్నారు. అయినా 58%మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారు. వారిలో 95%మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి పేద వర్గాల పిల్లలే.

ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 6-15 సం॥ల వయస్సుగల వారు (స్కూల్ ఏజ్ చిల్డ్రన్) 84,67,577 మంది ఉండగా పాఠశాలల్లో నమోదు అయిన వారు 68,47,297, మిగిలిన 16,20,280మంది స్కూల్ ఏజ్ చిల్డ్రన్ ఎక్కడ ఉన్నారో తేల్చాల్సి ఉంది.

**బడ్జెట్‌లో కోత**

| | రాష్ట్రంలో | కేంద్రంలో |
|---|---|---|
| 2015-16 | 16.44% | 3.88% |
| 2016-17 | 14.84% | 3.66% |
| 2017-18 | 13.65% | 3.2% |

కేంద్రం నుండి వచ్చే ఆర్ఎంఎస్ఏ; ఎస్ఎస్ఏ, మధ్యాహ్న భోజన పథకం నిధులు, నిర్వహణ నిధులు పూర్తిగా తగ్గించేశారు. మోడల్ స్కూల్సు బాధ్యత మాదికాదని ప్రకటించారు.

ఒకరులేదా ఇద్దరు టీచర్లతో ఉన్న ప్రాథమిక పాఠశాలలు ఎక్కువ. పాఠశాలల్లో కనీస వసతులు, టీచర్లు లేక పిల్లలు తగ్గడం వీటిలో నాసిరకం విద్య లభిస్తుందనే ప్రచారం ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం సడలింది.

**రాష్ట్ర ప్రభుత్వం :**

గత సంవత్సరం క్లస్టర్ స్కూలు ప్రతిపాదనలు తెచ్చింది. ప్రజల వ్యతిరేకతతో వెనక్కి తగ్గింది.

- ఈ సంవత్సరం రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు మూత, విలీనం చేపట్టింది.
- ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసినప్పటికి టీచర్ పోస్టులు భర్తీకాకపోవడం, ప్రత్యేక సౌకర్యాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, ఆంగ్లబోధన లేకపోవడంతో అవి నిలదొక్కుకోలేకపోయాయి.
- హాస్టల్స్ మూతవేసి, గురుకులాల్లో చేర్చుతాం అని ప్రకటించినా ఆచరణలో డ్రాపౌట్స్ అవుతున్నారు. హాస్టల్స్ మూత పడుతున్నాయి.
- కార్పొరేట్ పద్ధతిలో సర్వం ఆన్‌లైన్‌మయం చేస్తున్నారు.
- ఆధార్ లింక్‌తో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది.
- బయోమెట్రిక్ హాజరుతో భోజన పథకంలో కోతలు పెడుతున్నారు.
- క్రమంగా కార్పొరేట్ విధానాలు ప్రభుత్వ పాఠశాలల్లోకి ప్రవేశపెడుతున్నారు.

ఉదా : కెరీర్ ఫౌండేషన్ కోర్సులు, అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సులు ప్రవేశపెట్టి కొందరు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం

- తెలుగు మీడియం రద్దుచేసి, ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టడం.
- ప్రభుత్వరంగంలోని పంచాయితీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలకు పోటిగా గురుకులాలు, మోడల్ స్కూల్సు, కెజిబివి పాఠశాలలు ముందుకు తేవడం. వాటిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ టీచర్స్‌ని నియమించడం.
- సర్‌ప్లస్ టీచర్లను తొలగించడం; అవసరమైన పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను నియమించకపోవడం.
- పిల్లలు తగ్గిన చోట పాఠశాల మూతవేయడం, పిల్లల పెరిగిన పట్టణ ప్రాంతాల్లో పాఠశాలలు ప్రారంభించక పోవడం.
- ఈ సంవత్సరం రేషనలైజేషన్‌లో 9వేలు పాఠశాలల మూత వేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేయగా, ఉపాధ్యాయ సంఘాల ఆందోళనలతో వెనక్కి తగ్గినారు.

3637 నాన్‌వెయిబుల్ పాఠశాలలగా గుర్తించారు. ప్రజల్లో వ్యతిరేకత రావడంతో 1147 పాఠశాలలు మూతవేశారు.

**కేంద్ర ప్రభుత్వ వైఖరి :**

నూతన విద్యా విధానం -2016 పేరుతో పాఠశాలల సంస్కరణలకు తెరతీశారు.

- 5,8 తరగతుల్లో డిటెన్షన్ ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలు పంపారు.
- పదవ తరగతి స్థాయిలోనే రెండు రకాల పరీక్షలతో విద్యార్థుల మధ్య సామాజిక అంతరాలు ఏర్పడే ప్రతిపాదనలు.

ఉదా : గణితం, సైన్సు, ఇంగ్లీషు బాగా చదివేవారికి లెవల్ A పరీక్షలు, మిగిలిన సబ్జెక్టులు మాత్రమే చదివే వారికి లెవల్ B పరీక్షలు - వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశం.

- వివిధ రకాల సర్వేలతో నాసికరం ప్రమాణాలు ఉన్న పాఠశాలలను గుర్తించడం.
- నీతి అయోగ్ సూచనల మేరకు ప్రమాణాలు లేని స్కూల్సును (పబ్లిక్, ప్రైవేట్ పార్టనరల్ షిప్), పిపిపి పద్ధతిలో కార్పొరేట్‌పరం చేయడం.
- కార్పొరేట్ సంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయడం లాంటి పథాకాలతో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నారు.
- కార్పొరేట్ శక్తులే రాజకీయాల్లోకి వచ్చి పాలకులు కావడంతో
- కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలమైన స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం-2017 ప్రతిపాదనలు రావడం బకా కార్పొరేట్ వ్యాపారవాణిజ్య సంస్థల ప్రవేశం కొరకే
- కార్పొరేట్ వ్యవస్థలో విద్య వ్యాపారంగా మారి లాభాలకోసం, ర్యాంకుల కోసం పోటీ
- ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థుల ఆత్మహత్యలు

**ప్రభుత్వ సంస్థల్లో కార్పొరేట్ జోక్యం :**

- కార్పొరేట్ పద్ధతిలో బోధన, పరీక్షలు ఉండాలంటూ ఆదేశాలు
- కార్పొరేట్ సంస్థలో పనిచేసేవారే విద్యాశాఖలో సలహా దారులుగా, పరిశీలకులుగా నియమించడం

**అధికారుల ఇష్టారాజ్యం :**

- పాఠశాలలను ప్రయోగశాలలుగా, ప్రచార కేంద్రాలుగా మార్చడం
- పాఠశాలల్లో మారుతున్న బోధన విధానాలు
- ఎస్‌సిఇఆర్‌టితో సంబంధం లేకుండా అకడమిక నిర్ణయాలు
- అశాస్త్రీయ పద్ధతిలో పరీక్షా విధానాలు
- స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలకు జిల్లాలో పాఠశాలలను అప్పగించడం

ఉదా : ఈషా, ప్రథమ్ లాంటి సంస్థలు.

- పదవ తరగతి పరీక్షలలో రిజల్టు కోసం కలెక్టర్ల, డిఇఓల ఒత్తిడి.

**మరోవైపు బోధనేతర పనులు :**

స్వచ్ఛభారత్ పేరుతో టాయిలెట్స్ సర్వేల నుండి దోమలమీద దండయాత్రవరకు ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం, ఆన్‌లైన్‌లో సమాచారం కోసం ఉపాధ్యాయులపై ఒత్తిడి బోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.

విద్యాశాఖకు ఒక విధానంలేదు, నిర్ణయాలపై చర్చలు లేవు.

ప్రజల్లో విద్యపట్ల ఆశక్తి పెరుగుతోంది, శక్తికిమించిన ఆకాంక్షలు ఉన్నాయి.

ప్రభుత్వ విద్యను వదిలి, కార్పొరేట్‌వైపు పరుగులు తీస్తున్నారు.

**మన కర్తవ్యం :**

- ముంచుకొస్తున్న ధోరణులపట్ల స్పష్టత వుండాలి.
- రాజకీయంగా దీన్ని అర్థం చేసుకోవాలి.
- తమ సమస్యలకి మూలాల్ని అవగతం చేసుకోవాలి.
- మన వ్యవస్థ పతనమైతే మనల్ని ఏ ఉద్యమాలు కాపాడలేవు.
- మనలో ఐక్యత ముఖ్యం. టీచర్లని విడదీసే కుట్ర పెద్ద ఎత్తున జరుగుతోంది.
- ఉమ్మడి ఉద్యమాలతోనే మనం ప్రస్తుత హక్కులన్నీ సాధించు కొన్నాం.
- మనం ప్రజల నమ్మకం పొందాలి.
- మనం కష్టపడి పనిచేస్తేనే ప్రజల నమ్మకం చూరగొనగలం.
- దురదృష్టవశాత్తు ఇందులో మనం బాగా బలహీనపడ్డాం.
- మంచి టీచర్లని ప్రోత్సహించడం, మంచి ప్రయత్నాల్ని ప్రచారం చెయ్యడం, అకడమిక్ కృషి జరపాలి. అందుకోసం విద్యావికాస వేదిక చేస్తున్న కృషిలో మన సహకారం భాగ స్వామ్యం ఉండాలి.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

''ఐక్యఉపాధ్యాయ'' మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియ జేయగలరు. **ఉత్తరాల ద్వారా ....''ఐక్యఉపాధ్యాయ'',** యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002. **E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.


**- సంపాదకవర్గం**



# పరీక్షలే మన చదువులకు గుదిబండలు!

మనకు ఒక పరీక్షా విధానం వుంది. టీచర్ల నియామకాల విధానం వుంది. బదిలీల విధానం వుంది. లేనిదల్లా విద్యా విధానం మాత్రమే!"

'స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఒక్క మౌలానా గార్ని మినహాయిస్తే మన విద్యాశాఖ మంత్రుల కాలమంతా పోస్టింగులు, బదిలీలు, ప్రైవేటు విద్యా సంస్థల మంజూర్లకు తప్ప విద్యావిధానంలోకి కొంచెం మనసు పెట్ట డానికి తీరికవుంటే ఒట్టు'



**వి.బాలసుబ్రహ్మణ్యం**
శాసనమండలి సభ్యులు

ఇలాంటి వ్యాఖ్యల్ని పెద్దపెద్ద విద్యావేత్తలు చాలాసార్లు చేశారు. చాలా నివేదికల్లో చెప్పారు. అప్పుడప్పుడూ మన మంత్రులు, అధికార్లు కూడా దేశదేశాలు తిరిగివచ్చి ఇంచుమించు ఇలాంటి ప్రవచనాలే చేస్తుంటారు. అయితే అందరూ గజఈతగాళ్ళేగానీ ఏళ్ళుగడుస్తున్నా గజంకూడా ఈదిన పాపాన మాత్రం పోలేదు.

**తమిళనాడు విషాదం**

ఇప్పుడు పిట్టలు రాలినట్లు మన పిల్లలు కబేళా కాలేజీల్లో రాలి పోతున్నారు. ఈ జాడ్యం కాలేజీల్నిదాటి పాఠశాలలక్కూడా తాకింది. తమిళనాడులోని పన పాక్కం (వెల్లూరు జిల్లా) హయ్యర్ సెకండరీ స్కూలు సంఘటన దీనికి పరాకాష్ట. దాంట్లో పదకొండవ తరగతి చదువుతున్న నల్గురు ఆడపిల్లలు స్కూలు బ్యాగుల్ని తరగతిలో వదిలేసి పాఠశాలనుంచి అదృశ్యమయ్యారు. వెతగ్గా వెతగ్గా వాళ్ళ చెప్పులు ఓ పెద్దబావి గట్టున కనిపించాయి. నల్గురూ మూకుమ్మడిగా అందులో దూకి చనిపోయారు.

పాపం ఆ పిల్లలు ఎవరి పిల్లలు? వారికేమైంది? ఎందుకు అంత నిర్ణయం తీసుకొన్నారు? అదీ ఒకరుగాదు ఇద్దరుగాదు కూడ బలుక్కుని నల్గురు ఎందుకు ప్రాణాలు తీసుకొన్నారు? దీనికి ముందు వాళ్ళు ఏం మధన పడ్డారో వాళ్ళ అమ్మానాన్నలకు తెలీదు. వాళ్ళ టీచర్లకు తెలీదు. వాళ్ళ స్నేహితులకేమైనా తెలిపారా తెలీదు. మనకు తెలీదు.

చనిపోయ్యాక ఎవరి వ్యాఖ్యలు వాళ్ళు చేస్తున్నారు. టీచర్లు బిఇడిలో చదువుకొన్న దానికీ (వాళ్ళూ పరీక్ష కోసమే చదివారు! పరీక్షతోనే వాళ్ళు తెలుసుకోవల్సిందంతా తెలిసేసుకొన్నట్టు సర్టిఫికేటు లభించింది) బడిలో వాళ్ళు చూస్తున్న దానికీ పొంతన వుండటం లేదని కొందరు పండితులు గొణుగుతున్నారు. ఇప్పుడే దీన్ని వీళ్ళు పరిశోధించి రాబట్టినట్టు! 'ఈ కాలం పిల్లలు మరీ సున్నితంగా మారి పోతున్నారు' ఇంకొందరి సానుభూతి! ఈ పెద్దలంతా తమ చిన్నతనంలో సవాళ్ళనే సవాళ్ళు చేసిన ధీమంతులైనట్టు. మరి కొందరు తల్లిదండ్రుల్ని ఆశబోతులనీ, బాధ్యత లేనివారినీ నిందిస్తున్నారు. తప్పంతా వాళ్ళ మీద తొసెయ్యడం సులభం కాబట్టి!

**అసలు సమస్య మన దృక్పథానిది**

వాస్తవానికి మనం చదువుకిచ్చుకొన్న నిర్వచనం లోనూ, చదువుల సారాన్ని తేల్చుకొన్న తీరులోనూ, చదువు లక్ష్యాన్ని నిర్దేశించుకొన్న దృక్పథంలోనూ అసలు సమస్య వుందని అంగీకరించడానికి మాత్రం సిద్ధంగా లేము. చదువుపట్ల దుర్మార్గమైన మన ఈ దృక్పథంలో నుంచి వచ్చిన దిక్కుమాలిన గీటురాళ్ళే పరీక్షలు.

అసలు పిల్లలు తెలుసుకొంటున్న, నేర్చుకొంటున్న ప్రతిదాన్నీ ఎప్పటికప్పుడు పరీక్ష పెట్టి నిగ్గుతేల్చాల్సిన అవసరం దేనికి? పిల్లలు మన బడిలోనే నేర్చుకోడం మొదలు పెట్టారేమిటి? ఈ నేర్చుకొన్న దానికంతా అంచెలంచెలుగా ఎప్పటి కప్పుడు పరీక్షలు పెట్టి వీళ్ళని మనం పైకి నెట్టామేమిటి? పిల్లలు బడిలో నేర్చుకొనేది అకడమిక్ జ్ఞానం అనుకొంటే బయట నేర్చుకొనేది ప్రపంచ జ్ఞానం. మొదటి దానికంటే రెండవదానిలో పిల్లల ప్రమేయం ఎక్కువ. సొంత ప్రయత్నం ఎక్కువ. రేపు జీవితానికి అవసరమైందీ ఆ జ్ఞానమే. అకడమిక్ జ్ఞానం కూడా ప్రపంచ జ్ఞానంతో అనుసంధానం చేసుకొడానికే. మరి ప్రపంచ జ్ఞానానికి లేని పరీక్షలు బడి చదవులకెందుకు?

పరీక్షలు ఎవరివైపునుంచి జరుగుతున్నాయి? పిల్లలు తాము ఒక్కో మెట్టు ఎక్కడానికి ముందు తామెక్కడున్నామో అంచనా వేసుకోడానికి అయితే అది పిల్లలే చూచుకొంటారు. అంతమాత్రం విచక్షణ, సామర్థ్యం పిల్లలకు వుండవేమిటి? వుండకుంటే చదువులేని పిల్లలంతా ఇంత దూరం ఎలా వచ్చారు? ఇంత ఎత్తు ఎలా ఎదిగారు? మనకళ్ళముందు వేల వృత్తుల్లోకి, లక్షల నైపుణ్యాల్లోకి దూసుకొస్తున్న ప్రజలంతా ఏ పరీక్షల్లో నెగ్గి ఇంత రాటుదేలారు? అసలు పరీక్షలు లేవు గాబట్టే వాళ్ళు ప్రపంచాన్ని జయించారు! కొంచెం బడి కిటికీలోంచి తొంగిచూచి ప్రపంచమంతా ఇంత పచ్చగా వుందంటే ఎలా వుండగల్గిందో ఒక్కసారి మనసుపెట్టి మనమంతా చూస్తే ఎంతబావుంటుంది?

**చేప పిల్లను చెట్టెక్కమంటారు**

పరీక్షలు పిల్లలవికావు, మనవి, పెద్దలవి. మనం కావాలనుకొన్న, ఎక్కడో నిర్ణయించుకొన్న ఒకే ప్రమాణం ప్రతి ఒక్కరినుంచి ఒకే ఒక కాలంలో, ఒకేసారి వుందో లేదో తేల్చుకోవాలని చేస్తున్న వికారపు కసరత్తు. దీంతో పిల్లల అవసరాలకు, సామర్థ్యాలకు, ప్రత్యేకతలకు చివరికి మనం నేర్పిన (?) తీరుకి కూడా స్థానం ఏమీ లేదు. ఐన్‌స్టీన్ ఊరకే అన్నాడా 'బడి అంటే చేప పిల్లలని చెట్టెక్కమని పరీక్ష పెట్టి ఫెయిల్ చేసే'దని.

దీనివల్ల పిల్లలేమవుతున్నారన్నదని ఇప్పుడు అసలు ప్రశ్న. మన విద్యా విధానపు లోపాల్లోకెల్లా లోపం పిల్లలవైపునుంచి ఏమీ చూడక పోడం. వాళ్ళ పోషణ, పెంపకం, భద్రత అన్నీ పెద్దలే చూడాలిగాబట్టి వాళ్ళు ఎలా ఎదగాలో కూడా మనమే నిర్ణయిస్తాం. దీనిపట్ల మనకి కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలుంటాయి. వాటి చుట్టూ ఒక సంస్కృతి వుంటుంది. కొన్ని ఆకాక్షంలుంటాయి. ఆశలుంటాయి. వాటిలో చాలా భాగం పేరాశలేగాదు దురాశలు గూడా! వీటిని ఆ సమాజ వ్యవస్థ నిర్ణయిస్తుంది.

కానీ పిల్లలు వాళ్ళకు వాళ్ళుగా స్వతంత్రులు. స్వేచ్ఛాప్రాణులు. స్వయంగా సమర్ధవంతంగా తమదైన పద్ధతిలో (ఎవరి పద్ధతిలో వారు) ఎదగగలవారు. వాళ్ళలా ఎదిగితేనే సహజంగా న్యాయంగా ఎదగ్గలరు. ఈ ఎదుగుదలకి అడ్డంగా ఏమున్నా వాటిని తొలగించడం పెద్దలపని. వాస్తవానికి ఏవైనా సవాళ్ళున్నా వాటినీ పిల్లలు అధిగమిస్తారు. నేర్చు కోడంలో ఈ అధిగమించడం ఒక భాగం కూడా. మరి మనం చేస్తున్న పని ఏమిటి పరీక్షతో?

దురదృష్టవశాత్తు పెద్దలుగా మనం పిల్లల ఎదుగుదలలోని ప్రతి దశనూ, క్రమాన్ని కొలవాలనుకొంటాం. కొలవగలమనుకొంటాం. ఆ కొలవడానికి కొన్ని తూకపు రాళ్ళను వెతుక్కొంటాం. ఇక్కడే పరీక్షలు పుట్టుకొచ్చాయి.

**ముళ్ళపొదలలాగ అల్లుకున్నాయి**

ఆధునిక ప్రజాస్వామిక విద్య పురుడు పోసుకొన్నప్పటినుంచి విద్యా వేత్తలందరూ ఈ పరీక్షల్ని ఏవగించుకొంటూనే వున్నారు. ఈ పదమే దుర్మార్గమైందంటున్నారు. అంచనా, మదింపు, మూల్యాంకనం ఇలాంటి పదాలన్నీ దీని పర్యాయపదాలేనంటున్నారు. దీనిపై ఇప్పటికి సముద్రమంత చర్చ జరిగింది. నక్షత్రాలన్ని శంకలు ఎదురయ్యాయి. ఎంత జరిగినా పిల్లల సుకుమార సుందర సృజనశీల సామర్థ్యాల్ని మాత్రం మనం ఒప్పుకోలేకున్నాం. పరీక్షలిప్పుడొక ముళ్ళపొదలా అల్లుకుపొయ్యాయి. ఇందులో పిల్లలు ఇరుక్కొని గిలగిల లాడుతున్నారు. టీచర్లూ, తల్లిదండ్రులూ దీని చుట్టూ తిరిగి తిరిగి ఆప సోపాలు పడుతున్నారు. ఇదొక సాంస్కృతిక వైకల్యం. సామాజిక విధ్వంసం.

ఒకప్పుడిదంతా ఒక పెత్తందారీ ఫ్యూడల్ యుగ వ్యక్తీకరణ, దాని స్థిరీకరణలో భాగం. గురువు, శిష్యుడు, విద్య, బోధన, క్రమ శిక్షణలాంటి పదాల్లాగానే పరీక్షలనే పదంకూడా ఒక ఆలోచనా మూసలోంచి, ఒక సామాజిక వికారాంలోంచి పుట్టిన పదం. వాటన్నటికీ వున్నట్టే దీనికున్న భావం కూడా ఏ మాత్రం ప్రజాస్వామ్యం లేనిది. ఏ మాత్రం అర్థంపర్థం లేనిది. ఈ యుగం పతనం కావడం మొదలై సడలింపు ప్రారంభమయ్యాక పిల్లల గురించి, చదవుల గురించి చర్చకు చోటు చిక్కింది.

అయినా మన ప్రయాణం చేరాల్సిన మజిలీకి చాలా దూరంలోనే వుంది. పై పెచ్చు దారిదప్పి ముళ్ళ పొదల్లోకి వెళ్ళి పోయింది. ప్రజాస్వామిక అభ్యుదయ భావజాలం ఇతర రంగాల్లో విస్తరించినంతగా విద్యారంగంలోకి విస్తరించలేకపోవడం ఆధునిక సమాజ వైరుధ్యాల్లో, దుర్మార్గాల్లో ఒకటి. ఒక మానవ సమాజంగానే మనం పిల్లల విషయంలో ప్రజాస్వామికంగా వుండలేకపోతున్నాం. వాళ్ళ ఎదుగుదల విషయంలో వేలమంది చేసిన గొప్ప ప్రయోగాలకూ, మన ఆచరణకూ 'దూరం దూరం ఇంకెంత దూరం' అన్నట్టే వుంది. ఇదొక తాత్వికాంశం. సామాజికాంశం. సాంస్కృతికాంశం, రాజకీయాంశంకూడా.

**పరీక్షల కార్ఖానాలు**

దీనికిప్పుడు కొత్త దుర్లక్షణం తోడైంది. అదేమంటే పరీక్షలు ఒక పరిశ్రమగా మారడం! విద్య వ్యాపారమయ్యాక, పిల్లలు సరుకులయ్యాక ఇక తూకపురాళ్ళు లేకుండా ఎలా వుంటాయి.? దీంతో పరీక్షలు ఎన్ని వికారాల్ని సంతరించుకోవాలో అన్ని వికారాల్నీ సంతరించు కొన్నాయి. ఈ పరిశ్రామాధిపతులే విద్యావేత్తలై ఏం చదివితే ఎలా చదివితే ర్యాంకులు వస్తున్నాయో చెబుతున్నారు. వీళ్లు రాజ్యాలలేడం కూడ మొదలెట్టాక మరీ బోర విరుచుకొని 'తెలుగు' మీడియంలో చదివితే అసలు ర్యాంకులే రావని సిద్ధాంతీ కరిస్తున్నారు.

ఇప్పుడు గంటగంటకూ పరీక్షలొచ్చాయి. ఎప్పటికప్పుడు, ఎక్కడి కక్కడ మదింపు తప్పనిసరి అవసరమైపోయింది. పరీక్షల్లో కొత్తకొత్త ధోరణులొచ్చాయి. ఖచ్చితమైన కొలతలు కావాలి కాబట్టి బహుళైచ్ఛిక విధానం కావల్సి వచ్చింది. సమాధాన పత్రాల్ని దిద్దాలంటే మానవ మాత్రులు సరిపోక కంప్యూటర్లు అవసరమయ్యాయి. నిమిషం ఆలస్యమైనా ప్రవేశ నిషేధం అమల్లోకి వచ్చింది. అర మార్కుకూడా ర్యాంకుల్ని తల్లకిందులు చేసేస్తోంది. ఇవన్నీ చాలాక మైనస్ మార్కులు కూడా వచ్చాయి.

ఇదంతా చేరరాని గమ్యానికి చేరింది. పరీక్షలు పరమార్థమై వ్యాపారానికి వైకుంఠ ద్వారాలు తెరిచాయి. ఇప్పుడు పరీక్షల్ని వ్యాపారం, వ్యాపారాన్ని పరీక్షలు పెంచి పోషించుకొని నానాటికి కొత్త కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పెట్టుబడి, లాభం అనేవి పరమ దుర్మార్గమైనవి. వాటికి ఏ విచక్షణా వుండదు. అదనపు విలువతప్ప ఏ విలువా వాటికుండదు.

పానపాక్కం అమ్మాయిల పరీక్షల భయం వాళ్ళని పాడు బావిలోకి తోసిందంటే తొయ్యదా మరి? ఇదేమీ తమిళనాడు కథ మాత్రమేగాదే రేపోమాపో కంచికి చేరకపోతుందా అనుకోడానికి. ఇప్పుడిది దేశమంతా సార్వత్రికం, సార్వజనీనం. అయినా అందరం కూడబలుక్కొనట్టు, దొంగకు తేలు గుట్టినట్టు నొరెత్తకుండా వుండిపోతున్నాం. దీనికి మూల్యం మన పిల్లలు చెల్లిస్తున్నారు. రేపు మన భవిష్యత్ప్రపంచంకూడా చెల్లిస్తుంది.

చదువులు అంతరించి పరీక్షలే చదువులుగా మారడాన్ని పాపం ఎప్పుడో ఏడు దశాబ్దాలముందే మన జాకీర్ హుస్సేన్ మన చదువులకి పరీక్షలే గుదిబండలు అన్నారు. దీన్ని ముమ్మూర్తులా వాస్తవం చేసి అక్షరసత్యంగా మార్చిన ఘనత మన విద్యా విధానానిది. దీన్ని నెత్తిన పెట్టుకొని మోస్తున్న మనందరిదీ!

(వ్యాసకర్త శాసనమండలిలో పిడిఎఫ్ పక్షనేత.
విద్యావికాస వేదిక రాష్ట్ర కన్వీనర్)

# టీచర్లపై దుష్ప్రచారం - ఒక కట్టుకథ



## అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ రిపోర్టు

ప్రభుత్వ పాఠశాలల గురించి, అందులలో పడిపోతున్న ప్రమాణాల గురించి చాలాకాలంగా చర్చనడిచింది, నడుస్తోంది. తమ బిడ్డల బంగారు భవిష్యత్‌కు ప్రభుత్వ స్కూలు పనికిరాదని మధ్యతరగతి ప్రభుత్వ స్కూళ్ళను ఇప్పటికే వదిలేసింది. సాధారణ ప్రజానీకం పిల్లలతో తమ పిల్లల్ని చదివించడం ఇష్టంలేని ఉన్నత వర్గాలు ఈ ప్రభుత్వ పాఠశాలల్ని ఏనాడో వదిలేసిన సంగతి తెల్సిందే. ఇవాళ అట్టడుగు వర్గాలు కూడా తమకు భారమైనా, శక్తికిమించిన పనైనా వేరేదారి వెతుక్కొంటున్నాయి. ఎందుకిలా అని ఎవరైనా ప్రశ్నిస్తే ఈ టీచర్లు సరిగాలేరు అనే జవాబు వస్తుంది. మిగిలిన అంశాలు – స్కూలు వాతావరణం, మేనేజిమెంటు, వనరులు, బలమైన వ్యవస్థ ... ఇవేమీ చర్చకు, జ్ఞాపకానికి రావు. ఈ టీచర్లు సరిగా వస్తే, చెపితే చదువురాకుండా ఎక్కడికి పోతుందండీ అంటూ నిజ నిర్ధారణ ప్రకటనలాగా మాట్లాడేస్తారు. దీనికి తోడు అనేక రిపోర్టులు, సర్వేలు "5వ భాగం టీచర్లు స్కూళ్ళకు రావడం లేదు", "20% టీచర్ల గైర్హాజరీ" అంటూ ముక్తాయింపులు. ప్రచారంలో వుండేదీ, రిపోర్టులు చెప్పేది ఒకటే అయినప్పుడు ఇక ఆలోచించడా నికి ఏముందీ? ఇదీ నడుస్తున్న చరిత్ర!



సిహెచ్.శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

ఇదిపైకి కనిపిస్తున్న మహాసాగరంలో మంచుపర్వత కొన మాత్రమే. అట్టడుగున వ్యవస్థీకృత వైఫల్యాలతో మహాపర్వతమే వుంది. మార్కెట్ ప్రేరిత అవగాహన, ఫలితాలను మాత్రమే పెర్ఫార్మెన్స్‌గా చూపే ధోరణి లోతుల్లోకి చూడనీయడంలేదు. పెద్ద యంత్రంలో టీచరు ఒకానొక వీల్ మాత్రమే. యంత్రం చెడిపోయినా, పట్టించుకొనేవారు లేక తుప్పువట్టినా వీల్ మాత్రం సరిగా తిరిగితే సరిపోతుందనుకోవడం సరైన అవగాహన కాదు కదా!

కానీ ఈ ప్రచార వాతావరణాన్ని ప్రభుత్వం తన వ్యవస్థాగత వైఫలాల నుండి తప్పించుకోవడానికి ఉపయోగించుకుంటోంది. టీచర్లను సరిచేస్తే సరిపోతుందని చెప్పి బయోమెట్రిక్ యంత్రాలను పరిష్కారంగా తెచ్చింది. విద్యా ప్రక్రియ స్వభావం ఎలా పతనం అయిందీ, దాన్ని ఎలా సరిచేయాలి అనేది ఎక్కడా లేదు. మంచి ప్రమాణాలు గల ప్రైవేటు స్కూలుకు ప్రభుత్వ టీచర్లను వేసి, నాసిరకం స్కూలు అంటున్న ప్రభుత్వ స్కూలుకు ప్రైవేటు టీచర్లను వేస్తే ఆ స్కూలు ఈ స్కూలు అవుతుందా? ఈ స్కూలు ఆ స్కూలు అవుతుందా? కాదు గదా! మరి టీచరు పాత్ర ఎంత? మొత్తం నెపం టీచర్లపై నెట్టడం సబబేనా? అసలు టీచరు గైర్హాజరీ అంతవుందా? జరుగుతున్న ప్రచారం ఏమిటి? వాస్తవం ఏమిటి? ఈ ప్రశ్నలపై అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఒక సాధికార సర్వే చేసింది. కొన్ని నిజాలు తేల్చి చెప్పింది.

### అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ రిపోర్టు

2005 నుండి టీచరు గైర్హాజరు మీద కేంద్రీకరించి అనేక స్టడీలు జరిగాయి. 2005లో క్రెమెర్, 2009 భారత ప్రభుత్వం, 2016లో మురళీధరన్ తదితర రిపోర్టులు టీచర్ల గైర్హాజరు చాలా ఎక్కువ స్థాయిలో వుందని, ఒక బడి దినంలో ప్రతి నలుగురికి ఒకరు గైర్హాజరు అవుతున్నారని తెలిపాయి. కొందరు 18% అన్నారు. కొందరు 20% అన్నారు. మరికొందరు 5వ వంతు గైర్హాజరు అన్నారు. దశాబ్దికాలంగా ఈ వ్యవహారం నడిచింది. అనేక విధాలుగా ఈ విషయం సమాజంలోకి వెళ్ళింది. నిజమే అనుకొనే టట్లుగా కథ నడిచింది. వీటి కొనసాగింపుగా లేదా ప్లానులో భాగంగానో 2017లో ప్రభుత్వం జరిపిన ఆర్థిక సర్వే టీచర్ల గైర్హాజరు నివారించడానికి బయోమెట్రిక్ వ్యవస్థ అవసరమని సూచించింది. అదన్నమాట అసలు సంగతి!

ఈ నేపథ్యంలో అజీంప్రేమ్‌జీ ఫౌండేషన్ 6 రాష్ట్రాలలో 619 స్కూళ్ళు, 2861 టీచర్లపై స్టడీ చేసింది. క్షేత్ర పరిశోధనలు నిర్వహించింది. ఎక్కువ గైర్హాజరుకు అవకాశం వున్న, రవాణా వసతి లేని మారుమూల ప్రాంతాలను పరిశీలనకు ఎంచుకొంది. రెండు అంశాలమీద దృష్టి పెట్టి సర్వే చేసింది. (1) టీచర్ల గైర్హాజరు (2) టీచర్ల పని విధానం.

**1. టీచర్ల గైర్హాజరు :**

టీచర్ల గైర్హాజరు 20%కాదు 2.5% అని తేల్చింది. మరి 20% గైర్హాజరుగా ఎందుకు వచ్చిందంటే టీచరు బడిలో లేకపోవడాన్ని గైర్హాజరుగా పరిగణించడం వల్ల. అంటే టీచరు ట్రైనింగ్‌కు వెళ్ళినా, డెప్యుటేషన్‌పై వెళ్ళినా, ఎన్నికల డ్యూటీలో పాల్గొన్నా, బోధనేతర పనిలో వెళ్ళినా, అర్హతగల సెలవు వినియోగించుకొన్నా గైర్హాజరు అన్నమాట.

గైర్హాజరు అంటే ఎగనామం పెట్టడం కదా. ప్రభుత్వం నిర్ణయించిన పనులు చేయడం, ట్రైనింగ్‌లకు వెళ్ళడం ఎగనామం పెట్టడం అవుతుందా? ఇలా ఎందుకు చేశారు, ప్రభుత్వ వైఫల్యాలను టీచర్ల నెత్తికి చుట్టడానికా? టీచరే కారకుడు అని నిందవేసి తద్వారా తన నిర్లక్ష్యంపై ప్రజలలో చర్చ జరగకుండా వుండేందుకు.

## 2. టీచర్ల పని విధానం :

కనీస వసతులు, వనరులు లేని ప్రభుత్వ స్కూలు పరిస్థితులను టీచర్లు ఎలా ఎదుర్కొంటున్నారు, ఎలా చక్కదిద్దుకొంటున్నారు, ఎలా పరిష్కరించుకొంటున్నారో కూడా క్షేత్ర పరిశోధనల ద్వారా చూసారు.

టీచర్లు భావావేశంతోనో, వృత్తిపట్ల ఆసక్తితోనో, పిల్లల్ని ప్రేమించడంతోనో, సామాజిక మార్పుకోసమో ఈ వృత్తిని ఎంచుకోలేదు. ఆర్థికంగా మెరుగ్గా మరియు సౌకర్యంగా వుంటుందని ఎంచుకొన్నట్లు అభిప్రాయం వ్యక్తమైంది. టీచర్లలో ప్రస్తుతం వున్న ప్రేరణ గానీ, నిబద్ధతగానీ తమకు తాముగా ఏర్పర్చుకొన్నదే తప్ప మేనేజ్‌మెంట్, పర్యవేక్షణ వల్ల కాదు. ప్రతినిత్యం ప్రయాణాల ద్వారా స్కూలుకు చేరడం కష్టంగా వున్నా, డబ్బు ఎక్కువ ఖర్చు అవుతున్నా స్కూలుకు రెగ్యులర్‌గా హాజరు అవుతున్నారు. పిల్లల అవసరాల పట్ల దయతో వుంటున్నారు. స్వంత డబ్బు ఖర్చు పెడుతున్నారు. పిల్లలతో, మధ్యాహ్న భోజన పథకం వారితో ఆధిపత్య ధోరణిలేదు. స్కూలుకు ఏం చేసినా తనే చేయాలి అని ఫీలవుతున్నారు. ఇతర టీచర్లు రాని రోజు ఆ క్లాసుల బాధ్యత తీసుకొంటున్నారు. ప్రధానోపాధ్యాయుడు స్కూలు ఎలా వుండాలనుకొంటున్నాడో, స్కూల్లో ఏమి ఉండాలనుకొంటున్నాడో అలా చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందుకనుగుణంగా తోటి టీచర్లను మలుచుకొంటున్నారు.

పై అంశాలు అనేక క్షేత్ర పరిశోధనల ద్వారా వచ్చినవి. ఉదాహరణగా రెండు స్కూళ్ళ క్షేత్ర పరిశోధనలు చూద్దాం.

### 1. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ధూన్‌సాగర్, ఉత్తరాఖండ్

డెహ్రాడూన్‌కు 25 కి.మీ. దూరంలో కొండల ప్రాంతంలో వున్న స్కూలు. జిల్లా అధికారులు రావడం అరుదు. కనీస వసతులు లేని గ్రామం. డెహ్రాడూన్ నుండి 15 కి.మీ. మాత్రమే రవాణా సౌకర్యం వుంది. మిగిలిన 10 కి.మీ. స్వంత వాహనంపై వెళ్ళాలి.

69మంది పిల్లలున్న స్కూలు. చుట్టూ ప్రైవేటు స్కూళ్ళు పుట్టుకొస్తున్నా 2007–2008లో 49మంది పిల్లలుండగా, 2016–17లో 69మంది ఉన్నారు. చుట్టూ ఉన్న గ్రామాల నుండి 4,5 కి.మీ. దూరం నుండి పిల్లలు స్కూలుకు ప్రయాణిస్తున్నారు. మంచి స్కూలుగా దీనికి పేరుంది. ఒక హెడ్మాష్టరు, ఇద్దరు టీచర్లు. వీరి మధ్య ఆధిపత్య ధోరణి కనిపించదు. స్కూలుకు చేరడానికి గంటముందు ఇంటినుండి బయలుదేరతారు. నెలకు మనిషికి రూ.2500 ఇచ్చి టాక్సీ మాట్లాడుకుని స్కూలుకు వస్తారు.

ఆ స్కూల్లో జ్యోతి టీచరుకు మంచిపేరుంది. ఆషా అనే అమ్మాయితో అనుభవం తనకు ఒక బోధనా దృక్పధాన్ని ఇచ్చిందని జ్యోతి టీచరు చెపుతుంది. ఆషా తన స్కూలు బ్యాగు తెరిచేది కాదు. ఎవ్వరినీ తెరవనిచ్చేది కాదు. మౌనంగా కూర్చొనేది. 6 నెలల పాటు ఇంతే. ఒక రోజు టీచరు బ్యాగు తెరిచే ప్రయత్నం చేస్తే రక్కేసింది. ఆ అమ్మాయితో జ్యోతి టీచరు ఓపిగ్గా వ్యవహరించింది. నమ్మకాన్ని పొందింది. అనేక ప్రయత్నాల వల్ల ఆషా చదువులో పడింది. గొప్ప మార్పు ఆ అమ్మాయిలో వచ్చింది. తల్లిదండ్రులు ఆ మార్పుకు పరమానందపడిపోయారు. బహుళ తరగతి బోధన అయినా భయంలేని వాతావరణం, పిల్లలకు స్వేచ్ఛగా మాట్లాడేస్థితి తన క్లాస్ రూంలో ఏర్పరిచింది. అయితే పిల్లలు నేర్చుకొనే అవకాశాలు సరిపడినన్ని ఇవ్వాలంటే సరిపడినంత మంది టీచర్లు, వనరులు ఉండాలంటుంది జ్యోతి టీచరు.

### 2. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బసార్‌పూర్, రాజస్థాన్

89మంది విద్యార్థులు. 2001లో ఈ స్కూలు కేవలం ఒక విద్యార్థితో ప్రారంభమైంది. 2007వరకు స్కూలు బిల్డింగ్ లేకపోతే హెడ్మాస్టరే తన వంతు ఖర్చుతో అద్దె భవనంలో స్కూలు నడిపాడు. ఆ హెడ్మాస్టరే ప్రస్తుతం కొనసాగుతున్నాడు. స్కూలు స్మశానం ఎదురుగా వుందని పిల్లల్ని పంపేవారు కాదు. గ్రామంలో ఎవరైనా చనిపోయిన రోజు స్కూలు హాజరు గణనీయంగా పడిపోయేది. టీచర్లు, తల్లిదండ్రులను కలిసి ఒప్పించడం ద్వారా క్రమేపీ హాజరు పెరిగింది. 2008–09లో 23మంది, 2015–16లో 82మంది, నేడు 89మంది పిల్లలతో స్కూలు వుంది.

నలుగురు టీచర్లు. ఒక బిఇడి, ముగ్గురు ఎస్‌టిసి. వీళ్ళు స్కూలుకు చేరుకోడానికి గంటా నలభైఐదు నిమిషాలు పడుతుంది. రెగ్యులర్‌గా వస్తారు. ప్రతినెలా చివరన బోధనాభ్యసన ఫలితాల గురించి చర్చిస్తారు. పాఠ్యప్రణాళిక, బోధనోపకరణాలు, కృత్యాల గురించి మాట్లాడుకొంటారు. చెట్లు పెంచుతారు. ప్రతి పిల్లవాడికి ఒక చెట్టు బాధ్యత.

ఇక్కడ కంజార్ కులస్థులు అధికం. సారాయి అమ్మకం, వ్యభిచార గృహాలు నడపడం వీరి ప్రధాన వృత్తి. అడపాదడపా వ్యవసాయ కూలీలుగా పోతారు. పిల్లల హాజరు తక్కువగా వుండేది. వాళ్ళ జీవితంలో చదువుకు అంత ప్రాధాన్యత లేదు. అందువల్ల 8వ తరగతికి చేరేసరికి అందరూ డ్రాప్‌అవుట్ అయ్యేవారు. ఆ గ్రామంలో ఒక విద్యార్థి 10వ తరగతి పాసైనాడు. ఆ పిల్లవాడ్ని ఆదర్శంగా చూపుతూ టీచర్లు, పిల్లల్ని బడికి రాబట్టడం చేశారు. మొదట్లో గ్రామస్థులు టీచర్ల తప్పులు వెతికేవారు. తరవాత తరవాత టీచర్లను అర్థం చేసుకొన్నారు. ఇప్పుడు "ఈ టీచర్లను వేరే స్కూలుకు మార్చితే ఊరుకోం" అంటారు.

## ముగింపు :

స్వంత డబ్బుతో వాటంటీర్లను నియమించుకొని ప్రమాణాల పెంపుకు కృషి చేసే టీచర్లూ, రెమిడియల్ క్లాసులు తీసుకొనే వారూ, పిల్లలకు అదనంగా స్నాక్స్ అందించేవారూ, ఫర్నిచరు, లైబ్రరీ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసేవారూ, ల్యాప్‌టాప్‌లతో బోధన చేసే వారూ, ప్రభుత్వ స్కూళ్లలో కనిపిస్తారు. ఈ విషయాలు బయటకు కనిపించవు, విన్పించవు. ఒకవేళ వినిపించినా దుష్ప్రచార హోరులో కొట్టుకు పోతున్నాయి. సారాంశంగా క్రింది అంశాలు రిపోర్టు చెప్పింది.

- ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు అనేక వ్యవస్థీకృత వైఫల్యాల మధ్య, వ్యక్తిగత ఇబ్బందులు అధిగమించి నిబద్ధతతో పనిచేస్తున్నారు.
- బోధనేతర పనులు బోధనా సమయాన్ని ఆటంకపరుస్తున్నాయి.
- సరిపడినంతమంది టీచర్లు లేకపోవడం వల్ల ప్రమాణాలు తగ్గిపోతున్నాయి.
- 20% గైర్హాజరు అనేది పాలసీ నిర్ణయాలకోసం అల్లిన కట్టుకథ.

టీచర్లలో జవాబుదారితనం ఉంది. బాధ్యత ఎవరికిలేదు? టీచర్లకా? ప్రభుత్వానికా??

# ఉద్యోగుల ఆదాయపు పన్ను 2017-18



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

ఆదాయపు పన్ను చట్టం-1961 సెక్షన్ 192 ప్రకారం ప్రతి ఉద్యోగి తన వేతన ఆదాయం, ఇతర ఆదాయాలు కలిపి మొత్తం ఆదాయంపై ప్రతి సంవత్సరం నిబంధనలమేరకు పన్ను చెల్లించాలి. 2017-18 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి (01.04.2017 నుండి 31.03.2018 వరకు గల ఆదాయము) ఉద్యోగులు చెల్లింపు చేయవలసిన అదాయపుపన్ను లెక్కింపు విధానము పరిశీలిద్దాము.

**I. వేతనాదాయంగా పరిగణించే అంశాలు:**

1. మూలవేతనము, డి.ఎ., హెచ్.ఆర్.ఎ., సి.సి.ఏ, ప్రోత్సాహిక ఇంక్రిమెంట్లు, ఐ.ఆర్. 2 వేతనబకాయిలు, వేతన అడ్వాన్స్, 3. పెన్షన్, 4.సరెండర్ లీవు, 5.బోనస్, 6.నూతన పెన్షన్ పథకంలో ప్రభుత్వ వాటా. 7. 15 వేలు మించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్

**II. వేతనాదాయంగా పరిగణించబడని అంశములు:**

1. గ్రాట్యూటీ, 2.కమ్యూటెడ్ పెన్షన్, 3.యల్.టి.సి., 4.పి.యఫ్ నుండి చెల్లింపులు, 5.టూర్/ట్రాన్స్‌ఫర్ టి.ఎ., డి.ఎ., 6. రిటైరైన తదుపరి సంపాదిత, అర్థజీతపు సెలవు నగదు, 7 కన్వేయన్స్ అలవెన్సు, 8. 15 వేలలోపు మెడికల్ రీయింబర్స్‌మెంట్, 9. ఎడ్యుకేషన్ అలవెన్స్.

**III. మినహాయింపు/ తగ్గింపు లభించే అంశాలు:**

**1.హెచ్.ఆర్.ఎ.:** సెక్షన్ 10 (13ఎ):1. వాస్తవంగా పొందిన హెచ్.ఆర్.ఎ.(బి) వేతనంలో 10 శాతం కంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె అనగా చెల్లించిన అద్దె - (మూలవేతనం + డిఎ) × 10% (సి) వేతనంలో 40 శాతం (మెట్రో నగరాలైతే 50%) ఈ మూడింటిలో తక్కువైన మొత్తం, ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**గమనిక:** 1. స్వంత ఇంటిలో నివసిస్తుంటే హెచ్ఆర్ఎ మినహాయింపు వర్తించదు. హెచ్ఆర్ఎ నెలకు రూ.3000/-ల పైన ఉంటే రశీదు జతపరచాలి. 2. వాస్తవంగా చెల్లించిన ఇంటి అద్దె సంవత్సరానికి లక్ష రూపాయలకు మించితే రశీదులో ఇంటి యజమాని పాన్ నెంబరు తప్పనిసరిగా పేర్కొనాలి. పాన్ నెంబర్ లేనిచో యజమాని ఇంటిచిరునామా పూర్తిగా వ్రాయాలి.

**2. వృత్తి పన్ను:** (సెక్షన్ 16): ఉద్యోగి ఆ సంవత్సరంలో పన్నుగా చెల్లించిన మొత్తం ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**3. ఎ) గృహ నిర్మాణ అప్పు: (సెక్షన్ 24బి):** గృహ నిర్మాణమునకు అప్పు తీసుకొని స్వంతంగా నివాసమున్నచో లేదా మరమ్మత్తుల కొరకు చెల్లించిన వడ్డీ రూ.30,000/-లు వరకు మినహాయింపు కలదు. 01.04.1999 తర్వాతలోను తీసుకొని, లోను తీసుకున్న మూడు సంవత్సరముల లోపు గృహ నిర్మాణం/ కొనుగోలు చేసి వుంటే 2,00,000/-ల వరకు మినహాయింపు పొందవచ్చును.

**బి) సెక్షన్ 80ఇఇ:** క్రింది షరతులతో 24'బి'కి అదనంగా మరొక రూ. 50,000/-లు. ఇంటి నిర్మాణ అప్పుపై వడ్డీని రాయితీగా పొందవచ్చు. (1) ఇంటి నిర్మాణం అప్పు 2017-18లో మంజూరు చేసి వుండాలి. (2) అప్పు 35 లక్షలలోపు ఉండాలి. (3) ఇంటి విలువ 50 లక్షలపైన ఉండాలి. (4) ఉద్యోగి పేరుతో మరో గృహం ఉండ రాదు.

**4. సెక్షన్ 80 సి క్రింద తగ్గింపులు:** 1. ఎల్ఐసి, జిఐఎస్,పిఎఫ్, ఎస్ఎస్‌పి, యూలిప్స్, అనుమతించిన మ్యూచువల్ ఫండ్ యూనిట్స్ పెన్షన్ ఫండ్, పిపియఫ్, పిఎల్ఐ కు చెల్లించిన ప్రీమియం/చందా. 2. గృహ నిర్మాణమునకు తీసుకున్న అప్పు తీర్చుటకు చెల్లించిన అసలు. 3. ఇద్దరు పిల్లలకు చెల్లించిన ట్యూషన్ ఫీజు, 4.పోస్టాఫీసు లేదా షెడ్యూల్ బ్యాంకులో కనీసం 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ చేసిన టర్మ్‌డిపాజిట్లు, 5. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం 2004. 6. సుకన్య సంవృద్ధి అక్కౌంట్.

**5. సెక్షన్ 80 సిసిసి:** ఎల్ఐసి / కేంద్ర ప్రభుత్వం గురించిన పెన్షన్ స్కీమ్‌కు చెల్లించిన కంట్రిబ్యూషన్.

**6. సెక్షన్ 80 సిసిడి (I):** నూతన పెన్షన్ స్కీమ్‌కి (కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్) వేతనంలో చెల్లించిన 10 శాతం కంట్రిబ్యూషన్.

**గమనిక:** పైన తెలిపిన 4,5,6లకు చెందిన 80 సి, 80 సిసిసి, 80 సిసిడి(1) సెక్షన్‌ల క్రింద కలిపి మొత్తం 1.5 లక్ష గరిష్ట పరిమితి వరకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది.

**80 సిసిడి (1బి):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కి చెల్లించిన మొత్తం గరిష్టంగా మరొక రూ.50,000/-లను అదనంగా మినహాయింపు పొందవచ్చు. ఇది సేవింగ్స్ మాత్రం రూ.1,50,000/-లకు అదనం. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు చెల్లించిన మొత్తం 80 సిసిడి(1) & (1బి) లలో విభజించి చూపుకోవచ్చు.

**7. సెక్షన్ 80 సిసిజి:** వార్షిక ఆదాయం 12 లక్షలలోపు ఉన్న వారు రాజీవ్ గాంధీ ఈక్విటీ స్కీమ్ క్రింద గరిష్టంగా రూ.50,000/- వరకు పొదుపు చేసి గరిష్టంగా రూ.25,000/- వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు.

**8. విరాళములు: (సెక్షన్ 80జి):** ముఖ్యమంత్రి/ ప్రధానమంత్రి సహాయనిధికి చెల్లించే మొత్తం 100% కు, అనుమతించిన మత/స్వచ్ఛంద సంస్థలకు / రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలలో 50 శాతం వరకు ఆదాయం నుండి మినహాయింపు లభిస్తుంది.

**9. వైద్యఖర్చులు: (సెక్షన్ 80 డిడిబి):** ఉద్యోగి స్వంత/ఆధారితుల తీవ్ర రోగాల చికిత్సకై చేసిన వాస్తవ ఖర్చులో రూ.40,000/-ల వరకు (60 సం॥ దాటిన వారికి 60,000/-లు, 80 సం॥లు దాటిన వారికి 80,000/-లు) మినహాయింపు కలదు. ఈ మినహాయింపు కొరకు 10(ఐ) ఫారంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పి.జి., డిగ్రీ కలిగిన న్యూరాలజీస్టు, ఆంకాలజిస్టు, హెమటోల జిస్ట్, యూరాలజిస్టు, ఇమ్యూనోలోజిస్టు, నెఫ్రాలజిస్టు లేదా స్పెషలిస్టు డాక్టర్ ధృవపత్రము జతచేయాలి.

**గమనిక:** పైన తెలిపిన 8వ అంశములలో 80 జి సెక్షన్‌లో 50% మినహాయింపు వర్తించే విరాళముల మినహాయింపు, 9వ అంశములో (సెక్షన్ 8డిడిబి) మినహాయింపులు డిడిఓలు చేయరాదని ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ సర్కులర్ ఇవ్వటం జరిగింది. జులై నెలలో ఐటి డిపార్ట్‌మెంట్‌కు దాఖలు చేసే రిటర్న్‌లో పై అంశములను చూపి మినహాయింపు కోరితే దాని తాలూకు చెల్లించి పన్ను రీఫండ్ చేయబడుతుంది.

**10. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం: (సెక్షన్ 80 డి):** ఉద్యోగి, భార్య/భర్త, పిల్లలకై చెల్లించిన ప్రీమియం రూ.25,000/-, తల్లిదండ్రులకై చెల్లించిన ప్రీమియం 25,000/- ల వరకు(సీనియర్ సిటిజన్స్ అయితే 30,000ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**11. వికలాంగ ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు:** (సెక్షన్ 80 యు) వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి 40 % వైకల్యం గల వారికి రూ. 75వేలు, 80% కన్న ఎక్కువ వైకల్యము కలవారికి రూ.1,25,000/-లు వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**12. వికలాంగులైన ఆధారితుల ఖర్చు:** (సెక్షన్ 80 డిడి): మానసిక/ శారీరక/ వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ పోషణకై చేసిన ఖర్చులను

రూ.75,000/- ల వరకు మినహాయింపు లభిస్తుంది. తీవ్ర వైకల్యమైతే, 1,25,000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**13. విద్యారుణం:** (సెక్షన్-80ఇ) ఉద్యోగి, భార్య/భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసుకున్న అప్పుపై చెల్లించిన వడ్డీని ఆదాయంలో నుండి 7 సం॥ల వరకు లేదా అప్పు తీరే వరకు ఏది ముందైతే అప్పటి వరకు మినహాయింపు వర్తిస్తుంది.

IV. **పన్ను రేట్లు:** పైన తెలిపిన III అంశములోని 1 నుండి 13 అంశము వరకు మినహాయింపులన్నిటిని మొత్తం ఆదాయం నుండి తీసివేసిన తర్వాత మిగిలిన మొత్తం (పన్ను విధించిన దగిన ఆదాయం) నకు కింద తెలిపిన విధంగా పన్ను లెక్కించాలి.

| వ సం | పన్ను విధించదగిన ఆదాయం | పన్ను (60 సం॥ల లోపు స్త్రీ పురుషులందరికీ |
|---|---|---|
| 1. | 2.5 లక్షల వరకు | లేదు |
| 2. | 2.5లక్షల నుండి 5లక్షల వరకు | 2.5 లక్షలు దాటిన ఆదాయం పైన 5% |
| 3. | 5లక్షల నుండి 10లక్షల వరకు | 12,500 + 5 లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 4. | 10 లక్షల పైన | 1,12,500+10 లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**పన్ను రిబేటు:** పన్ను విధించదగిన ఆదాయం 3.5 లక్షలలోపు ఉన్నట్ల యితే పై పట్టిక ప్రకారం లెక్కించిన పన్నులో గరిష్టంగా 2.5 వేల వరకు రిబేటు ఇస్తారు (సెక్షన్ 87ఎ)

**విద్యాసెన్సు:** రిబేటు పోను మిగిలిన పన్ను పై 3% విద్యా సెన్సు విధించబడుతుంది.

**గమనిక:** 60 సం॥ వయస్సు దాటిన వారికి 3 లక్షల వరకు 80 సం॥ వయస్సు దాటిన వారికి 5 లక్షల వరకు పన్నులేదు.

V. **పన్ను చెల్లించవలసిన విధానం:** డ్రాయింగ్ అధికారుల రాబోవు సం॥ కాలానికి ముందుగానే చెల్లించవలసిన పన్నును అంచనా వేసి, ప్రతినెలా జీతపు బిల్లులో మినహాయించాలి. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఆ క్వార్టర్‌కు చెల్లించిన పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో ఫారం 24Q సమర్పించాలి. మార్చి, ఏప్రిల్, మే మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జులై 31లోపు జూన్, జూలై, ఆగష్టు మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును అక్టోబరు 31లోపు, సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ నెలల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జనవరి 31లోపు డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మాసముల జీతపు బిల్లులో మినహాయించిన పన్నును మే 15 లోపు 24Q ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇది పూర్తిగా డ్రాయింగ్ అధికారుల భాధ్యత. ఫారాలు పంపటానికి టిన్ ఫెసిలిటీ సెంటర్లను ఉపయోగించు కోవచ్చు.

VI. **సమర్పించవలసిన ఫారాలు:** డ్రాయింగ్ అధికారులు ప్రతి క్వార్టర్‌కు 24Qను సమర్పించాలి. ప్రతి ఉద్యోగి ఫారం - 16ను ఫిబ్రవరి నెల జీతాల బిల్లుతోపాటు ట్రెజరీ అధికారులకు సమర్పించాలి.

5 లక్షల పైన ఆదాయం కలవారు జూలై 31లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్నుశాఖకు రిటర్ను సమర్పించాలి. 5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు కూడా రిఫండ్ రావాల్సిన పన్ను ఉన్నచో ఈ ఫారం సమర్పిస్తే అదనంగా చెల్లించిన పన్నురిఫండ్ చేస్తారు.

**గమనిక:** 1. ప్రతి ఉద్యోగి పాన్ నెం., ప్రతి డి.డి.ఓ టాన్ నెం. కలిగి ఉండాలి. 2. ముందు సంవత్సరాలకు సంబంధించి ఏవైనా అరియర్సు డ్రా చేసి ఉన్నచో ఫారం 10 ఇ సమర్పించి మినహాయింపు పొందవచ్చు. 3. డిడిఓలు ట్రెజరీ కార్యాలయం నుండి టిన్ తీసుకోవాలి.

**COMPUTATION OF INCOME TAX FOR THE**
**FINANCIAL YEAR 2017-2018 (MODEL SHEET)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | Name of the Employee | : | .............................. | | |
| 2. | Designation | : | .............................. | | |
| 3. | Name of the Office Address | : | .............................. | | |
| 4. | Salary Income | : | | | |
| a) | Pay | : | | Rs. | 5,25,000 |
| b) | DA | : | | Rs. | 45,250 |
| c) | HRA | : | | Rs. | 63,000 |
| d) | CCA | : | | Rs. | - |
| e) | Spl.Pay/PP | : | | Rs. | - |
| f) | Other allowances | : | | Rs. | 480 |
| | Gross Total Income: | | | Rs. | 6,33,730 |
| 5. | H.R.A. Exemption. (Least of the following) | | | | |
| i) | HRA actually received | : | 63,000 | Rs. | |
| ii) | Rent paid in excess of 10% of Salary | : | 68,350 | Rs. | |
| iii) | 40% of Salary | : | 2,28,100 | Rs. | |
| | Least of the Above 3: | | | Rs. | 63,000 |
| 6. | Total Income(4-5): | | | Rs. | 5,70,730 |
| 7. | Deductions | : | | | |
| a) | P Tax (u/s 16) | : | | Rs. | 2,400 |
| b) | Intrest Paid on Housing Loan (u/s 24-b) | : | | Rs. | - |
| c) | Medical Reiumb-ersment if any | : | | Rs. | - |
| | Total (A to C) | : | | Rs. | 2,400 |
| 8. | Net Income (6-7) | : | | Rs. | 5,68,330 |
| 9. | Deductions Under Chapter VI-A (Section 80C.80-CCC, 80CCD(i) Maximum 1.5 Lakhs) | | | | |
| a) | GPF | : | | Rs. | Nil |
| b) | A.P.G.L.I. | : | | Rs. | 13,800 |
| c) | GIS | : | | Rs. | 720 |
| d) | Housing Loan Prl. amount | : | | Rs.. | - |
| e) | Tuition Fees | : | | Rs. | 45,000 |
| f) | NSC | : | | Rs. | - |
| g) | LIC | : | | Rs. | 35,700 |
| h) | CPS 80CCD(1) | : | | Rs. | 54,700 |
| | Total (80C,80CCC, 80CCD(i) | : | 1,50,000 | Rs. | 1,50,000 |
| 10. | Total Income (8-9) | : | | Rs. | 4,18,330 |
| | Deductions Under Chapter VI-A | | | | |
| 1) | Medical Insurance(80-D) | : | | Rs. | - |
| 2) | Handicapped Dependent (80 DD) | : | | Rs. | - |
| 3) | Medical Treatment (80 DDB) | : | | Rs. | - |
| 4) | Int. Paid on Edn. Loan (80E) | : | | Rs. | 24,000 |
| 5) | Donations C.M. Relief Fund (80G) | : | | Rs. | 3,028 |
| 11. | CPS 80CCD(1B) | : | | Rs. | 2,245 |
| 12. | Aggregate of deductible above(10 to 11) | : | | Rs. | 29,273 |
| 13. | Net Taxable Income(10-12) | : | | Rs. | 3,89,057 |
| | Rounded to | : | | Rs. | 3,89,060 |
| 14. | Tax Payable on total Income | : | | Rs. | 6,953 |
| 15. | Rebate(Sec. 87A) | : | | Rs. | Nil |
| 16. | Net Tax | : | | Rs. | 6,953 |
| 17. | Add. Surcharge | : | | Rs. | - |
| 18. | Education Cess(3%) | : | | Rs. | 209 |
| 19. | Tax Payable (14+15+16) | : | | Rs. | 7,162 |
| 20. | Less: Already paid Tax | : | | Rs. | - |
| 21. | Tax Payable/Refundable | : | | Rs. | 7,162 |

*Sign of the Employer* *Sing of the Employee*



# ప్రతిభ జ్ఞానం నైపుణ్యం

## Intelligence - Knowledge - Skill

ఏది ప్రతిభ? ఏది జ్ఞానం? ఏది నైపుణ్యం? ప్రతిభ పుట్టుకతో వచ్చేది. జ్ఞానం అనుభవంతో, తర్కంతో, అర్థం చేసుకొని సంపాదించు కొనేది. నైపుణ్యం అవసరం కోసం అభ్యాసంతో (సాధనచేసి) నేర్చుకొనేది.

మాట్లాడేటప్పుడు చాలామంది ఈ మూడింటిని కలిపి సమానార్థాలు గా (పర్యాయపదాలుగా) వాడుతూ ఉంటారు. చెప్పేవారికి స్పష్టత ఉండదు. వినేవారికి అర్థంగాదు.

ముఖ్యంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారికీ, పిల్లల గురించి చదువుల గురించి మాట్లాడేవారికీ ఈ మూడు పదాల గురించిన అవగాహన అవసరం.



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

**ప్రతిభ (Intelligence):**

ప్రతిభ పుట్టుకతోనే వస్తుంది. ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకొంటూ, ఆటంకాలను అధిగమిస్తూ, పరిసరాలను తనకనుగుణంగా మార్చుకొంటూ, లేదా పరిసరాలకను గుణంగా తాను సర్దుబాటు చేసుకొంటూ జీవించేశక్తి సామర్థ్యాలే ప్రతిభ (Intelligence). ఈ ప్రతిభ ఉప యోగించుకొని విషయాజ్ఞానాన్ని సంపాదిస్తారు. ఈ ప్రతిభతోనే ఏదో ఒక విద్యలో నైపుణ్యం సంపాదిస్తారు.

ప్రతిభ నేర్చుకొనేదికాదు. కాని ప్రతిభను ఉప యోగించుకోవాలంటే భవిష్యత్తులో సంపాదించుకోవలసిన జ్ఞానానికి నైపుణ్యాలకు అవసరమైన ప్రాథమిక జ్ఞానం సమకూర్చు కోవాలి. ఇది తమ చేతులతో తాము చేసి చూసి స్వంత అనుభవాలతో సంపాదించుకోవల్సిన జ్ఞానం. ప్రధానంగా ఈ జ్ఞానం 7 సంవత్సరాల లోపు సమకూర్చుకోవాలి. ఎలా అనేది సమస్యగాదు. ప్రతి కదలికనుండి నేర్చు కొంటారు. వారిని స్వేచ్ఛగా వదిలేయగలగాలి. చదవడం రాయడం సమస్యేకాదు. 6,7 సంవత్సరాలలో నేర్చుకొన్న చదవంతా 8వ సంవత్సరంలో 3 నెలల్లో నేర్చుకోగలరు. మనం ఎంత తొందరగా చెప్పడానికి పూనుకొంటే అంత ఆలస్యమవడమే గాక పసితనంలో స్వయంగా సమకూర్చుకోవలసిన ప్రాథమిక జ్ఞానం అందకుండా పోతుంది. దీనివల్ల భవిష్యత్తులో క్లిష్టమైన విషయాలు అర్థం చేసుకోవడంలో విఫలమవుతారు.

ఆ పసితనంలో ప్రాథమిక జ్ఞానం తమకై తాము సమకూర్చుకొనే ఏర్పాటు ప్రకృతేచేసింది. దానికి విరుద్ధంగా LKG, UKGలు అంటూ మూడేళ్ళనుండే చదువు చెప్పడానికి అక్షరాలు నేర్పడానికి ప్రయత్నిస్తే పిల్లలు చాలా నష్టపోతారు. అక్కడకూడా చేతులతో చేసి చూసి నేర్చుకొనే క్రీడలవంటి కార్యక్రమాలే ఉండాలి. బెదిరింపులు బలవంతాలు, తాము చెప్పిందే చేయాలని టీచర్లుగాని, తల్లిదండ్రులుగాని ప్రయత్నిస్తే ప్రతిఘటించడం నేర్చుకొంటారు.

ఆ పసితనంలో స్వయంగా సంపాదించుకొనే ప్రాథమిక విషయాలకు సంబంధించిన జ్ఞానం కత్తికి సానబెట్టడం వంటిది. అది ప్రతిభను ఉపయోగించుకొనే శక్తి సామర్థ్యాలను సమకూర్చు కోవడం. ఇప్పుడు పిల్లలు జ్ఞానం సంపాదించడానికి లేదా ఒక విద్య నేర్చుకొడానికీ అర్హత సంపాదించినవారవుతారు.

ఈ ప్రాథమిక జ్ఞానం అంటే ఏమిటి? రుచులు, రంగులు వివిధ రకాల శబ్దాలు, వివిధ రకాల అకరాలు, పెద్ద చిన్న ఇది గుండ్రంగా వుంది, ఇది మెత్తగా ఉంది, ఇది బరువుగా వుంది, ఇది తేలికగా వుంది మొదలైన అనేక విషయాలు.

**జ్ఞానం (Knowledge) :**

ఒక విషయం గురించి లోతైన సత్యం ఏదో అది జ్ఞానం – ఒక్క మొక్క గురించి దాని పుట్టుక పెరుగుదల గురించి తెలిసిఉంటే అదొక జ్ఞానం, మన శరీరం గురించి తెలిసివుంటటే అదొక జ్ఞానం. ఈ జ్ఞానం మూడు రకాలుగా సంపాదించడం జరుగుతుంది. (1) అనుభవ జ్ఞానం (2) తార్కిక జ్ఞానం (3) శృతజ్ఞానం.

**1. అనుభవ జ్ఞానం :**

స్వయంగా చేసి చూసి అనుభవంతో తెలుసుకొన్న విషయాలు. లేదా అనుకోకుండా ఎదురైన సంఘటనల ద్వారా సంపాదించిన జ్ఞానం. కొన్ని విషయాలలో తప్పనిసరిగా అనుభవజ్ఞానమే ఉండాలి. కన్ను, ముక్కు, చెవి, చర్మం, నాలుకల ద్వారా తెలుసుకోవలసిన రంగులు, వాసనలు శబ్దాలు, స్పర్శలు వంటివి అనుభవంతోనే అర్థం అవుతాయి. ఒకసారి అనుభవంలోకి వచ్చి ఉంటేనే భవిష్యత్తులో ఇతరులు చెప్పే విషయాలు అర్థం చేసుకొంటారు. అలాగే ఇతరులతో వ్యవహరించేటప్పుడు పరిసరాలలో జీవించేటప్పుడు ఎదురయ్యే సంఘటనలు – చర్యకు ప్రతి చర్యలుగా అనుభవంలోకి వస్తాయి. వాటనన్నిటిని మెదడు జ్ఞానంగా నమోదు చేసుకొంటుంది. భవిష్యత్తుకు కావలసిన పాఠాలుగా తీసుకొంటుంది. కొన్నిసార్లు తప్పుడు జ్ఞానం నమోదుగావచ్చు. ఉదా॥ ఒక బిడ్డ ఏడ్చి గగ్గోలు పెట్టి తన పంతం (కోరిక) నెరవేర్చు కుంటూ ఉంటే – భవిష్యత్తులో తన కోర్కెలు తీర్చుకోడానికి ఏమోషనల్ బ్లాక్‌మెయిల్ చేయడం సరైన మార్గంగా ఎంచుకొం టుంది. పసితనంనుండి పరీక్షలలో చూసి రాయడం అలవాటు చేస్తే స్వయంగా ప్రయత్నించనీయకుండా దొంగలించడం సరైన మార్గంగా ఎంచుకొంటుంది. పసితనంలో సరైన అనుభవాలను

పిల్లలకు అందేటట్లుగా చూడాలి. అనుభవ జ్ఞానమే తార్కిక జ్ఞానానికి పునాది. ఎంతచెప్పినా కొన్ని సొంత అనుభవంనుండి నేర్చుకొంటారు. నిప్పు కాలుతుందని దాని జోలికి పోవద్దని ఎంత చెప్పినా ఈ ప్రపంచంలో నిప్పు ముట్టుకోకుండా ఉన్న మనిషి ఒక్కరూ కూడా ఉండరు. ప్రతి ఒక్కరు నిప్పును ముట్టుకొని కాలితే ఎలా ఉంటుందో స్వయంగా తెలుసుకొనే ఉంటారు. తర్కంతోనో ఇతరుల అనుభవంతోనో అర్థం చేసుకోలేరు.

**2. తార్కిక జ్ఞానం :**

ప్రపంచంలో అన్నీ స్వంత అనుభవాలతో నేర్చుకోవడం సాధ్యం గాదు. భూమి గుండ్రంగా ఉందనే విషయం తర్కంతోనూ కొన్ని ఉదాహరణల ద్వారా తెలుసుకోవలసిందే. అలాగే ఈ విశ్వం పుట్టుక గురించి, మానవ ఆవిర్భావం గురించి జీవపరిణామం సిద్ధాంతాన్ని తర్కంతో రుజులువలతో అర్థం చేసుకోవలసిందే. అయితే తర్కంతో జ్ఞానం సంపాదించడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు ఉప యోగించుకోవడానికి భాషా జ్ఞానం ప్రధానం. ప్రతిదాన్ని సందేహించడం, ప్రశ్నించడం, అలోచించడం, చర్చించడం, ఓపిగ్గా వినడం, ఖండించడం, వాదించడం – చివరకు అంగీకరించడం వంటివి అవసరం. అహం, అతి విశ్వాసం, నమ్మకాలతో తన అభిప్రాయాన్ని పట్టుకొని వేళ్ళాడడం పనికిరావు.

బాల్యంలో ఈ తర్కం పిల్లల్లో చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రతిదీ ప్రశ్నిస్తూ ఉంటారు. తర్కబద్ధంగా ఓపిగ్గా వివరిస్తే పిల్లలు అనేక విషయాలు సులభంగా నేర్చుకొంటారు. మనం అలా నేర్పించడానికి ప్రయత్నించకుండా నోర్మూసుకోమంటాం – చెప్పింది చెయ్య మంటాం – ప్రశ్నిస్తే అధిక ప్రసంగి అంటాం. రెడీమేడీగా తయారైన ప్రశ్నలు జవాబులు అందిస్తాం. వాళ్ల స్వంత ప్రతిభతో అర్థం చేసుకొనే శక్తి సామర్థ్యాలు అణగారిపోతాయి. గంగిరెద్దుల్లా, అసమర్థుల్లా బానిసల్లా బలహీన మనస్తత్వంగలవారీగా చెప్పింది విని చేసే మనుషులుగా తయారవుతారు. భవిష్యత్తులో వీరు అధికారులుగా పదవిలో ఉంటే ఒక్క నిర్ణయంకూడా చేయకుండా అసమర్థులుగా సమాజానికి భారంగా తయారవుతారు.

పాఠశాలల్లో , కాలేజీల్లో, వృత్తి విద్యా కళాశాలల్లో తర్కంతో సంపాదించవలసిన జ్ఞానాన్ని తర్కం లేకుండానే ప్రశ్న లేకుండానే వట్టిశృత జ్ఞానాన్ని మాత్రమే పొందుతున్నారు. అది ఎందుకూ పనికిరాకుండా మూఢ నమ్మకంగా మారిపోతున్నది. మనుషులు అజ్ఞానాలుగా మిగిలి పోతున్నారు. మతాలకు నమ్మకస్తులుగా, దేవుళ్ళకు భక్తులుగా, రాజకీయ పార్టీలకు స్వాములకు అనుచరులుగా, వ్యాపారస్తులకు వినియోగదారులుగా, రాజకీయ నాయకులకు ఓటర్లుగా మాత్రమే పరిగణింపబడుతున్నారు. వారు కేవలం గుంపుగా మాత్రమే చూడబడుతున్నారు. మనుషులుగాకాదు.

**3. శృతజ్ఞానం :**

వినడం ద్వారా, చదవడం ద్వారా సంపాదించుకొన్న జ్ఞానం – గురువు చెప్పాడు – విన్నాం, గురువు మీద నమ్మకం ఉంది చెప్పింది నిజమై ఉంటుంది. ఎదురు ప్రశ్నించకుండా నమ్మేయడం. పుస్తకంలో ఉంది – మా టీచర్ చెప్పింది – నిజమే అయి ఉంటుందని నమ్మేయడం. అది నిజమైనప్పటికీ ప్రశ్నించకుండా చర్చించకుండా నమ్మితే అది కేవలం మూఢ నమ్మకం లాంటిదే. ఈనాడు సైన్సును కూడా పిల్లలు మూఢ నమ్మకాలుగానే నమ్ముతున్నారు. ప్రశ్నించ కుండా రుజువులు ఏమీ చూడకుండా అర్థం చేసుకోకుండా నేర్చుకొంటున్నారు. కేవలం కంఠస్తం చేస్తూ అదే జ్ఞానంగా భావిస్తున్నారు. దీనివల్ల ఎంత చదువుకొన్నా గొప్ప పదవుల్లో ఉన్నా అజ్ఞానులుగానే ఉన్నారు. అజ్ఞానాన్నే నమ్ముతూ అజ్ఞానాన్ని ప్రచారంచేస్తూ ఉన్నారు. కారణం ప్రశ్నించే అలవాటులేకపోవడం, తర్కించే అలవాటు లేకపోవడం.

మెదడు తర్కంద్వారానే సరైన జ్ఞానాన్ని స్వీకరిస్తుంది. మెదడు తర్కబద్ధంగా మాత్రమే ఆలోచిస్తుంది. తర్క విరుద్ధమైన పద్ధతులద్వారా చదువులు కొనసాగుతున్నాయి గనుకనే చదువు కష్టంగా మారిపోయింది. జ్ఞానం బరువుగా తయారవుతుంది. పసితనంలో పిల్లలకు అనుభవాలు కావాలి. పెరుగుతూ తర్కించడం నేర్చుకోవాలి. ఈ అనుభవ తార్కిక జ్ఞానాల అధారంగా భవిష్యత్తులో మనుషులు విజ్ఞానులుగా రూపుదిద్దుకోవాలి. అప్పుడు మాత్రమే మానవ సమాజం శాంతి భద్రతలతో ఆనందంగా ఉంటుంది.

**నైపుణ్యం (Skill) :**

ఏదైనా ఒక పనిలో నేర్పు సంపాదిస్తే అది నైపుణ్యం. విద్యలన్నీ నైపుణ్యాలే – బుట్టలు అల్లడం – కుండలు చేయడం వ్యవసాయం, ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్యలన్నీ నైపుణ్యాలే.

ఈ విద్యలకు సంబంధించి మరింత లోతైన జ్ఞానం కల్గి, గొప్ప మెళకువులు సంపాదిస్తే వారిని అందులో నిష్ణాతులుగా, మాస్టర్లుగా పరిగణిస్తారు. ఈ నైపుణ్యం సాధారణ, అసాధారణ రెండు రకాలుగా ఉంటుంది. ఈ అసాధారణ ప్రతిభవంతులే అత్యుత్తమ ఆట గాళ్లుగా, గొప్ప శాస్త్రవేత్తలుగా, కళాకారులుగా పేరు సంపాదిస్తారు.

అసాధారణ నైపుణ్యం సంపాదించడానికి వాళ్ళు తమ ప్రతిభను పసి తనంనుండి ఉపయోగించుకోవడం ముఖ్యమైన కారణం. నిరంతరం దానిమీదే మనసు లగ్నంచేయడం, అదే జీవితంగా జీవించడం వారి నైజం.

ఇలాంటి పిల్లల్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చదువులంటూ వెనక్కిలాగి నిరుత్సాహపరచకుండా ప్రోత్సహించాలి.



## ఉద్యమనేత సుకోమల్‌సేన్ మృతిపట్ల యుటియఫ్ సంతాపం

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మాజీ ప్రధాన కార్యదర్శి, సిఐటియు మాజీ ఉపాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సుకోమల్‌సేన్ మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. సుకోమల్‌సేన్ 2017 నవంబర్ 22న కోల్‌కతాలో మరణించారు. ట్రేడ్ యూనియన్ ఉద్య మంలో కీలకభూమిక పోషించిన వ్యక్తి సుకోమల్‌సేన్. దేశ వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై ఆయన గళం వినిపించారు. కార్మిక, ఉద్యోగ సమస్యలు, దేశంలోని సమకాలీన సమస్యలను ప్రతిబింబిస్తూ ఆయన రచనలు చేశారు. కార్మికోద్యమానికి ఆయన మృతి తీరని లోటు. మరణాంతరం తన భౌతికకాయాన్ని వైద్యకళాశాలలకు దానం చేసిన మహనీయుడు సుకోమల్‌సేన్. ఆయనకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నివాళులర్పిస్తోంది.

# నివేదికలు - చర్చలు



పి.బాబురెడ్డి, కార్యదర్శి నివేదిక
కె.సంజీవరెడ్డి, ఆర్థిక నివేదిక
ఎన్.కుమార్‌రాజా, ఐక్యఉపాధ్యాయ
కె.సత్తిరాజు, ఆడిట్ నివేదిక
ఎన్.తాండవకృష్ణ, ప్రచురణలు
కె.ఎస్.ఎస్.ప్రసాద్, నిబంధనావళి
సిహెచ్.రవీంద్ర, శ్రీకాకుళం
రెడ్డి మోహనరావు, శ్రీకాకుళం
కె.శేషగిరి, విజయనగరం
కె.శ్రీనివాసరావు, విజయనగరం
కె.కె.జాజులు, విశాఖపట్నం
టి.కామేశ్వరరావు, తూర్పుగోదావరి
డి.వి.రాఘవులు, తూర్పుగోదావరి
బి.గోపీమూర్తి, పశ్చిమగోదావరి
పి.జయకర్, పశ్చిమగోదావరి
కె.ఎ.ఉమామహేశ్వరరావు, కృష్ణా
ఎస్.పి.మనోహర్‌కుమార్, కృష్ణా
ఎం.హనుమంతరావు, గుంటూరు
కె.నాగమల్లేశ్వరరావు, గుంటూరు
పి.రమణారెడ్డి, ప్రకాశం
ఎస్.రవి, ప్రకాశం
ఎం.మస్తానయ్య, నెల్లూరు
ఎస్.నవకోటేశ్వరరావు, నెల్లూరు
జి.వి.రమణ, చిత్తూరు
కె.ముత్యాలరెడ్డి, చిత్తూరు
ఎస్.వి.సుబ్బరాజు, కడప
జె.యల్లప్ప, కడప
ఎం.సుధాకర్, కర్నూలు
ఎం.సుధాకర్, అనంతపురం
ఎస్.వి.రమణయ్య, అనంతపురం
బి.ధనలక్ష్మి, శ్రీకాకుళం
ఎన్.బోసుబాబు, ప్రధానకార్యదర్శి ఏపిఎంఎస్‌టిఎఫ్
ఎం.విజయగౌరి, తూర్పుగోదావరి
ఎం.లెనీనా, ప్రకాశం


15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలు


శ్రీకుమార్


ప్రొ॥ కె.నాగేశ్వర్


పి.అశోక్‌బాబు




జి.హృదయరాజు


నాగటి నారాయణ


కారా మాస్టారు


వి.బాలసుబ్రహ్మణ్యం


ఎం.బి.రాజేష్, ఎంపి (కేరళ)


యండపల్లి శ్రీనివాసులురెడ్డి


బొడ్డు నాగేశ్వరరావు




రాము సూర్యారావు




# FRDI బిల్లు రూపంలో భారత బ్యాంకింగ్ వ్యవస్థకు పొంచి ఉన్న పెను ప్రమాదం

మొన్న పెద్దనోట్ల రద్దు, నిన్న వస్తు సేవల పన్ను (జిఎస్‌టి), నేడు ఎఫ్ఆర్‌డిఐ. భారత ప్రజలను కలవరపెడుతున్న అంశాలు. భారత ఆర్థిక వ్యవస్థలో ప్రవేశపెడుతున్న భారీ ఆర్థిక సంస్కరణలు.

**ఏమిటీ ఎఫ్ఆర్‌డిఐ ?**

ఏ కారణం వల్లనైనా ఒక బ్యాంకు / ఇన్సూరెన్స్ కంపెనీ / ఆర్థిక సంస్థ దివాలాతీసినట్లైతే ఆ బ్యాంకులో ఉన్న డిపాజిటర్ల డబ్బును ఉపయోగించుకొని గట్టెక్కే అవకాశం కల్పించడం. ఇంకొంచెం వివరంగా చూస్తే "ఆర్థిక సమస్యలతో సంక్లిష్ట పరిస్థితుల ను ఎదుర్కొంటున్న బ్యాంకులు రుణాలు తీర్చలేని స్థితిలో దివాలా తీయకుండా ఉండడానికి డిపాజిటర్ల నగదును ఉపయో గించుకు నేందుకు వీలుకల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వ అధికారులతో కూడిన ఒక రిజల్యూషన్ కార్పొరేషన్ నెలకొల్పాలని" ఈ బిల్లు ప్రతిపాది స్తున్నది.



కె. నాగమల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

**ఫైనాన్షియర్ రిజల్యూషన్ కార్పొరేషన్‌లో ఎవరుంటారు?**

ఇందులో మొత్తం 13మంది సభ్యులుంటారు. వీరిలో నలుగురు మాత్రమే బ్యాంకుల నుండి ఉంటారు. మిగిలిన తొమ్మిదిమందిని ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది. వీరందరూ పెట్టుబడిదారుల ప్రయోజనాలకే పెద్దపీటవేసే వారు అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సంబంధించిన "పెన్షన్ ప్రైవేటీకరణ"లో భాగంగా తేబడిన పిఎఫ్ఆర్‌డిఏ చట్టం. దానిలో నుండి వచ్చిన 'సిపిఎస్'ను 'ఎన్ఎస్‌డిఎల్'కు అప్పచెబితే వాళ్ళు ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా కంపెనీలలో షేర్లు కొనుగోలు చేసే పరిస్థితి మనకు తెలుసు. అత్త సొమ్ము అల్లుడుదానం చేసే పరిస్థితి.

**రిజల్యూషన్ కార్పొరేషన్ ఏం చేస్తుంది?**

ముందుగా ఆ బ్యాంకులో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను 'బెయిల్ ఇన్' చేస్తారు. అంటే ఆ డిపాజిట్‌ను వాడుకోవడానికి వీలుగా ఖాతా దారులకు 'బాండ్'ల పేరుతో కాగితాలు ఇస్తారు. అవి ఎప్పటికి తిరిగి చెల్లింపబడతాయనే దానికి గ్యారెంటీ లేదు. సేవింగ్స్ డిపాజిట్‌లను ఫిక్స్‌డ్‌గా, దానిని ఈక్విటీ షేర్స్‌కు మార్పుచేస్తూ బాండ్లు ఇస్తారు.

**'బెయిల్ ఇన్'**

డిపాజిటర్ల డబ్బు నుండే బ్యాంకు నష్టాలను భర్తీ చేయడం.

**బెయిల్ అవుట్ (ఉద్దీపన)**

ప్రభుత్వ బ్యాంకులకు వాటి యజమాని అయిన కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్ ద్వారా బెయిల్ అవుట్‌ను అందజేసేది. బెయిల్ అవుట్ ఆలోచనకు బదులు బెయిల్ ఇన్ ప్రవేశ పెట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం.

**పొంచి ఉన్న ప్రమాదం :**

డిపాజిట్ సొమ్మును భద్రత కోసం బ్యాంకులో దాచిపెడితే, అతని నుండి ఎటువంటి అనుమతి పొందకుండానే ఆ మొత్తాన్ని 'బెయిల్ ఇన్' చేయవచ్చు. అంటే 'కంచే చేను మేసినట్లు, బ్యాంకులే ఖాతా దారుల సొమ్మును మేసేయడం' అన్న మాట. ఇది ఎవరో చేసిన పాపానికి డిపాజిటర్ బాధ్యత వహించడం.

**ఈ బ్యాంకింగ్ సంస్కరణలు ఎందుకు?**

2008లో అమెరికాలో వచ్చిన సంక్షోభానికి కొన్ని వందల బ్యాంకులు మూతపడ్డాయి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన 'లేమాన్ బ్రదర్స్', ఏఐజి లాంటివి కొన్ని. వాటిని ఆదుకోవడానికి అమెరికా ప్రభుత్వం బెయిల్ అవుట్ (ఉద్దీపన)ను ప్రవేశపెట్టింది. అమెరికా ప్రభుత్వ బడ్జెట్‌లో నుండి కేటాయించింది. ఈ పరిస్థితి నుండి ఎలా బయటపడాలనే ఆలోచనలోనుంచే 'బెయిల్ఇన్' పుట్టుకొచ్చింది. జి–20 దేశాల ప్రతిపాదనగా ఇది ముందుకొచ్చింది. జి–20 దేశాలన్నీ దీన్ని అమలు చేసేవిధంగా చట్టాలు చేసే పనిలో ఉన్నాయి. అమెరికా గత సంవత్సరమే బెయిల్ఇన్ ప్రవేశపెట్టింది. ఇందులో డిపాజిటర్ల డబ్బును అప్పనంగా వాడుకోవడం తప్ప, అటు ఖాతా దారునికిగానీ, బ్యాంకుకుగానీ ఒరిగే ప్రయోజనమేమీ లేదని అనుభవాలు తెలియజేస్తున్నాయి.

2011లో డెన్మార్క్‌లో, 2013లో సైప్రస్, గ్రీస్‌లో 'బెయిల్ఇన్' అమలు చేశారు. దీనివలన బ్యాంకుల ఋణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ శక్తులు బాగు పడ్డాయితప్ప బ్యాంకు కాదు. డిపాజిట్ దారుడూ కాదు.

ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం (క్రోనీ కేపిటలిజం) ప్రతిరంగం లోనూ ప్రవేశపెట్టబడింది. ఇక మిగిలింది ఫైనాన్స్ రంగమే. ఒక్క భారత దేశంలోనే అన్ని బ్యాంకుల్లో కలిపి దాదాపు 1 కోటి 14లక్షల కోట్ల రూపాయలు డిపాజిట్లు ఉన్నాయి. గద్దలకళ్ళు వీటిమీద పడ్డాయి.

# తిరుపతి ఉప విద్యాశాఖాధికారి (డివైఇఓ)గా జూనియర్ హెచ్ఎం నియామకాన్ని రద్దు చేయాలి



తిరుపతి ఉప విద్యాశాఖాధికారి పోస్టును జూనియర్ ప్రధానోపాధ్యాయునికి అదనపు బాధ్యతలు ఇవ్వడాన్ని యుటియఫ్ తీవ్రంగా ఖండిస్తూ తిరుపతి ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద డిసెంబర్ 5న నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

దాదాపు 192మంది సీనియార్టీ కలిగిన ప్రధానోపాధ్యాయులుండగా ఇతర డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయుని తిరుపతి డివైఇఓగా నియమించడం సీనియర్ల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి తెలిపారు. పైరవీలతో డివైఇఓ పోస్టును పొందడం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమేనని, ఉన్నతధికారులు సైతం ఉదాసీనతతో వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ఠ దాష్టీకం అని జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ పేర్కొన్నారు. ఈ విధానాన్ని నిలువరించి ఉత్తర్వులు రద్దుచేసి సీనియర్లను డివైఇఓగా నియమించాలని, విద్యా వ్యవస్థ విలువలు కాపాడాలని జిల్లా సహాధ్యక్షులు డి.నిర్మల తెలిపారు.

ఉన్నతాధికారులు స్పందించి రద్దుచేయని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, రాష్ట్ర శాఖ సహకారంతో మరింత పోరాటానికి పిలుపునిస్తామని జిల్లా కార్యదర్శి దండు రామ చంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి.రఘు పతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులురాలు పి.ఉదయలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.పద్మజ, ఎం.నాగభూషణం, నాయకులు బండి మధుసూదన్‌రెడ్డి, బిర్లా నాయుడు, మోహన్, రెడ్డెప్పరెడ్డి, నాగరాజులు, మురంధరి, యశోధా, లీలావతి, ప్రమీల, విజయలక్ష్మి, క్రిష్ణప్రియ, హరినాథ్, మునిరామయ్య, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యుటియఫ్ చేసిన పోరాట కార్యక్రమానికి స్పందిస్తూ ప్రస్తుత నియామకాన్ని రద్దుచేసి, సీనియర్ ప్రధానోపాధ్యాయునికి ఉప విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.**

## ఎఫ్ఆర్‌డిఐ బిల్లు రూపంలో భారత బ్యాంకింగ్ వ్యవస్థకు పొంచి వున్న ప్రమాదం

వీటి మీద చట్టబద్ధంగా పెత్తనం కోసమే ఎఫ్ఆర్‌డిఐ. ప్రభుత్వం తన అనుయాయులైనే కార్పొరేట్లకు పువ్వుల్లో పెట్టి ఈ డిపాజిట్లను అప్పగించడం కోసమే ఈ ఎఫ్ఆర్‌డిఐ. భూములు, గనులు, నదులు, సముద్రాలు, పెన్షన్ నిధులు మొత్తం మింగేశారు. ఇప్పుడు డిపాజిట్ల వంతువచ్చింది.

**ఆందోళన కలిగిస్తున్న NPA:**

NPA (Non performing Assets) 'నిరర్ధక ఆస్తులు' ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 8 లక్షల కోట్ల వరకు మొండి బకాయిలు ఉన్నాయి. ఇందులో 30% పెద్ద పెద్ద కార్పొరేట్లుగా ఉన్న 12మందివే. ఉదా: కింగ్‌ఫిషర్ యజమాని 'విజయ్‌మాల్యా' అందున నిరర్ధక ఆస్తులు 9వేల కోట్లను రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వం రాజముద్ర వేసింది. ప్రజల భయం ఖచ్చితంగా ఇక్కడే ఉంది. ఏదో ఒక పరిశ్రమ, వ్యాపారం పేరుతో బ్యాంకుల నుండి తీసుకున్న ఋణాలను ఈ కార్పొరేట్లు దివాలా పేరుతో ఎగ్గొట్టి, బెయిల్ఇన్ పేరుతో ప్రజల డిపాజిట్లను కూడా ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అంటే ఇదే. ఈ డిపాజిట్లన్నీ పేద, మధ్య తరగతి ప్రజలవే ఒక్క పెద్ద పెట్టుబడి దారుడుకూడా బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేయలేదు.

**అసలు ఎఫ్ఆర్‌డిఐ చట్టం భారత దేశానికి అవసరమా?**

వాస్తవానికి భారతదేశంలో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగం అత్యధిక భాగం ప్రభుత్వరంగంలోనే ఉన్నది. చాలా కొద్దిశాతం మాత్రమే ప్రైవేటు రంగంలో ఉంది. అది కూడా ఆర్థిక సంస్కరణలు అమలులోకి తేబడిన 1991 తరువాత వచ్చింది. ఇక్కడ దివాలా తీయడం అంటే ప్రభుత్వం దివాలా తీయడమే. ఎందుకంటే ఆర్‌బిఐ, ఎస్‌బిఐ అన్నీ ప్రభుత్వ వ్యవస్థలే. అందువల్లే 2008లో అమెరికా సంక్షోభపు దెబ్బకి ప్రపంచంలో పెద్దపెద్ద దేశాలు కూడా దివాలా తీసినా భారత దేశం నిలబడి ఉంది. దానికి ప్రధాన కారణం ప్రభుత్వరంగపు పునాదులే. మన దేశంలో చిన్న చిన్న బ్యాంకులుగా ఉన్న కృషి బ్యాంక్, చార్మినార్ బ్యాంక్, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు కో–ఆపరేట్ బ్యాంకులు లాంటివి దివాలా తీసినాయి తప్ప ప్రభుత్వ బ్యాంకులు కాదు. కానీ అమెరికా, యూరప్ లాంటి చోట్ల మన దేశానికి పూర్తి వ్యతిరేకంగా ప్రైవేటురంగ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఎక్కువ. పులినిచూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా దిగుమతి చేసుకున్న ఆర్థిక విధానాలు అనుసరిస్తున్న పర్యవసానంగానే ఎఫ్ఆర్‌డిఐ, పిఎఫ్ఆర్‌డిఏ లాంటి చట్టాలు.

**లోతుగా అధ్యయనం చేయాలి :**

మిగిలిన అంశాలను అర్థం చేసుకున్నట్లుగా ఆర్థికపరమైన అంశాలను అర్థం చేసుకోవడంగానీ, దానిపట్ల ఆసక్తి చూపడం గానీ ఉపాధ్యాయుల్లో, మధ్యతరగతిలో పెద్దగా లేదు. ఈ బలహీనత ప్రభుత్వానికి పెద్ద బలంగా మారింది. ఆర్థికపరమైన అంశాలను స్పష్టంగా అర్థం చేసుకోవాలంటే అంతర్జాతీయ పరిణామాల దగ్గర మొదలు పెట్టాలి. వాటిని ఒక దానికొకటి లింక్ చేసుకుంటేనే స్పష్టత వస్తుంది. ఎఫ్ఆర్‌డిఐ పూర్వాపరాలను లోతుగా అధ్యయనం చేసి దానిని నిలువరించడానికి జరిగే పోరాటాలలో భాగస్వాములైతేనే ఉపయోగకరం.

# CPS ఉద్యమంలో మరో మలుపు

# పెన్షన్ సాధన సమితి ఆవిర్భావం




ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది 2017 డిసెంబర్ 16.

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు కలిసి ఒకే ఐక్యవేదికగా ఏర్పడి సిపిఎస్ విధానం రద్దు అయ్యేవరకు పోరాటం చేయాలని నిర్ణయం తీసుకోవడం, అందుకోసం “పెన్షన్ సాధన సమితి” ఏర్పాటు చేయడం ఐక్యఉద్యమాల చరిత్రలో మరో సాహసోపేతమైన నిర్ణయం.

2017 డిసెంబర్ 16వ తేదీన విజయవాడలోని శేషసాయి కళ్యాణమండపంలో 100కుపైగా రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు పాల్గొన్న అపూర్వ సందర్భమిది.

ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌తోపాటు కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ఇరు రాష్ట్రాల నుండి ఆయా సంఘాల నాయకులు పాల్గొని సిపిఎస్ రద్దు అయ్యేవరకు పోరాటాన్ని నడుపుతామని ప్రకటించడం స్ఫూర్తిదాయకం.

ఏపిజెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీకుమార్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం కార్పొరేట్‌లకు ఆదాయాన్ని అందించే పథకం అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం ఆనాటి కాంగ్రెస్ ఆధ్వర్యంలో యుపిఏ-2, ప్రతిపక్షం బిజెపి (ఎన్‌డిఏ) సహకారంతో పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టాన్ని తెచ్చారని దీనిపై దేశవ్యాపితంగా ఉద్య మించాల్సిన అవసరం ఉందన్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం సిపిఎస్ రద్దుకోసం కమిటీ వేసిందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమాఖ్య జాతీయ నాయకులు వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్ ఆర్థిక పరమైన అంశమేకాదు, సామాజిక అంశంగా చూడాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం చేశారన్నారు. గ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్ తాత్కాలిక ఉపశమనాలు మాత్రమే. సిపిఎస్ పూర్తిగా రద్దు కావడమే లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఏపిజెఏసి సెక్రటరీ జనరల్, యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ సాధన సమితి ఏర్పాటు శుభపరిణామని వామ పక్షాలు మినహా అన్ని పార్టీలు సిపిఎస్ విధానం అమలు చేశాయన్నారు. ఆ రాజకీయ పార్టీలే సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


తమిళనాడు ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసన్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం తన వాటాను ఎన్ఎస్‌డిఎల్‌కు చెల్లించడం లేదన్నారు. తమిళనాడులో కూడ ఐక్యవేదికగా ఏర్పడి పోరాటాలు చేశారన్నారు. ఇటీవల సమ్మె కూడ జరిగిందన్నారు.

కర్నాటక రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి జయకుమార్ మాట్లాడుతూ కర్నాటకలో 2 లక్షలమందిపైగా సిపిఎస్ ఉద్యోగులు న్నారని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తు న్నారన్నారు. అయితే దేశవ్యాపితంగా చేస్తేకాని సమస్య పరిష్కారం కాదన్నారు.

తెలంగాణ ఎన్‌జిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం ఐక్యఉద్యమం ఏర్పాటుచేసినందుకు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు అభినందనలు తెలుపుతూ తామూ తెలంగాణలో ఇటువంటి ప్రయత్నం చేస్తామని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం ఫ్యాప్టో చేపట్టిన ఉద్యమంతో అన్ని రాజకీయ పార్టీల అజెండాలో సిపిఎస్ సమస్య చేరిందన్నారు. అసెంబ్లీలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు సిపిఎస్ రద్దుపై మాట్లాడా రన్నారు. రాజకీయపార్టీలు మద్దతుగా ప్రకటన చేయడంకాదు, చట్టసభల్లో చర్చకు తేవాలని అసెంబ్లీ, పార్లమెంట్‌లో వారి సభ్యులే తీర్మానాలు చేయాలన్నారు. పెన్షన్ సాధన సమితిని ఇంకా విస్తృత పరచాలి. కార్మిక సంఘాలు, టిటిడి, విద్యుత్ శాఖ లాంటి వారిని కలుపు కోవాలని అన్నారు.

# ఉద్యమ కేంద్రంగా యుటియఫ్ భవన్




యుటియఫ్ జిల్లా భవనం యుటియఫ్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి స్ఫూర్తిగా ఉద్యమ కేంద్రంగా నిలవాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. శ్రీకాకుళంలో నవంబర్ 19న జిల్లా యుటియఫ్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. సభకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ జిల్లా ఉద్యమానికి చిరునామాలా, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ వేదికగా జిల్లా కార్యాలయం పనిచేస్తుందన్నారు. సమావేశమందిరాన్ని మాజీ శాసన మండల సభ్యులు ఎంవిఎస్ శర్మ, కార్యాలయాన్ని గొంటి గిరిధర్ ప్రారంభించారు. తొలుత యుటియఫ్ పతాకాన్ని రెడ్డి మోహనరావు, ఎన్‌టిఎఫ్ఐ పతాకాన్ని గొంటి గిరిధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జెఏసి జిల్లా చైర్మన్ హనుమంతు సాయిరాం, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్, మామిడి గోవిందరావు, బొడ్డే పల్లి మోహనరావు, పేడాడా దాలినాయుడు, బి.గోవిందరావు (హెచ్ఎం), పోతల దుర్గారావు (ఎస్.సి.ఎస్.టి.యు.ఎఫ్) చిరంజీవి, బి.ధనుంజయరెడ్డి, పి.కూర్మ రావు, ప్రధాన ఆదినారాయణ, జానికిరామయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు కె.కామేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు బిమ్మిడి శ్రీరామమూర్తి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, జి.రామలక్ష్మి, జిల్లా కార్యదర్శులు ఎస్.జగదీశ్వరి, ఎ.భాస్కరరావు, పి.ధర్మారావు, బి.చిట్టిబాబు, ఎస్.వెంకటరావు, కె.వైకుంఠరావు, డి.ప్రకాశరావు, ఎల్.బాబురావు, బి.విజయకుమారి, ఆర్.సుశీల, కె.గౌరినాయుడు, ఎస్.మహేష్, హెచ్.అన్నాజీరావు, కె.చంద్రారావు, కె.వి.శ్రీరామ మూర్తి, వై.ఉమాశంకర్, జి.కోదండరావు, జి.చంద్రశేఖర్ నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.శ్రీనివాసరావు, పి.మురళి, టి.వైకుంఠరావు, జి.సురేష్, బి.ధనలక్ష్మి, చిన్నబాబు, అన్ని మండల, పట్టణశాఖల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు 600మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభకు అధ్యక్షతన వహించిన ఏపిజెఏసి చైర్మన్ పి.అశోక్‌బాబు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యమం ఒక దశకు చేరుకుందని, పోరాటానికి ఇదే సరైన సమయం అని అన్ని సంఘాలు కలిసి ఉద్యమించడం శుభపరిణామమని అన్నారు. మన లక్ష్యంకోసం ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పోరాడితే విజయం సాధిస్తామన్నారు. ఇది రాజకీయ అంశాలతో ముడిపడి ఉన్నందున అత్యంత ఐక్యతతో విశాల ఐక్యవేదిక ద్వారా పోరాటాలు చేయాలన్నారు.

ఈ సదస్సులో జి.హృదయరాజు (ఏపిటిఎఫ్ అధ్యక్షులు), పి.పాండురగవరప్రసాద్ (ఏపిటిఎఫ్-257 ప్రధానకార్యదర్శి), జోసెఫ్ సుధీర్‌బాబు (ఎస్‌టియు ప్రధానకార్యదర్శి), ఏపిఎన్‌జిఓల రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు యుగంధర్‌దాస్, ఏపి ఎక్సైజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు నరసింహులు, టిఎన్‌జిఓ ఉమెన్ వింగ్ చైర్మన్ రేబల్, టిఎన్‌జిఓ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజేశ్వర్ తదితరులు ప్రసంగించారు.

పెన్షన్ సాధన సమితి పక్షాన ఐ.వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టిన దశలవారీ పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సదస్సు పిలుపునిచ్చింది.

- జనవరి 9వ తేదీన పాత తాలూకా కేంద్రాలలో ధర్నాలు
- ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు
- ఫిబ్రవరిలో ప్రతి జిల్లాలోని శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, మేధావులు, కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు.
- ఛలో అసెంబ్లీ : అసెంబ్లీ సమావేశాలు జరిగే సందర్భంలో (తేదీ త్వరలో ప్రకటిస్తారు.)

### డివైఇఓలుగా సీనియర్లనే నియమించాలి

ఖాళీగా ఉన్న విద్యాశాఖాధికారుల పోస్టుల్లో ఎఫ్ఏసిలను నియమించేటప్పుడు సీనియార్టీ ప్రకారం అర్హత గలవారిని నియమించాలని 19.12.2017 తేదీన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి పాఠశాల విద్య కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. తిరుపతి డివైఇఓగా 152మంది కంటే జూనియర్‌ని నియమించడం అక్రమం కావున రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం చేయడమైనది. రూల్స్‌కి విరుద్ధంగా నియమించిన తిరుపతి డివైఇఓ ఉత్తర్వులు రద్దు చేశారు. డివైఇఓ సీనియార్టీ లిస్టులు సక్రమంగా తయారుచేసి పంపాలని ఆర్‌జెడి / డిఇఓల ఆదేశాలు వెళ్ళాయి.

### మున్సిపల్ పాఠశాలల విద్యార్థులను చైల్డ్‌ఇన్‌ఫోలో నమోదు

మున్సిపల్ పాఠశాలల్లోని తెలుగు మీడియం విద్యార్థులను చైల్డ్ ఇన్‌ఫోలో నమోదుకు అవకాశం కల్పించాలని కమీషనర్ గారికి 19.12.2017తేదీన ప్రాతినిధ్యం చేయగా అందుకు అంగీకరించారు. వెంటనే సమస్య పరిష్కరించబడింది.

### అన్‌రికగ్నైజ్డ్ ఆసుపత్రుల బిల్లులు మంజూరు చేయాలి

ఆంధ్రప్రదేశ్‌తోపాటు, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపులేని ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న ఉపాధ్యాయుల రీయింబర్స్‌మెంట్ బిల్లులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ పరిశీలించడంలో తీవ్ర ఆలస్యం అవుతోంది. సుమారు 200పైగా అలాంటి బిల్స్ ప్రభుత్వం వద్ద గత రెండు సంవత్సరాలపైగా పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే పరిశీలించి బిల్లులు మంజూరు చేయాలని ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

బిల్లుల మంజూరుపై సమగ్ర రిపోర్టు తయారుచేయాలని డెప్యూటీ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### 2017 వేసవిలో శిక్షణా తరగతుల్లో పాల్గొన్నవారికి ఇఎల్ ఇవ్వాలి

సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో 2017 వేసవి సెలవుల్లో జరిగిన శిక్షణా తరగతుల కాలానికి ఆర్జిత సెలవులు మంజూరు చేయుటకు తగిన ఆదేశాలు ఇవ్వాలని తేది. 03.01.2018న ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. తగిన ఆదేశాలు ఇచ్చేందుకు అంగీకరించారు.

### ఎయిడెడ్ టీచర్లకు జీతాలు చెల్లించాలి

రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ టీచర్ల వివరాలు హెచ్ఆర్ఎంఎస్‌లో నమోదు చేయడం ఆలస్యం అవుతున్నందున పాత పద్ధతిలో జీతాలు ఇచ్చేందుకు అనుమతించాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎం. రవిచంద్ర, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ మోహన్‌రావు గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. ఆర్థిక శాఖ కార్యదర్శి అందుకు అంగీకరించి డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్‌కి తగిన ఆదేశాలు ఇచ్చి సమస్య పరిష్కరించారు.

### శ్రీకాకుళం జిల్లాలో హిందీ పండితులకు జీతాలు ఇవ్వాలి



పి.బాబురెడ్డి
UTF రాష్ట్ర ప్రధానకార్యదర్శి

కోర్టు ఆదేశాలతో ఉద్యోగాల్లో చేరిన 2002 డిఎస్‌సి హిందీ పండితులకు నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉన్నవి. వారికి వెంటనే జీతాలు చెల్లించాలని కమీషనర్ గారికి 03.01.2018న ప్రాతినిధ్యం చేయగా ట్రెజరీ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి

మున్సిపల్ ఉపాధ్యాయుల సమగ్ర సీనియార్టీ లిస్టులు తయారుచేసి వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని మున్సిపల్ ముఖ్య కార్యదర్శికి 29.12.2017న ప్రాతినిధ్యం చేయడమైనది. సీనియార్టీ లిస్టులపై క్లారిఫికే షన్స్ ఇచ్చి, ప్రమోషన్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆర్‌డిల అడిగిన క్లారిఫికేషన్‌కు వివరణ ఇవ్వాలని విద్యాశాఖకు ఫైల్స్ పంపడమైనది.

గుడివాడ, నంద్యాల మున్సిపాలిటీలలో అప్‌గ్రేడ్ కాకుండా మిగిలిన పండిట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని కోరడమైనది. మున్సిపాలిటీల నుండి ప్రతిపాదనలు తీసుకుని పరిష్కారం చేస్తామని తెలిపారు.

### 2008 డిఎస్‌సి ఉపాధ్యాయుల పిఆర్‌సి సవరణ చేయాలి

2008 డిఎస్‌సి (హామీ పత్రాల టీచర్లు) ఉపాధ్యాయులకు వేతన స్థిరీకరణలో జరిగిన వ్యత్యాసాన్ని తొలగించి పిఆర్‌సి రివైజ్ చేయాలని, కోర్టులు కూడ అందుకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చాయని వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని 20.12.2017న విద్యాశాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి, కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. అందుకు తగిన ప్రతిపాదనలు ఆర్థికశాఖకు పంపుతామని హామీ ఇచ్చారు.

### డిఎస్‌సి నియామకాలు విద్యాశాఖే చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్‌సి నిర్వహణ విద్యాశాఖ ద్వారానే జరగాలని విద్యాశాఖమంత్రికి ప్రాతినిధ్యం చేయడమైనది. ఏపిపిఎస్‌సి ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలు తీవ్ర ఆలస్యం అవుతున్న ఋజువులు ఉన్నాయి. ఉపాధ్యాయ పోస్టులు సకాలంలో భర్తీ చేయడం, పాఠశాలల అవసరం కాబట్టి ఏపిపిఎస్‌సికి ఇవ్వరాదని కోరడమైనది. ప్రభుత్వం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుటుందని మంత్రి హామీ ఇచ్చారు.

### మోడల్ స్కూల్సును ప్రభుత్వమే నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ నిర్వహణ బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం విరమించుకున్న నేపథ్యంలో వాటి నిర్వహణా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులవలె 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలని, అందుకు తగిన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని విద్యాశాఖ కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. ప్రతిపాదనలు ఆర్థికశాఖకు పంపుతామని కమీషనర్ గారు తెలిపారు.

## ఇహెచ్ఎస్ కమిటీ సమావేశం

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్ఎస్) మేనేజిమెంట్ కమిటీ సమావేశం 28.12.2017 గురువారం గుంటూరు ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ఎన్‌టిఆర్ వైద్య సేవ సిఇఓ ఎ.రవిశంకర్ అధ్యక్షతన మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులతో జరిగింది.

ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్యాలయానికి వచ్చిన మెడికల్ బిల్లులు అన్నీ మంజూరు చేశామని, ప్రస్తుతం ఏవీ తమ కార్యాలయంలో పెండింగ్‌లో లేవని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన బిల్లులు వారం రోజుల్లో క్లియర్ చేస్తున్నామని, జిల్లాలో 50వేలలోపు బిల్లులుకూడ ఎన్‌టిఆర్ వైద్యసేవకు అప్పగిస్తే త్వరగా క్లియర్ చేస్తామని సిఇఓ రవిశంకర్ తెలియజేశారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల నుంచి వచ్చిన వాటికి ప్రీ ఆథరైజేషన్ వెంటనే ఇస్తున్నామని, వైద్యం నిరాకరించిన ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటున్నామని సిఇఓ చెప్పారు. క్రానిక్ వ్యాధులకు ఔట్‌పేషెంట్ విభాగంలో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు చూసే విధంగా ఆదేశాలు ఇస్తామని అన్నారు. కార్డియాలజీకి సంబంధించి ముఖ్యమైన నాలుగు కంపెనీలకు చెందిన స్టెంట్‌లను పేషెంట్ విజ్ఞప్తి మేరకు ఉపయోగించేలా అనుమతి ఇస్తామని చెప్పారు. జనవరి 2018 నుండి మెడికల్ రీయింబర్స్‌మెంట్ నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు.

బెంగుళూరు వైదేహి ఆసుపత్రి ఇహెచ్ఎస్ పథకంలోకి వచ్చిందని, సిఎంసి వెల్లూరు ఆసుపత్రితో చర్చలు జరుగుతున్నాయని, చెన్నై, బెంగుళూరులో మరికొన్ని ఆసుపత్రులు ఇహెచ్ఎస్ పథకంలోకి తీసుకురావడానికి చర్చలు జరుగుతున్నాయని, వన్‌టైమ్ హెల్త్‌చెకప్‌కు మరియు ఎయిడెడ్, గురుకుల, మోడల్, గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు హెల్త్‌కార్డ్సు ఇచ్చుటకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు, లివర్, కిడ్నీ మార్పిడికి సంబంధించి వచ్చిన కేసులకు ఎన్ని లక్షలు అయిన ఖర్చుచేసి వైద్యం అందించినట్లు సిఇఓ తెలిపారు.

మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎయిడెడ్, గురుకుల, మోడల్ స్కూల్స్, ప్రభుత్వరంగ సంస్థల సిబ్బందికి మరియు డిప్యూటేషన్‌పై ఉన్నవారికి వెంటనే హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ఆసుపత్రులు హెల్త్‌కార్డ్సుపై వైద్యం చేయకపోవటం వల్లనే మెడికల్ రీయింబర్స్ మెంట్ కేసులు వస్తున్నాయని కావున అలాంటి ఆసుపత్రులు హెల్త్‌కార్డులపై ఎందుకు వైద్యం అందించటం లేదో విచారణ చేయాలన్నారు. క్రానిక్ వ్యాధులకు వైద్యంతో పాటు ఉచిత మందులు సరఫరా చేయాలని, నెట్‌వర్క్ ఆసుపత్రులలో కూడ ఓపి సౌకర్యం అందించాలని, మాస్టర్ హెల్త్‌చెకప్‌ను వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. సరిహద్దు రాష్ట్రాల ఆసుపత్రులను ఇహెచ్ఎస్ పరిధిలోకి తీసుకుని రావాలని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో విలీనమైన ఏజెన్సీ ముంపు మండలం ఏటపాక ఉపాధ్యాయులకు సాఫ్ట్‌వేర్ సరిచేసి హెల్త్‌కార్డులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

పి.అశోక్‌బాబు మాట్లాడుతూ ఇహెచ్ఎస్ పథకం సాఫ్ట్‌వేర్‌లో ప్రొసీజర్స్‌ను తొలగించాలని, ప్రొసీజర్స్‌తో నిమిత్తం లేకుండా వైద్యం అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులుబొప్పరాజు వెంకటేశ్వర్లు, జి.సుధీర్‌బాబు, జి.హృదయరాజు, ఎం.కమలాకర్‌రావు, కె.శ్రీనివాసరాజు, ఫణి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలలో ఆమోదించిన తీర్మానాలు

(15వ పేజీ తరువాయి)

**12) ఎస్‌సి, ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్ల సర్వీసు కాలాన్ని ఆటోమేటిక్ అడ్వాన్సు మెంటు స్కీమ్‌కు పరిగణించాలి :**

తగినంతమంది అర్హత కలిగిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు లేనందున వారిని అన్‌ట్రైన్డ్ టీచర్లుగా ఎంపికచేసి ప్రభుత్వమే శిక్షణ ఇప్పించింది. అయితే అప్రెంటీస్ టీచర్లుగా ఎంపికైన అన్‌ట్రైన్డ్ టీచర్లకు కూడా 2 నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కాని వారి అన్‌ట్రైన్డ్ సర్వీసు కాలాన్ని దేనికీ పరిగణనలోకి తీసుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్‌సి, ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్ల సర్వీసు కాలాన్ని ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీము, పెన్షన్, సీనియార్టీలకు పరిణించేలా ఉత్తర్వులు జారీ చేయాలి.

**13) తూర్పుగోదావరి జిల్లా విలీన మండలాల్లో స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలి:**

రాష్ట్ర విభజన తర్వాత ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేస్తూ ప్రకటించింది. దాని ప్రకారం చింతూరు, విఆర్ పురం, కూనవరం, నెల్లిపాక మండలా లను తూర్పుగోదావరిలో చేర్చారు. అయితే ఇక్కడ పనిచేస్తున్న తెలంగాణా ప్రాంతపు ఉపాధ్యాయులు వారి స్వస్థలాలకు స్వయం ప్రకటితంగా వెళ్ళిపోవడంతో ప్రత్యామ్నాయంగా టీచర్లను డెప్యూట్ చేశారు. స్పెషల్ డిఎస్‌సి నిర్వహించడం ద్వారా అక్కడి ఖాళీలు భర్తీ చేయాలి. గిరిజన అభ్యర్థులకు అవకాశం కల్పించడంతోబాటు మైదానప్రాంత టీచర్ల ఇబ్బందులు కూడా తొలగింపజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి.

**14) మహిళా టీచర్లు, బాలికలు, విద్య సమస్యలపై :**

రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాలి. అన్ని మరుగుదొడ్లకు రన్నింగు వాటర్ సౌకర్యం కల్పించాలి. శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలలో, రిసోర్సు భవనాలలో, ఎన్నికల నిర్వహణ సందర్భంలో టాయ్‌లెట్సు సౌకర్యాలు కల్పించాలి. టాయ్‌లెట్సు నిర్వహణకై శాశ్వత యంత్రాంగాన్ని నియమించాలి.

ఉన్నత పాఠశాలలన్నింటిలో మహిళా ఉపాధ్యాయులకు విశ్రాంతిగదులు నిర్మించాలి. పాఠశాలలకు దగ్గరగా గల మద్యం షాపులన్నింటినీ మూసివేయాలి. శిశు సంరక్షణ సెలవు కేంద్ర ప్రభుత్వం అమలుచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2 సంIIలు అమలు చేయబడుతుంది.

బాలికా విద్యను బలోపేతం చేయడానికి బడ్జెట్‌లో నిధుల శాతం పెంచాలి. బాలికలను విద్యకు దూరంచేసే, డ్రాపవుట్ రేటును పెంచే డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి. మహిళా టీచర్ల అత్తమామలను డిపెండెంట్సుగా గుర్తించాలి.

జిఎస్‌టి పన్ను విధానంలో భాగంగా శానిటరీ నాప్‌కిన్స్‌పై 7% నుండి 12%నికి పెంచిన పన్నును రద్దు చేయాలి. అందరికీ ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి.

**15) విద్యారంగంలో ఉపాధ్యాయినులు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి :**

విద్యారంగంలో మహిళా ఉపాధ్యాయులు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **నేను 2012 నుండి అనంతపురంలో ఎస్‌జిటిగా పని చేస్తున్నాను. రాబోవు డిఎస్‌సిలోను ఎస్‌జిటిగా గుంటూరు జిల్లాలో ఎంపికకాబడితే నాకు వేతన రక్షణ వర్తిస్తుందా?**

**-ఎం.బాబు, అనంతపురం**

జవాబు : మీరు ఉన్నతాధికారుల అనుమతితో డిఎస్‌సి పరీక్షకు హాజరైతే మీకు వేతన రక్షణ ఉంటుంది.

ప్రశ్న : **నేను క్రాఫ్ట్ టీచరుగా పనిచేస్తున్నాను. నేను 24 సం॥ల స్కేలు పొందాలంటే ఏ అర్హతలు కలిగి యుండాలి.**

**- అంబటి మాధవి**

జవాబు : జిఓ ఎంఎస్ నం.10 విద్య; తేది.23.01.2009 ప్రకారం మీకు 24 సం॥ల స్కేలు అంటే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్కేలు అవుతుంది. అందుకొరకు డిగ్రీ బిఇడీ మరియు శాఖాపరమైన పరీక్షలు ఉత్తీర్ణులు కావలసి యుంటుంది.

ప్రశ్న : **ఎంఏ తెలుగు చేస్తే రాబోయే మున్సిపల్ ప్రమోషన్స్‌లో ఎస్ఏ (తెలుగు) ప్రమోషన్ వస్తుందా?**

**- ఎజెఎన్‌వికె గుప్తా, తణుకు**

జవాబు: జిఓ ఎంఎస్ నం.362 మున్సిపల్ తేదీ.11.10.2017 ప్రకారం ఎంఏ తెలుగు చేసినంతమాత్రన ఎస్ఏ (తెలుగు) పదోన్నతి వర్తించదు. భాషా పండితులు (తెలుగు)గా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎస్ఏ (తెలుగు)కు అర్హత ఉంటుంది.

ప్రశ్న : **నేను 31.01.2016న ఆఫీస్ సబార్డినేట్‌గా ఉద్యోగ విరమణ చేశాను. జిల్లా పరిషత్ కార్యాలయం వారు నాకు గ్రూప్ఇన్స్యూరెన్స్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కాని జిఐఎస్ లెక్కింపు విధానం మారిందని ట్రెజరీవారు అభ్యంతరం తెలిపారు. సమంజసమేనా?**

**- వి.రామరావు, మున్నంగి, గుంటూరు**

జవాబు: 01.01.2016 నుండి పదవీ విరమణ చేసినవారికి గ్రూప్ఇన్స్యూరెన్స్ లెక్కింపు జిఓ ఎంఎస్ నం.13 ఆర్థిక; తేది.24.01.2017 ప్రకారం లెక్కించవలసి యుంటుంది.

ప్రశ్న : **మా తల్లిగారు ఎస్‌జిటిగా పనిచేస్తూ మరణించారు. మా కుటుంబంలో ఎవరికీ కారుణ్యనియమకానికి అర్హత లేదు. ఎక్స్‌గ్రేషియా ఎంత చెల్లిస్తారు?**

**- బి.రమణమూర్తి, శ్రీకాకుళం**

జవాబు: జిఓ ఎంఎస్ నం.114 జిఏడి; తేది.21.08.2017 ప్రకారము రూ.8,00,000/-లు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారు.

ప్రశ్న : **నేను 2015లో వేసవి సెలవులలో ఎస్ఎస్‌సి ఓపెన్ స్కూల్ పరీక్షా విధులు నిర్వహించాను. ఆ రోజులకు సంపాదిత సెలవు జమచేసే ఉత్తర్వులు తెలుపగలరు.** **- ఆర్.మురళీకృష్ణ, ఒంగోలు**

జవాబు: ఓపెన్ స్కూల్ డైరెక్టర్‌గారి ఉత్తర్వులు ఆర్‌సి నం. 2038/డి/ఎస్ఎస్‌సి/2015; తేది.29.02.2016 ప్రకారం 2014 మరియు 2015లలో ఓపెన్ స్కూల్ విధానంలో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియేట్ పరీక్ష విధులకు హాజరైనవారికి సంపాధిత సెలవు జమ చేయవచ్చు.

ప్రశ్న : **నా భార్య గర్భిణిగా ఉన్నది. నేను పెటర్నటీ లీవు పెట్టదలచుకుంటే ఎప్పటినుండి పెట్టుకోవచ్చు.**

**-కె.శ్రీరామచంద్ర, కర్నూలు**

జవాబు: ఆర్థికశాఖ మెమో నం.20129....; తేది.21.07.2010 ప్రకారం మీ భార్య ప్రసవించడానికి 15 రోజుల ముందునుండి ప్రసవించిన తదుపరి 6 నెలల లోపు 15 రోజులు పితృత్వ సెలవు వాడుకొన వచ్చును.

ప్రశ్న : **నేను ఎస్ఏగా 2015లో 12 సం॥లు సర్వీసు పూర్తిచేసినప్పటికీ డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్‌కాలేదని 12 సం॥ల స్కేలు నిరాకరించారు. 2016లో డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్ అయ్యాను. నాకు 12 సం॥ల స్కేలు ఎప్పటినుండి మంజూరు చేస్తారు?**

**- కె.శ్రీమణి, విజయనగరం**

జవాబు: జిఓ ఎంఎస్ నం.270 జిఏడి; తేది.30.04.1984 ప్రకారం డిపార్ట్‌మెంట్ పరీక్ష వ్రాసిన మరుసటి రోజు నుండి మీకు 12 సం॥ల స్కేలు మంజూరు చేస్తారు.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయులు ప్రమోషన్ పోస్టులో చేరకపోతే రెండవసారి అతని పేరు ప్రమోషన్ జాబితాలో ఎప్పుడు చేర్చాలి?** **- బి.కొండయ్య, ఒంగోలు**

జవాబు: మెమో నం.10445...జిఏడి; తేది.01.06.2011 ప్రకారం మొదటిసారి ప్రమోషన్ పోస్టులో చేరకపోతే తదుపరి ప్యానల్ సంవత్సరంలో అతనిపేరు చేర్చాలి. నాన్ సెలక్షన్ పోస్టులు అయితే ఒక సంవత్సరం తర్వాతే అతని పేరును లిస్ట్‌లో చేర్చాలి.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# SSC మోడల్ పేపర్లు - డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

**పశ్చిమగోదావరి జిల్లా**

**ఏలూరులో**



ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లను డిసెంబర్ 23న ఏలూరు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా, విద్యార్థులందరినీ ఉత్తీర్ణులను చేయాలనే ఉద్దేశ్యంతో యుటియఫ్ ప్రతి సంవత్సరం ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లను ప్రచురిస్తోందన్నారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఈడే శివ శంకర్ పుస్తకాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.జయకర్, జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్, ఎంటిఏ రెహమాన్, హెచ్ఎంఎస్ రంగబాబు, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వి.అప్పారావు, జి.సాయి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**భీమవరంలో**




యుటియఫ్ కార్యాలయంలో డిసెంబర్ 26న యుటియఫ్ డైరీ, క్యాలెండర్, ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు భీమవరం డివైఈఓ మద్దూరి సూర్యనారాయణ మూర్తి మరియు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపిమూర్తి మాట్లాడుతూ యుటియఫ్ ముద్రిస్తున్న డైరీ ఉపాధ్యాయ ఉద్యమానికి సర్వీస్‌కు సంబంధించిన అనేక అంశాలపై వివరాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంఓ ఎంఎన్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యుటియఫ్ డైరీ ఉపయోగపడుతుం దని అన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల పక్షాన యుటియఫ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తుందని భీమవరం మండల విద్యాశాఖాధికారి బిఐఐ న్యూటన్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుందుర్రు ప్రధానోపాధ్యాయులు మరియు భీమవరం అర్బన్ డిఐ పొత్తూరి నాగ వెంకటరామకృష్ణంరాజు యుటియఫ్ పనితీరును అభినందించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్. పట్టాభిరామయ్య, ఎం.ఐ.విజయకుమార్ మరియు పిఎస్ విజయరామ రాజు, జి.సుధాకర్, కవులూరి సత్యనారాయణ, కెఎస్‌సిహెచ్ సాయి రామ్, టి.వెంకటేశ్వరరావు, డి.పుల్లారావు, జి.అబ్రహం, సిహెచ్‌వివి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తణుకులో**



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రచురించబడిన 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను తణుకు ఉపవిద్యాశాఖాధికారి జె.స్వామి రాజు డిసెంబర్ 24న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది విద్యార్థిని విద్యార్థులకు ఈ సంవత్సరం జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ఉపయుక్తంగా వుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యుడు టిజె జయకుమార్ మాట్లాఉడతూ ఇది ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని, దీనిని ప్రతి ఒక్క పాఠశాల ఉపయోగించుకొని మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.విష్ణుమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ ఐ.రాంబాబు పాఠశాలకు 75 తెలుగు, 75 ఇంగ్లీషు మీడియం పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు బి.రవిప్రసాద్, కె.మాధవి, వి.నిర్మల, రాముడు, వి.వి.రమణ, కె.రాంబాబు, శ్రీనివాస రావు, తాత రెడ్డి, డి.రామారావు, వీరన్న, జి.ఈశ్వరయ్య, ఎం.దేవ దత్తం, శ్రీనివాసరావు మరియు ఆర్.కర్నేయి, సలీమ్, ఎస్.పాప లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**కిర్లంపూడిలో**

**అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితాలు**

కిర్లంపూడిలో యుటియఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జడ్పీటీసీ సభ్యుడు కాశిబాబు, మండల విద్యాశాఖాధికారి జోసెఫ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు కాశిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. పాఠశాలల్లో విద్యను అందించడంతో విద్యను అందించ

దంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు టెస్ట్‌పేపర్లు, ఉద్యోగుల సెలవు దినాలకు సంబంధించిన సమాచార పుస్తకాలను ఈ సందర్భంగా యుటియఫ్ శాఖ అందిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సూరిశెట్టి వీరబాబు తెలిపారు. మండలశాఖ అధ్యక్షులు ఆడారి రమణ ప్రసాద్‌బాబు, పిజి గణపతి, మల్లేశ్వరరావు, భానుమతి బాబులు, సూరిబాబు, సిహెచ్ రమణ పాల్గొన్నారు.





**గుంటూరు జిల్లా**

**ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్లు విడుదల**



ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లను గుంటూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ ముద్రించిన మోడల్ పేపర్లు గత కొన్నేళ్ళుగా అందరి మన్ననలు పొందాయన్నారు. సిసిఇ విధానంలో తయారుచేసిన మోడల్ పేపర్లు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం. హనుమంతరావు, గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, కోశాధికారి ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.కళాధర్, పిఐ పాల్‌రాజ్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్‌వి జగదీష్‌కుమార్, చెన్నకేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

**యుటియఫ్ డైరీ ఆవిష్కరణ**




**మాచర్ల :** 2018 నూతన సంవత్సర యుటియఫ్ డైరీ, క్యాలెండర్‌ను మాచర్లలో ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంబంధిత విషయాలు, సర్వీసురూల్స్ మొదలగు అంశాలు బాగున్నాయని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు అందరం కలిసి కృషి చేద్దామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌విఎస్ నాగరాజు, మాచర్ల, వెల్దుర్తి అధ్యక్ష కార్యదర్శులు పల్లా రామారావు, ఏ.నాసర్‌రెడ్డి, కె.శ్రీనునాయక్, వి.కోటేశ్వరరావు, కె.కేశవరెడ్డి, బి.రమేష్ నాయుడు, విజె ఫ్రాంక్లిన్, కెవి నాగార్జున రాజు, ఎస్‌కె నసీర్, ఎం.నాగేశ్వరనాయక్, టి.గోవిందరెడ్డి, పి.పట్టాభి రామారావు, జెవికెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**యుటియఫ్ డైరీ ఆవిష్కరణ**




నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఓ శామ్యూల్ యుటియఫ్ డైరీని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి నవకోటేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన సమగ్ర సమాచారం డైరీలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మస్తానయ్య, గౌరవాధ్యక్షుడు సుబ్బారావు, కోశాధికారి శేషు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీహరి, మధుసూదనరావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**రామచంద్రాపురంలో**

**యుటియఫ్ డైరీ, క్యాలెండర్ విడుదల**



రామచంద్రాపురం ఎంఆర్‌సిలో యుటియఫ్ క్యాలెండర్‌ను మండలశాఖ అధ్యక్షులు నాగేశ్వరనాయుడు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు కరదీపికగా యుటియఫ్ డైరీ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్, యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు.

**తిరుపతిలో**

యుటియఫ్ ముద్రించిన 2018 డైరీ, క్యాలెండర్లను తిరుపతిలోని యుటియఫ్ భవన్‌లో ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, తిరుపతి అర్బన్ అధ్యక్షులు పి.మునిరామయ్య, ప్రధానకార్యదర్శి కె.మోహన్‌రావు,

బండి మధుసూదన్‌రెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, డి.యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**మదనపల్లిలో**

2018 యుటియఫ్ క్యాలెండర్‌ను మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఇఓ పాండురంగస్వామి ఆవిష్కరించారు. యుటియఫ్ కృషి ఆయన అభినందించారు. యుటియఫ్ నాయకులు రవిప్రకాష్, జి.వి.రమణ, ముత్యాలరెడ్డి, రవీంద్ర, రాధాకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కడప జిల్లా**



యుటియఫ్ ప్రచురించిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లను డిసెంబర్ 22న జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు తీసుకురావడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి ఎస్.వెంకట సుబ్బరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.డి.దేవదత్తం, జిల్లా గౌరవాధ్యక్షుడు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, వై.మస్తానయ్య, సి.వి.రమణ, పెండ్లి మర్రి, కడప, కమాలపురం నాయకులు బి.నాగేశ్వరరావు, జివిఎస్ నాగరాజు, హరినాధ్‌బాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి తోడ్పడాలి**



**నందలూరులో** ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని యుటియఫ్ మండల నాయకులు జయ చంద్రరాజు, రౌఫ్‌బాషా, సుబ్బరాయుడు, రమేష్ కోరారు. యుటియఫ్ ఉపాధ్యాయులకు వృత్తిపరంగా ఉపయోగపడే కరదీపికను వారు నందలూరులో విడుదల చేశారు. అనంతరం 102మంది ఉపాధ్యాయులకు ఈ కరదీపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు సుజనకుమారి, నరసింహులు, గంగరాజు, ఇమాంబాషా తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

యుటియఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను డిఇఓ తాహెరా సుల్తానా డిసెంబర్ 27న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ యుటియఫ్ డైరీ ప్రతి ఉపాధ్యాయునికి కరదీపిక అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్, జి.హేమంత్, జయరాజు, రవికుమార్, ఇబ్రహీం, సర్వేశ్వరరెడ్డి, తిమ్మన్న, మారెప్ప, వీరారెడ్డి, నారాయణస్వామి, కాంతారావు పాల్గొన్నారు.

**యుటియఫ్ డైరీ విడుదల**




**ఎమ్మిగనూర్‌లో** ఎమ్మిగనూర్‌లో డిసెంబర్ 28న యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రజావైద్యులు డా॥ యం.మాల కొండయ్య, సీనియర్ నాయకులు యం.పంపాపతి యుటియఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, సహాధ్యక్షులు యన్.నాగమణి, సీనియర్ నాయకులు దావీదు, రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘువేంద్ర, జ్ఞానప్రకాష్, నాగేశ్వరరావు, రాజేష్, యం. హనుమంతు, దేవపాల్, నల్లారెడ్డి, పెద్దారెడ్డి, రాజు, యం. నాగరాజు, విజయకుమార్, బి.జి.మాదన్న, లక్ష్మన్న వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు విడుదల**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు నమూనా ప్రశ్నాపత్రాలు తయారుచేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లప్ప

మాట్లాడుతూ అనుభవజ్ఞు లైన ఉపాధ్యాయులచే సగటు విద్యార్థులను దృష్టిలో ఉంచికొని సిసిఈ విధానంలో ప్రశ్నాపత్రాలు తయారు చేశామన్నారు. ప్రతి విద్యార్థి అత్యుత్తమ గ్రేడ్ సాధనకు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాఘవేంద్ర, మాదన్న, ఫకృద్దీన్, భీమేష్, విరూపాక్షి, రంగన్న, బసవరాజు, ఉమాదేవి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

**సి.బెళగల్‌లో**

యుటియఫ్ క్యాలెండర్, డైరీ యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఏటి తిమ్మన్న అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిమ్మన్న మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలో యుటియఫ్ ప్రత్యేక శ్రద్ధ చూపి ముందుకెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కిట్టన్న, మధు, జిల్లా కౌన్సిలర్లు కిషోర్‌కుమార్, విజయకుమార్, కాంతారావు, సత్యవేదమ్మ బాబురావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**పెద్దకడుబూరులో**



యుటియఫ్ నాయకులు కౌలన్న, శంకరయ్య, అంజి యుటియఫ్ క్యాలెండర్, డైరీని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ద్వారానే డిఎస్‌సి నిర్వహించాలన్నారు. ఏపిపిఎస్‌సికి అప్పగించడం వల్ల సరైన న్యాయం జరగదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేష్, రఫీక్, శ్రీదేవి, విజయలక్ష్మి, రంగనాథ్, వెంకటేష్ పాల్గొన్నారు.

**ఆస్పరిలో**

యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి దేవపాల్ కారుమంచి స్కూలులో యుటియఫ్ క్యాలెండర్, డైరీని మండల స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ మహబూబ్‌భాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 10వ పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని, రెండవ విడత డిఏను ప్రకటించాలని, 11వ పిఆర్‌సి కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. యుటియఫ్ నాయకులు కృష్ణుడు, రాముడు, మోహినుద్దీన్, మురళీ, శంకర్, రాఘవేంద్ర, భాస్కర్‌రెడ్డి, నాగేష్‌బాబు, రాజు, సోమశేఖర్ ఆచారి, కమలాకర్, గురుసాగర్, శ్రీదేవి, శారద, గిరిజాదేవి పాల్గొన్నారు.

**గోనెగండ్లలో**




యుటియఫ్ నూతన డైరీని ఎంఇఓ వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాఘవేంద్ర, జిల్లా కౌన్సిలర్ కాశయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటియఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జిక్రియా, నరసింహ మాట్లాడారు. నాయకులు నాగేశ్వరరావు, పాలు, నాయక్, రంగన్న, జనార్దన్, రామన్, ప్రకాష్, నాగలక్ష్మి, లక్ష్మిదేవి, రామచంద్ర, స్వామిదాస్, రాముడు, స్వర్ణమంజు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### యుటియఫ్ డైరీ, క్యాలెండర్ విడుదల

యుటియఫ్ డైరీ, క్యాలెండర్లను అనంతపురం జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ డిసెంబర్ 28న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ ప్రచురణలు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు. రాష్ట్రకార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ డైరీతోపాటు ప్రభుత్వ జిఓలను ముద్రించే అధ్యాపకదర్శిని ఉపాధ్యాయులకు మార్గదర్శిగా ఉంటున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్, రఘురామయ్య, సుధాకర్, ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీరాములు, మోహన్‌బాబు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మార్గదర్శకాలుగా యుటియఫ్ ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు



అనంతపురంలో ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్‌పేపర్లను జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ ప్రచురణల విభాగం ముద్రించిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ల పుస్తకం విద్యార్థులకు మార్గదర్శకంగా ఉన్నాయని, ఉపాధ్యాయుల సమస్యల కొరకు పోరాడటంతోపాటు విద్యారంగం అభివృద్ధికోసం కృషి చేస్తున్న సంఘం యుటియఫ్ అని అభినందించారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సబ్జెక్టు నిపుణులచే రూపొందించబడిన మోడల్ పేపర్లు ప్రతి సంవత్సరం వేలాది ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆదరణ పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, రమణయ్య, గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు, కోటేశ్వరప్ప, ఉషారాణి, మారుతీ ప్రసాద్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలు

## విజయనగరం జిల్లా

### నిర్మాణాత్మకంగా విజయనగరం జిల్లా యుటియఫ్ మహాసభలు




విజయనగరం జిల్లా మహాసభ నవంబర్ 26న జిల్లా పరిషత్ మీటింగ్‌హాల్‌లో జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిరియాల కృష్ణా రావు, యుటియఫ్ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ ఆవిష్కరణ చేశారు. అనంతరం పతాకగేయాన్ని ఆలపించారు.

అనంతరం ప్రారంభ సభలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రారంభోపన్యాసం చేశారు. ప్రస్తుత విద్యారంగంలో ప్రభుత్వాలు చేపడుతున్న విద్యా వ్యతిరేక విధానాలుగా వస్తున్న పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్, డిటెన్షన్ విధానం, స్వయంపోషక విద్యా చట్టం వంటివి ప్రమాదాలుగా పొంచి ఉన్నాయని, భవిష్యత్ పోరాటాలకు సిద్ధ పడాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల దగ్గర టీచర్లను లేకుండా చేసే బోధనేతర పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. పిఆర్‌సి కమిటీ వేయాలని, పిఆర్‌సి, డిఏల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మూడేండ్ల కాలంలో జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రవేశపెడుతూ ఈ జిల్లాలో ప్రధానంగా మన సంఘం చేసిన క్లస్టరు పోరాటం పాఠశాలలు మూతపడకుండా విజయాన్ని సాధించామని, విద్య సమగ్ర అభివృద్ధికై సర్వేలు, వర్కుషాపులు నిర్వహించామని, సిపిఎస్ పోరాటాన్ని రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రారంభించి కడదాకా అనేక రూపాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

అనంతరం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, జి.నిర్మల, ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, కోశాధికారి రమేష్‌పట్నాయక్, జిల్లా కార్యదర్శులు జి.వెంకటరావు, ఎం.కృష్ణారావు, ఎ.సత్యశ్రీనివాస్, టి.రమేష్, ఎన్.శ్రీరాములు, ఎం. అప్పలనాయుడు, జి.వెంకటరావు, జి.పార్వతి, జె.ఏ.వి.ఆర్.కె. ఈశ్వర రావు, పి.శ్రీనివాసరావు, ఎ.రాములప్పడు, పి.మధుసూదన రావు, పి.లక్ష్మణరావు, వి.ప్రసన్నకుమార్, టి.భాస్కరరావు, బి.విజయ్ కుమార్, వై.స్వామినాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.నాగరాజు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఉద్యమ ఉత్తేజాన్ని నింపిన జిల్లా మహాసభలు



యుటియఫ్ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ 15వ మహాసభలు నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవంబర్ 11న జరిగాయి. జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి, ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ, యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి అలుగు ఇజ్రాయల్ రాజు ఆవిష్కరించారు. అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన విద్యా సదస్సు జరిగింది.

విద్యా సదస్సు ప్రారంభించిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ మాట్లాడుతూ విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. ప్రతి ఏటా డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మూడున్నర సం॥ల్లో ఒక్క డిఎస్సీ ద్వారా మాత్రమే 8 వేల పోస్టు మాత్రమే నింపిందన్నారు. రాష్ట్రంలో 20 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉపా ధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించి విద్యారంగాన్ని నాశనం చేస్తుందన్నారు.

ప్రధాన వక్తగా హాజరైన ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించాలంటే విద్యను ప్రయివేటు పరం చేయడం, కార్పోరేట్ పరం చేయడం పరిష్కారం కాదన్నారు. నీతిఅయోగ్ అజెండా పేరుతో పాఠశాలలను పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్ పేరుతో ప్రైవేటు వారికి అప్పగించే యోచనను విరమించుకోవాలన్నారు. ఏ రాష్ట్రంలోను లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీని అవమానించే విధంగా అసెంబ్లీలో ప్రవేశ పెట్టకుండా స్వయం పోషక పాఠశాలల చట్టం 2017 విడుదల చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాలల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే బలహీన వర్గాల విద్యార్థులు పాఠశాలలకు దూరం అయ్యి డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతుందన్నారు. నూతన పెన్షన్ స్కీమ్(సిపిఎస్) రద్దు కోసం జగన్ హామీ ఇవ్వడం కాదు అసెంబ్లీకి హాజరై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని తీర్మానానికి అను కూలంగా ఓటు వేసిన వారికి మాత్రమే ఉద్యోగుల, ఉపాధ్యాయుల మద్దతు రాబోయో ఎన్నికల్లో ఉంటుందన్నారు. పనిచేయని బయోమెట్రిక్ యంత్రాలను ఇచ్చి ఉపాధ్యాయులను బయోమెట్రిక్ హాజరు వేయాలని మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉపా ధ్యాయులు పెద్ద ఎత్తున

ఉద్యమ బాట పట్టాలని మహాసభ వేదికగా పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ శాసన మండలి సభ్యులు రాము సూర్యారావు మాట్లాడుతూ శాసన మండలిలో సిపిఎస్ రద్దు కోసం శాసన మండలిలో వాణి వినిపిస్తామని ఉపాధ్యాయులు చేసే పోరాటాలకు అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ తిరుగులేని శక్తిగా ఉందన్నారు. యుటియఫ్ బలం నిబద్ధతగల ఉపాధ్యాయులే అన్నారు. ఎన్నికలలో ధన బలాన్ని నివారించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఉపాధ్యాయులకంటే ఎమ్మెల్సీలు గొప్పవారు కాదన్నారు. మహాసభలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ, మాజీ జిల్లా అధ్యక్షులు కె.పార్థసారథి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.రాజా రామ్మోహన్ రాయ్, జెవివి జిల్లా అధ్యక్షులు వై.పైడియ్య, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు సిహెచ్.జగన్మోహనరావు, బి.సుభాషిణి, కోశాధికారి వి.కనక దుర్గ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల పి.వి నరసింహారావు,కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శులు ఎం.వి.శ్యాం బాబు, బి.ఎస్.ప్రకాశరావు, ఎకెవి రామభద్రం, వి.శంకరుడు, పి.శివప్రసాద్, మంచెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**కృష్ణాజిల్లా 14వ మహాసభలు జయప్రదం**



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ కృష్ణా జిల్లాశాఖ 14వ మహాసభలు 2017 నవంబర్ 11,12 తేదీలలో తిరువూరు నందు కస్తూరి పూర్ణ చంద్ర ఫంక్షన్ హాలునందు నిర్వహించబడినది. ఉదయం 9 గంటలకు పతాకావిష్కరణల కార్యక్రమం జరిగింది. జాతీయ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర పూర్వకార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని యుటియఫ్ పూర్వ గౌరవాధ్యక్షులు బి.జె. సుందరరావు, యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు వి.వెంకటరత్నం ఆవిష్కరించారు. తదుపరి భారీ ర్యాలీ నిర్వహించ బడింది.

అనంతరం జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభ సభ నిర్వహించబడింది. ఈ సభలో శాసనసభ్యులు కె.రక్షణ నిధి ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యసించినారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగం పరిణామాలపైన, విద్యారంగంపై ప్రభుత్వ వైఖరి గూర్చి వివరించినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.వి.కృష్ణ, జెఏసి పశ్చిమ కృష్ణా చైర్మన్ ఎ.విద్యాసాగర్, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, తిరువూరు జెడ్‌పిటిసి సభ్యురాలు కె.విజయవిందు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.కృష్ణ కుమారి, ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, ఎంఇఓ సిహెచ్.రామకృష్ణలు ప్రసంగించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

అనంతరం ప్రతినిధుల సభలో జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఎ. ఉమామహేశ్వరరావు కార్యదర్శి నివేదిక, జిల్లా కోశాధికారి ఎ. కృష్ణ సుందరరావు ఆర్థిక నివేదిక, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వి. సుబ్బారావు ఆడిట్ నివేదిక, జిల్లా కార్యదర్శి జె.శాంతకుమారి ఐక్య ఉపాధ్యాయ నివేదిక, జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాయిరున్నీసాబేగం మహిళా కమిటీ నివేదికలను ప్రవేశపెట్టారు.

రెండవరోజు ప్రతినిధుల సభకు మాజీ శాసనమండలి సభ్యులు ఎంవిఎస్ శర్మ హాజరై విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్రపై ఉత్తే జకరమైన ఉపన్యాసం చేసినారు. తదుపరి నివేదికలపై వివిధ మండలాల ప్రధాన బాధ్యులు చర్చించి వాటిని ఆమోదించినారు. తదుపరి సభలో సాధారణ తీర్మానాలను పి.లీల, వృత్తి సంబంధ తీర్మానాలు జి.రమేష్, విద్యావిషయక తీర్మానాలు పి.శివకోటేశ్వర రావు, ఎయిడెడ్ తీర్మానాలు కె.భగీరధి, మున్సిపల్ తీర్మానాలు డి. శ్రీనివాసరెడ్డి ప్రవేశపెట్టారు. వీటిని సభ ఏకగ్రీవంగా ఆమోదించడ మైనది.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముగింపు ఉప న్యాసం చేశారు. తదుపరి జిల్లా ఎన్నికలను పి.బాబురెడ్డి నిర్వహించారు. ఎన్నికలు ఏకగ్రీవంగా నూతన కమిటీ జరిగినవి.

గౌరవాధ్యక్షులు జి.రమేష్, అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్, సహాధ్యక్షులు జె.లెనిన్‌బాబు, కె.భగీరధి, ప్రధానకార్యదర్శి కె.ఎ. ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, కార్యదర్శులు ఎస్.కె.దస్తగిరి, డి.శ్రీనివాసరెడ్డి, బి.కనకరావు, జి.వెంకటేశ్వర రావు, ఎ.సుందరయ్య, ఎం.డి.షౌకత్ హుస్సేన్, కె.మల్లికార్జునరెడ్డి, జి.శాంత కుమారి, బి.గోవర్ధన్‌రావు, బిజె గోపాలకృష్ణ, టి.సీతారామయ్య, జె. రామ్‌ప్రసాద్, పి.శివకోటేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, పి.విద్యాసాగర్, పిఎస్ హరనాధరెడ్డి, ఎం.వి.ప్రసాదరావు, కెఎల్ శ్రీనాథ్, ఆడిట్ కన్వీనర్ ఎన్.రాజ, సభ్యులు పిఎస్‌ఆర్ మూర్తి, పి.శీనయ్య, పి.నాగేశ్వరారావు, ఎం.వి.బేతాళరావు, టి.శ్రీరామచంద్రామూర్తి, కె.విక్టర్‌కుమార్, జిల్లా కౌన్సిలర్స్ జి.వి.తాతారావు, పి.లీల, సిహెచ్.వరలక్ష్మి, టి.వి.రఘునాధ్, పి.ప్రసాదరావు, బి.అపర్ణ, జె. జాన్సీ, కె.లక్ష్మినారాయణ, ఎం.అగస్టిన్, కెఏ విశ్వమోహన్, ఎల్‌వి సత్యనారాయణ, ఎం.శ్రీనివాసరావు.

**ప్రకాశం జిల్లా**

**ఉద్యమ ఉత్తేజాన్ని నింపిన యుటియఫ్ 10వ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలు**

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా 10వ విద్యా వైజ్ఞానిక మహాసభ, 43వ జిల్లా కౌన్సిల్ సమావేశములు నవంబర్ 11,12 తేదీల్లో టంగుటూరు, క్యాండీఫోర్ట్‌నందు అమరజీవి దాచూరి రామిరెడ్డి ప్రాంగణంలో ఎంతో ఉత్సాహభరితంగా జరిగినవి.

11వ తేదీన జెండా ఆవిష్కరణలతో కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. జాతీ జెండాను మహాసభల ఆహ్వానసంఘ అధ్యక్షులు,

టంగుటూరు గ్రామ సర్పంచ్ బి.జయంత్‌బాబు, ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను యుటియఫ్ సీనియర్ నాయకులు టి.నారాయణరావు, యుటియఫ్ జెండాను వార్తల సంపాదకులు కె.ఆదినారాయణ ఆవిష్కరించారు. అనంతరం టంగుటూరు మండలశాఖ అధ్యక్షులు కె.రమేష్ అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది. సభా ప్రారంభానికి ముందు అమరజీవి డి. రామిరెడ్డి చిత్రపటానికి ఘనమైన నివాళు లర్పించారు. ఆహ్వానసంఘ అధ్యక్షులు, బెల్లం జయంత్‌బాబు స్వాగతోపన్యాసం చేశారు. మహాసభలలో విద్యారంగ పటిష్టతకు, పురోగతికి, ఉపాధ్యాయుల ఉన్నతికి, విద్యార్థుల భవితకు, అవసరమైన చర్చలు జరిపి చక్కని సూచనలు, సలహాలు ఇవ్వాలని, మహాసభలు విజయ వంతము కావాలని ఆకాంక్షించారు.



ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పాలకులు విద్యను వాణిజ్య వస్తువుగా మార్చి పేద విద్యార్థులకు విద్య అందకుండా చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు తమ హక్కుల కోసం పోరాడుచూ, బాధ్యతలు కూడా ముందుండి నిర్వహించాలన్నారు.

టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్ మాట్లాడుతూ అమర వీరుల ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిన చేయడమే కాదు. వాటిని ఆచరణలో పెట్టాలన్నారు.

అనంతరం జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు అధ్యక్షతన విద్యా సదస్సు జరిగింది. ప్రధానవక్త ప్రముఖ జర్నలిస్ట్ మరియు విశ్లేషకులైన ఎస్.వెంకట్రావు "విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్ళు–ఉపాధ్యాయుల పాత్ర" అను అంశంపై ప్రసంగించారు. కార్పొరేట్ విద్యవల్లే ఒత్తిడితో పిల్లలు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను రక్షించుకోవలసిన బాధ్యత ప్రజలపై వుందని అన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ మాట్లాడుతూ మంచి విద్యావ్యవస్థకోసం అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువస్తున్నారన్నారు. బోధనేతర పనులకే ఉపాధ్యాయుల సమయ మంతా సోతుంటే పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఎలా అందుతుందో ప్రభుత్వామే చెప్పాలన్నారు. ఇంకను ఈ సదస్సులో ప్రముఖ పారిశ్రామికవేత్త రావూరి అయ్యవారయ్య, కొండపి మండల పరిషత్ అధ్యక్షురాలు రత్తమ్మ, టంగుటూరు జడ్‌పిటిసి పి.కోటేశ్వరమ్మ, జరుగుమల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు పోటు పద్మ, రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర రెడ్డి, డివైఇఓలు జి.శేషయ్య, ఎ.దయానందం, ఎం.ఎస్.ఏ.రాష్ట్ర అధ్యక్షులు బోస్‌బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, పి.రమణారెడ్డి, మండల విద్యాశాఖాధికారి చెంచు పున్నయ్య, అసోసియేట్ అధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి, ఉపాధ్యక్షురాలు రాజసులోచన, కన్వీనర్ జె.కేశవ రాజు, కోశాధికారి ఎస్.రవి, సీనియర్ నాయులు టి.నారాయణరావు, కె.ఆదినారాయణ, కుటుంబ సంక్షేమ కోశాధికారి షేక్ షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం కళాకారుల డప్పు వాయిద్యాలతో జరిగిన ప్రదర్శన టంగుటూరు ప్రజలను ఎంతగానో ఆకట్టు కొన్నది.

**ప్రతినిధుల సమావేశం :** మహాసభ ప్రతినిధుల సమావేశం టంగుటూరులో సా॥ 6 గంటలకు కామనివారి కళ్యాణమండపంలో జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ప్రతినిధుల సభ ప్రారంభానికి ముందు అమరజీవి ఎన్.అనసూయమ్మగారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర రెడ్డి కౌన్సిల్ ప్రారంభించి సమావేశ ప్రాధాన్యతను, నేటి విద్యారంగ పరిస్థితులను వివరించారు. ప్రతినిధులనుద్దేశించి యుటియఫ్ వార్తల సంపాదకుడు కె.ఆదినారాయణ, సీనియర్ నాయకులు టి.నారాయణ రావు ప్రసంగించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి సంఘ కార్యకలాపములపై కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. జిల్లా కోశాధికారి ఎస్.రవి ఆర్థిక నివేదికను, కుటుంబ సంక్షేమ పథక ఆర్థిక నివేదికను జె.కేశవరాజు, జిల్లా ఆడిట్ కమిటీ నివేదికను కన్వీనర్ యు.చెంచయ్య, వార్తల నివేదికను కె.ఆదినారాయణ ప్రవేశపెట్టారు.

నవంబర్ 12వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభించారు. ముందురోజు ప్రవేశపెట్టి నివేదికలపై మండల శాఖలు గ్రూపులుగా విడవడి చర్చలు జరిపారు.

గౌరవఅతిథి మండల పరిషత్ అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక గౌరవం వున్న దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా వుండేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

తదుపరి 2017–18 సంవత్సరానికి జిల్లా నూతన ఆఫీసు బేరర్లు, కార్యదర్శివర్గం, రాష్ట్ర కౌన్సిలర్స్‌ను, కమిటీలను జిల్లా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, అధ్యక్షులు ఎస్.రవి, సహాధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి, పి.రాజసులోచన, ప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, కార్యదర్శులుగా జె. కేశవరాజు, కె.వెంకటేశ్వర్లు, వి.సాంబశివరావు, ఎన్.రామచంద్రా రెడ్డి, బి.పిచ్చిరెడ్డి, పి.రమణారెడ్డి, బి.శ్రీరాములు, యం.శ్యామ్‌రాజ్, బి.కోటిరెడ్డి, యం.సర్వేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, బి.శ్రీనివాస రెడ్డి, ఎస్.పాపారావు, ఎన్.చిన్నస్వామి, కె.వి.ప్రసాద్, జి.సూరిబాబు, ఆర్ ఎం.ఝాన్సీపాల్, జి.ఉమామహేశ్వరి, జి.రమణారెడ్డిలు ఎన్నికయ్యారు.

రాష్ట్ర కౌన్సిలర్లుగా కె.శ్రీనివాసరావు, ఎస్.రవి, పి.రమణారెడ్డి, యం.ప్రేమమ్మ, యం.జానమ్మ, యం.లెనీనా, బి.లక్ష్మీనారాయన, కె.వీరాంజనేయులు, పి.మంతునాయక్, ఎస్.కె.ఖాజా రహంతుల్లా, ఎ.రామిరెడ్డి, ఎస్.వి.సుబ్బయ్య, కె.రవిబాబు, యం.ఎల్లమందారెడ్డి, యం.శ్రీనివాసరెడ్డి, పి.తిరుపతయ్య, టి.నారాయణరావులు.

జిల్లా ఆడిట్ కమిటీ : కన్వీనర్ యు.చెంచయ్య, సభ్యులు యం. రాము, వి.వెంకటరెడ్డి, ఎస్.కె.అబ్దుల్‌హై, ఎస్.ఎం.డి.ఖాశీం, జి. మధుసూదనరావు, పి.రామాంజనేయులు,

యుటియఫ్ వార్తలు : సంపాదకులుగా కె.ఆదినారాయణ, ఐదుగురితో సంపాదవకర్గం ఏర్పడింది.

**చిత్తూరు జిల్లా**

### నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక




నవంబర్ 26,27 తేదీలలో మదనపల్లెలో 10వ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు సుమారు 1600మంది హాజరైనారు. ఈ కార్యక్రమానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాల సుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు హాజరుకావడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న విద్యావిధానాన్ని దుయ్యబట్టారు. ఉన్నత పాఠశాలలో ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్షలు నిర్వహించడం, మధ్యాహ్న భోజనాన్ని నిర్వీర్యం చేయడం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడం, సిపిఎస్ విధానం రద్దుపైన ప్రభుత్వ వైఖరి" మొదలైన విషయాలమీద సుదీర్ఘ చర్చ జరిగింది.

27వ తేదీన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా మహమ్మద్ జిలాన్ వ్యవహరించారు.

యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా జి.రాధాకృష్ణ (పీలేరు), అధ్యక్షులు ముత్యాలరెడ్డి (తిరుపతి), సహాధ్యక్షులు డి.నిర్మల (తిరుపతి), ఎన్.రవిప్రకాష్ (మదనపల్లి), ప్రధానకార్యదర్శి జి.వి. రమణ (పెద్దపంజాగ), కోశాధికారి పి.రమేష్‌నాయుడు (ఐరాల) ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులు టి.రఘుపతిరెడ్డి (రామకుప్పం), పి.ఆర్.మునిరత్నం (నగరి), కె.వరలక్ష్మి (తిరుపతి), కె.సదాశివ రెడ్డి (కెవి పల్లి), టి.సుధాకర్ నాయుడు (మదనపల్లి), సిపి ప్రకాశ్ (చైరెడ్డిపల్లి), ఎన్.వాసు (నాగలాపురం), వి.మధు (ఏర్పేడు), జి.జగన్‌మోహన్ రెడ్డి (చౌడేపల్లి), బి.వెంకటరమణ (మదనపల్లి), కె.రమేష్ (మొలకలచెరువు), ఎన్.చంద్రారెడ్డి (పూతలపట్టు), డి. రామచంద్రయ్య (ఆర్‌సి పురం), ఎస్.ఇ.నరేష్‌కుమార్ (పిచ్చాటూరు), కె.భాగ్యలక్ష్మి (ఏర్పేడు)లుగా ఎన్నికయ్యారు.

రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎం.సోమశేఖరనాయుడు (ఐరాల), ఎన్.గుణ శేఖరరెడ్డి (శ్రీకాళహస్తి), ఎస్.ఎస్.నాయుడు (రేణిగుంట), జి. శ్రీనివాసులు (తొట్టు), ఎం.నాగభూషణం (రేణిగుంట), పి.సాంబ శివన్ (బంగారు పాళ్యం), బి.ప్రభాకర నాయుడు (పాకాల), టి. భాస్కర్‌రెడ్డి (గుర్రంకొండ), ఎ.అక్రంభాషా (కలకడ), ఉదయలక్ష్మి (తిరుపతి), పద్మజ (తిరుపతి), ఆడిట్ కమిటీ కన్వీనరుగా దామోదరం శెట్టి (కెవిబి పురం), సభ్యులుగా గోపినాథ్ (మదనపల్లె), చెంగల్రాయుడు (పీలేరు), సుధాకర్ (మదనపల్లె), మణిగండన్ (విజయపురం), కె.శేఖర్ (ఎస్ఆర్ పురం), ఆర్.నాగేశ్వరరావు (ఆర్‌సి పురం) ఎన్నియ్యారు.

**అనంతపురం జిల్లా**

### ఘనంగా జరిగిన 15వ జిల్లా మహాసభలు




అనంతపురం జిల్లాలో 15వ జిల్లా మహాసభలు కొత్తవూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలనందు నవంబర్ 26న జిల్లా అధ్యక్షులు కా॥ యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 300మంది నాయకులు, కార్యకర్తలు హాజరైనారు. సమావేశాలకు ముందుగా జాతీయ జెండాను రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, యుటియఫ్ పతాకాన్ని పూర్వ అధ్యక్షులు ఇమాం సాహెబ్, గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు ఆవిష్కరించారు.

జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్ మాట్లాడుతూ ఆయారంగ సామాజిక హక్కుల కోసం భవిష్యత్తు పోరాటాలకు ఇలాంటి మహాసభలు దోహదం చేస్తాయన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. పాలకులు, పార్టీలు మారినా ఆయా ప్రభుత్వ విధానాలు ఒక్కటే వుంటున్నాయని తెలిపారు. సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గమని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. కెజిబివి, మోడల్ స్కూల్, గురుకులాల్లో కాంట్రాక్టు పద్ధతిన వెట్టిచాకిరికి ఉపాధ్యాయులు గురవుతున్నారని తెలిపారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగ వికాసానికి, భవిష్యత్తులో సమాజానికి ప్రమాదకరమైన విధానాలను నిర్మూలించడానికి ఉపాధ్యాయులు ఏకతాటిపైకి వచ్చి సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం వుందని అన్నారు. ప్రపంచీకరణ

మాయవల్ల వ్యక్తిగత వాదము, కులవాదము, మతవాదము, స్వార్థము ఎక్కువై పోరాటాలు తగ్గుతాయని, ఆ మాయనుంచి బయటపడి సమస్య పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, ఉపాధ్యాయులు మరింత చైతన్యం కావలసిన అవసరముందని భవిష్యత్తులో విద్యారంగ పరిరక్షణకు పాటుపడాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో చైతన్యవంతులని ఐక్యంగా వుండి సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని అన్నారు. పాలకులు పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యతను మరిచారన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందుతున్న హక్కులన్నీ యుటియఫ్ పోరాటాల ఫలితమే అన్నారు. మరోసారి అదే విధానంతో ముందుకు నడవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై వుందన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, సహాధ్యక్షులు గోవింద రాజులు మాట్లాడుతూ సిపిఎస్ అంతం కోసం 2004 నుంచి యుటియఫ్ ఒంటరిగాను, ఫ్యాప్టోగాను అనేక పోరాటాలు చేసిందని, భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేసి దాన్ని అంతము చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను, కోశాధికారి జయచంద్రారెడ్డిలు ప్రవేశపెట్టారు. దీనిపై అన్ని మండలాల బాధ్యులు చర్చ జరిపి ఆమోదం తెలిపారు. భవిష్యత్తు కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు.

అనంతరం జిల్లా కార్యదర్శివర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా ఎన్.వెంకటేశ్వర్లు, పరిశీలకులుగా మహమ్మద్‌జిలాన్ వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, వెంకట్రామిరెడ్డి, మారుతీశ్రీనివాస్, మారుతీప్రసాద్, ఓబులేసు, రామప్పచౌదరి, చంద్రశేఖర్ నాయుడు, సుధాకర్, ప్రమీల్మ, అనిల్ కుమార్, సరళ, అశ్వత్తప్ప, రఘురామయ్య, శ్రీనివాసులు, తాహిర్‌వలి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో ప్రమాణం చేయించడంతో సమావేశం ముగిసింది.

# వర్ధంతి సభలు

**పశ్చిమగోదావరి జిల్లా**

**అమరజీవి చెన్నుపాటి వర్ధంతి సభ**

**తాడేపల్లిగూడెం :** అమరజీవి చెన్నుపాటి వర్ధంతి సభ డిసెంబర్ 17న తాడేపల్లి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యుటియఫ్ జిల్లా శాఖ ఘనంగా నిర్వహించింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె సాబ్జీ మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయ సాధనలో యుటియఫ్ కృషి కొన సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన ఆంగ్ల ఉపాధ్యాయిని ఎం.ఝాన్సీ కమాలకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కమలాకర్ వృత్తిపట్ల నిబద్ధత, సంఘ ఆశయాల కనుగుణంగా పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.జయకర్, సీనియర్ నాయకులు ఎస్.బాలయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.ఎస్.ప్రకాశరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యులు టి.జె.జయకుమార్ పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**చెన్నుపాటి ఆశయ సాధనకు కృషి చేయాలి**



కాకినాడ యుటియఫ్ హోంలో కాలుజూరు, కరప, పెదపూడి, కాకినాడ రూరల్ మండలాలు సంయుక్తంగా డిసెంబర్ 18న చెన్నుపాటి వర్ధంతి సభ నిర్వహించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చక్రవర్తి సభకు అధ్యక్షత హించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ చెన్నుపాటి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. జిల్లా ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ పెన్షన్ సాధించిపెట్టిన చెన్నుపాటికి తిరిగి పాత పెన్షన్ సాధించుకోవడమే నిజమైన నివాళి అవుతుందన్నారు. తొలుత చెన్నుపాటి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌వి చలపతి, రమణ, శ్రీనివాసరావు, హరి, శ్రీనివాస్, శ్రీరాములు, వేదవల్లి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

**కూనవరం**

**పిబి ముత్తారావు వర్ధంతి సభ**

తూర్పుగోదావరి జిల్లా ప్రథమ అధ్యక్షుడు అమరజీవి పి.బి. ముత్తారావు ప్రథమ వర్ధంతి సభ నవంబరు 30న టేకులబోరు జిపిఎస్ పాఠశాలలో యుటియఫ్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు యం.రాంబాబు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ మరుపురాని నేత కామ్రేడ్ పి.బి.ముత్తారావు ఆశయాలను కొనసాగి ద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, పి.కన్నారావు, టి.సుబ్బా రావు, బి.సీత, లోవరాజు, శేఖర్‌దొర, యం.సత్యనారాయణ, కె. వెంకన్నబాబు, రమేష్, లోవలక్ష్మి, బుజ్జితల్లి, ప్రసన్న, ఆనందశేఖర్, రాజ్‌కుమార్, చెల్లన్నదొర, కృష్ణప్రసాద్‌దొర తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం జిల్లా**

**సుకోమల్‌సేన్ మృతికి యుటియఫ్ సంతాపం**

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ప్రధానకార్యదర్శి గా పనిచేసిన సుకోమల్‌సేన్ మృతిపట్ల యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉద్యోగులు, కార్మికుల హక్కుల రక్షణ కోసం కృషి చేసిన గొప్పవ్యక్తి అన్నారు. ఆయన జీవితం ఉద్యమాలు, త్యాగాలతో నిండి వుందన్నారు. యుటియఫ్ సభలలో ఆయన ప్రసంగాలు స్ఫూర్తి దాయకంగా ఉండేవని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## నూతనంగా ఎన్నికైన జిల్లాల ప్రధాన బాధ్యులు

| క్రం. సం. | జిల్లా | గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షులు | ప్రధానకార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | కె.కామేశ్వర రావు | ఆర్.మోహనరావు | దండి శ్రీరామమూర్తి | ఎం.వాగ్దేవి | చౌదరి రవీంద్ర | పి.అప్పారావు |
| 2. | విజయనగరం | అల్లూరి శివవర్మ | కె.శ్రీనివాసరావు | ఎస్.ఎం.మోహనరావు | జి.నిర్మల | కె.శేషగిరి | జె.ఆర్.సి.పట్నాయక్ |
| 3. | విశాఖపట్నం | ఆర్ రామకొండరావు | కెకె జాజులు | ఎస్.నాగరాజు | ఎస్.పద్మ | వైఏఆర్కె ప్రసాద్ | టి అప్పారావు |
| 4. | తూర్పుగోదావరి | జోగ అప్పారావు | డివి రాఘవులు | T.V.G.G.R.R.చక్రవర్తి | ఎం.విజయగౌరి | టి కామేశ్వరరావు | పి.వెంకటేశ్వరరావు |
| 5. | పశ్చిమగోదావరి | సిహెచ్ జగన్మోహనరావు | పి.జయకర్ | ఏకెవి రామభద్రం | వి.కనకదుర్గ | బి గోపీమూర్తి | జివి సూరపరాజు |
| 6. | కృష్ణా | జి.రమేష్ | ఎస్పి మనోహర్‌కుమార్ | జె.లెనిన్‌బాబు | కె భగీరథి | కెఏ ఉమామహేశ్వరరావు | ఎ కృష్ణసుందరరావు |
| 7. | గుంటూరు | ఎండి గౌస్ | కె నాగమల్లేశ్వరరావు | జి.విజయసారథి | బి ఆదిలక్ష్మి | ఎం హనుమంతరావు | పి ప్రేమ్‌కుమార్ |
| 8. | ప్రకాశం | డి వీరాంజనేయులు | ఎస్.రవి | ఓవి వీరారెడ్డి | పి రాజసులోచన | పిల్లి రమణారెడ్డి | కె.లక్ష్మినారాయణ |
| 9. | నెల్లూరు | ఎన్.వి.సుబ్బారావు | ఎం.మస్తానయ్య | జి.జె.రాజశేఖర్ | వి రమాదేవి | ఎన్.నవకోటేశ్వరరావు | వి.వి.శేషులు |
| 10. | చిత్తూరు | జి.రాధాకృష్ణ | కె.ముత్యాలరెడ్డి | ఎన్.రవిప్రకాష్ | డి.నిర్మల | జి.వి.రమణ | పి.రమేష్‌నాయుడు |
| 12. | కడప | పి.చంద్రశేఖర్ | ఎం విజయ్‌కుమార్ | డి.కృష్ణారెడ్డి | డి.ఆర్.ఆర్.మేరీ | ఎస్.వి.సుబ్బరాజు | బి.హరిప్రసాద్ |
| 11. | కర్నూలు | కె.శంకర రెడ్డి | జె.ఎల్లప్ప | బి.మాణిక్యంశెట్టి | ఎన్ నాగమణి | జె సుధాకర్ | జి.హేమంత్‌కుమార్ |
| 13. | అనంతపురం | సికె నాగేంద్రబాబు | ఎం సుధాకర్ | వి.గోవిందరాజులు | జి.ఉషారాణి | ఎస్‌వివి రమణయ్య | ఎస్.జయచంద్రారెడ్డి |

# నిరసనలు - ధర్నాలు

**విజయవంతంగా జరిగిన ఫ్యాప్టో నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలు :** ఫ్యాప్టో పిలుపు మేరకు సిపిఎస్ రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతూ దశలవారీ పోరాట కార్యక్రమంలో మొదటి దశ కార్యక్రమంగా నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలు విజయవంతంగా జరిగాయి.

**శ్రీకాకుళం జిల్లా**

**రాజాంలో**



సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో నియోజక వర్గ కేంద్రాలలో ధర్నాలో భాగంగా నవంబర్ 4న రాజాంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సన్నశెట్టి రాజశేఖర్, సెక్రటరీ జనరల్ రెడ్డి మోహనరావు, కె.భానుమూర్తి, పి.ప్రభాకర రావు, బి.జానకిరావు ఫ్యాప్టో సంఘాల నాయకులు, 300మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

**బొబ్బిలిలో**



పెట్టుబడిదారులకు, కార్పొరేట్‌లకు ఊడిగంచేసేందుకు సిపిఎస్‌ను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని, పెన్షన్ ప్రైవేటీకరణే లక్ష్యంగా ఈ విధానం ఉందని, రాష్ట్రంలో 1,80,000మంది పాలిట శాపంగా మారిందని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బొబ్బిలి నియోజక వర్గ కేంద్రంలో నవంబర్ 3న జరిగిన ధర్నా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ధర్నా శిబిరానికి వి.ప్రసన్నకుమార్ (యుటియఫ్), జెసి రాజు (ఏపిటిఎఫ్) అధ్యక్షత వహించారు. విజయగౌరి ప్రసంగాన్ని కొనసాగిస్తూ సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఐక్యంగా పోరాడాలన్నారు. ఫ్యాప్టో చైర్మన్ కె.శేషగిరి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు శాసన సభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ డి.ఈశ్వరరెడ్డి, జిల్లా నాయకులు బుకారిబాబు, కె.శ్రీనివాసరావు, జోగారావు, శ్యామ్, పైడి నాయుడు, నాగేశ్వరరావు, కెఎస్ఆర్ ప్రసాద్, బి.రవికుమార్, చంద్రశేఖర్, రాధాకృష్ణ, సింహాచలంనాయుడు, ఫ్యాప్టో సంఘాల నాయకులు పాల్గొన్నారు. సిపిఎం నాయకులు రెడ్డివేణు మద్దతు తెలిపారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**పి.గన్నవరంలో**

సిపిఎస్ రద్దు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో నవంబర్ 4న పి.గన్నవరం నియోజకవర్గంలో ఉపాధ్యాయుల ధర్నా జరిగింది. ధర్నా శిబిరానికి యుటియఫ్ మండలశాఖ అధ్యక్షులు కత్తుల ఆనంద రావు అధ్యక్షత వహించారు. ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ కె.వి. శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ నుండి వైదొలుగుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. పి.గన్నవరం మండల యంఇఓ హెలీనా మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగుల హక్కు అన్నారు. ఈ ధర్నాలో ఫ్యాప్టో నాయకులు కె.సురేష్‌కుమార్, కె.శివకుమార్, జి.వి.రమణ, పితాని శ్రీనివాస్, జి.బంగార్రాజు, బి.ఆర్.ఎల్.శ్రీనివాస్, గెద్దం రామారావు, సిహెచ్.పేర్రాజు, డిఎస్ రమేష్, వి.రత్నం, జి.వరలక్ష్మి, బి.అచ్యుతకుమారి తదితరులు పాల్గొన్నారు.

**చింతూరులో**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ అమలు చేయడం ద్వారా ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, యుటియఫ్ జిల్లా కార్యదర్శి పండా కృష్ణయ్య అన్నారు. ఫ్యాప్టో నియోజకవర్గ స్థాయి ధర్నాల్లో భాగంగా చింతూరులో నవంబర్ 4న జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ధర్నా శిబిరానికి యుటియఫ్ విఆర్ పురం మండల ప్రధానకార్యదర్శి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో విలీన మండలాల యుటియఫ్ నాయకులు బి.వి.ప్రసాద్, కె.ప్రభాకర్, పి.కన్నారావు, యు.వీ.రావు, బి.నాగేశ్వరరావు, రామకృష్ణ జగదీష్, యం.భీమయ్య, కె.భీమయ్య, కె.శ్రీను, కె.బ్రహ్మయ్య, యం. కవిత, కె.తులశమ్మ, కె.వెంకటేశ్వర్లు, ఫ్యాప్టో సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పి.జాని, వి.రోజా పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**ఏలూరులో**

పెన్షన్ భిక్షకాదు - హక్కు అని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందని, కాని 2004లో నాటి కేంద్ర ప్రభుత్వం సుప్రీం

కోర్టు తీర్పును కాలరాస్తూ సిపిఎస్ ప్రవేశపెట్టిందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ అన్నారు. సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఫ్యాప్టో పోరాడుతుందన్నారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో నియోజకవర్గ ధర్నాలలో భాగంగా నవంబరు 4న ఏలూరులో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధర్నాకు ఫ్యాప్టో కో-చైర్మన్ జి.కృష్ణ అధ్యక్షత వహించారు. శాసనమండలి సభ్యులు రాము సూర్యా రావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం శాసనమండలిలో పిడిఎఫ్ తరపున పోరాడుతామన్నారు.

ఈ ధర్నాలో ఎ.నాగేశ్వరరావు (సిఐటియు), జివిఎల్ నరసింహా రావు (సిఐటియు), యు.వెంకటేశ్వరరావు (ఐఎఫ్‌టియు), నాని (పిడిఎస్‌యు), యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు సి.హెచ్.జగన్మోహన రావు, జిల్లా కోశాధికారి వి.కనకదుర్గ, జిల్లా కార్యదర్శి ఆర్.రవి కుమార్, ఫ్యాప్టో నాయకులు టి.రాములు, ఈ శేఖర్‌బాబు, నంబూరి రాంబాబు, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**



కార్పొరేట్ సేవలో తరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులను పట్టించుకోవడం లేదని, జీవితకాలం సర్వీసు చేసినా పదవీ విరమణ పొందినంతరం పింఛను లేకపోవడం వలన ఉద్యోగులకు సామాజిక భద్రతలేకుండా పోయిందని ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. ఫ్యాప్టో పిలుపుమేరకు సిపిఎస్ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతూ నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలలో భాగంగా నెల్లూరులో నవంబర్ 4న జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధర్నా శిబిరానికి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. బాబురెడ్డి ప్రసంగాన్ని కొనసాగిస్తూ అధికార ప్రతి పక్షాలన్నీ కలిసి పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని తెచ్చాయని, చట్టాన్ని రద్దు చేయాల్సిన బాధ్యత కూడా వారిదేనన్నారు. మొదటి దశ పోరాట కార్యక్రమంగా నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తున్నామని, నవంబర్ 15న ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర శాసనసభ్యులు పి.అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.తులసీరాంబాబు, ఫ్యాప్టో సంఘాల నాయకులు, 350మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గూడూరులో**

సిపిఎస్ రద్దు కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలో భాగంగా గూడురులో నవంబర్ 4న ధర్నా జరిగింది. శాసనసభ్యులు పి.సునీల్‌కుమార్ పాల్గొని సిపిఎస్ రద్దుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి జి.వి. రత్నం, ఫ్యాప్టో నాయకులు పాల్గొన్నారు.

**కావలిలో**

సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ కావలిలో నవంబర్ 4న జరిగిన ఫ్యాప్టో ధర్నాలో 200మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా కార్యదర్శులు జి.వి. చలపతిశర్మ, బి.మాధవరావు, ఫ్యాప్టో నాయకులు పాల్గొన్నారు.

**నాయుడుపేటలో**

రాబోవు శాసనమండలి సమావేశంలో సిపిఎస్ రద్దుకోసం పోరాటం చేస్తామని పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో జరిగిన ధర్నాలో భాగంగా నవంబర్ 4న నాయుడు పేటలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు జి.టి.రాజశేఖర్, ఎం.రామ్మూర్తి రాజు, ఫ్యాప్టో నాయకులు 150మంది టీచర్లు పాల్గొన్నారు.

**కోవూరులో**

సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు ఫ్యాప్టో పోరాటం కొనసాగిస్తుందని జిల్లా ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలో భాగంగా కోవూరులో నవంబర్ 3న ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఫ్యాప్టో నాయకులు, 40మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో**

సిపిఎస్ రద్దు కోరుతూ నవంబర్ 3న ఆత్మకూరులో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.తులసీ రాంబాబు, జిల్లా కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.రవి బాబు, ఫ్యాప్టో సంఘాల నాయకులు, 80మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వెంకటగిరిలో**

సిపిఎస్ రద్దు కోసం ప్రయత్నిస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ బి. రాఘవేంద్రరెడ్డి అన్నారు. వెంకటగిరిలో నవంబరు 3న ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ జరిగిన నియోజక వర్గ స్థాయి ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యుటియఫ్ నాయకులు కె.ఉదయకుమార్, ఫ్యాప్టో సంఘాల నాయకులు, 80మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**బహుళైచ్చిక ప్రశ్నాపద్ధతి సరియైనది కాదు**

**నందలూరు :** 8,9 తరగతులకు సంగ్రహణాత్మక మదింపు పరీక్షలు బహుళైచ్చిక ప్రశ్నాపద్ధతిలో నిర్వహించడంపట్ల నందలూరులో యుటియఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 29న నిరసన కార్యక్రమం నిర్వహించారు. రౌఫ్‌బాషా, జయచంద్రరాజు, వరప్రసాద్, రమేష్, శ్యామ్యూల్, ప్రేమ్‌కుమార్, ఇమామ్‌బాషా, సుబ్బారాయుడు, సురేష్, కృపానందం, పిచ్చయ్యలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### శ్రీకాకుళం జిల్లా కార్యకర్తలకు అభినందనలు



యుటియఫ్ జిల్లా నూతన భవనంలో రాష్ట్ర మహాసభల అభినందన సభ డిసెంబర్ 26న సభ జరిగింది. శ్రీకాకుళం జిల్లా యుటియఫ్ భవనం (అమరజీవి అప్పారి వెంకటస్వామి భవనం) నిర్మాణంతోబాటు యుటియఫ్ 15వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించి విజయవంతం చేసిన ఉద్యమ శ్రేయోభిలాషులకు ఆర్థిక, హార్థిక సహాయసహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డిలు ఉద్యమాభివందనలు తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.కె.సాబ్జీ, పి.బాబురెడ్డిలు ప్రసంగిస్తూ పెన్షన్ సాధన సమితి, ఫ్యాప్టో, జెఏసి లాంటి ఐక్య ఉద్యమాలతో బాటు ఫిబ్రవరిలో రాష్ట్రస్థాయి స్వతంత్ర ఉద్యమాన్ని, జిల్లా, మండల స్థాయిలలో స్థానిక పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు. పిఆర్‌సి, సిపిఎస్, ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా యుటియఫ్‌పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి ప్రసంగిస్తూ మహిళా ఉద్యమాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.

సభకు జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షత వహించారు. ముందుగా జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర మహాసభల నిర్వహణ నివేదికను, కోశాధికారి పొందూరు అప్పారావు ఆర్థిక నివేదికను, జిల్లా ఆడిట్ కన్వీనర్ ఎ.శ్రీనివాస్ ఆడిట్ నివేదికను ప్రవేశపెట్టారు.

సభలో ఏపిఎన్‌జిఓ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా జెఏసి చైర్మన్ హనుమంతు సాయిరాం, జెఏసి సెక్రటరీ శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, సీనియర్ నాయకులు కె.రామలక్ష్మి, ఆర్.దమయంతి, జిల్లా కార్యదర్శులు ఎస్.జగదీశ్వరరావు, ఆరిక భాస్కరరావు, పి.ధర్మారావు, బి.చిట్టిబాబు, సుశీల, శారద, కె.వి.శ్రీరామూర్తి, జి.కోదండరావు, కె.గౌరినాయుడు, డి. ప్రకాశరావు, బాబూరావు, గొంటి సురేష్, లక్కోజి శ్రీనివాసరావు, గోరు కుమారస్వామి, పి.వాసు, జిల్లా నాయకులు ఎన్.అప్పల నాయుడు, పి.మాధవరావు, 42 మండల పట్టణ, ఐటిడిఏ శాఖల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు



ఎస్టీఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ 2,3 కలకత్తాలోని ఎబిటిటిఏ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ చైర్మన్ అభిజిత్ ముఖర్జీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పి.ఎన్.భారతి నివేదికలను ప్రవేశపెట్టారు. నివేదికలపై చర్చల్లో ఎపియుటియఫ్ నుండి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ సాబ్జీ మాట్లాడారు. న్యూ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) పథకాన్ని రద్దు చేసి పాతపెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని కోరుతూ దేశంలో సిపిఎస్ అమలు అవుతున్న రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

విద్యాహక్కు చట్టం- 2009ను రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దేశంలోని అన్ని రాష్ట్రాలలోను కామన్ స్కూల్స్ సిస్టమ్ అమలు చేయాలని, వివిధ రాష్ట్రంలలో ఖాళీగా ఉన్న 5 లక్షల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. జాతీయ విద్యా విధానంలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలని సూచించింది.

నూతన విద్యా విధానంలో ప్రజాస్వామ్య యుతం అయిన అభ్యుదయ భావాలు కలిగిన శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం రూపొందించాలని మతపరం అయిన అంశాలను తొలగించాలని డిమాండ్ చేసింది. ఎం.డి.ఎం పథకంలో ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానించింది. దేశంలోని వివిధ రాష్ట్రంలలో ఉపాధ్యాయులకు వివిధ బోధనేతర కార్యక్రమాలు అయిన సర్వేలు, ఆన్‌లైన్ వర్కు, పర్యావేక్షణా బాధ్యతలు అకౌంట్స్‌నిర్వహణలు నిర్మాణ బాధ్యతలు, అప్పగించరాదని బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేసింది. 7 జాతీయ మహాసభలను ఒరిస్సాలోని పూరి పట్టణంలో మే 4,5,6 తేదీలలో నిర్వహించాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది.

**భీమవరంలో**

### ఉపాధ్యాయులను విద్యా బోధనకే పరిమితం చేయాలి

పాఠశాల విద్యలో జిల్లా కలెక్టర్ల జోక్యం పెరగడం వలన ఉపాధ్యాయులపై ఒత్తిడి తీవ్రంగా పెరిగిందని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అన్నారు. భీమవరం డివిజన్ శాఖల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన వహించారు. సాబ్జీ ప్రసంగాన్ని కొనసాగిస్తూ బోధనేతర పనులవలన విద్యార్థులకు గుణాత్మక విద్య అందించలేకపోతున్నామన్నారు. ప్లేఫీల్డ్ నిర్మాణాలకు నిధులు ఎంపిడిఓలకు విడుదలచేసి ప్రధానోపాధ్యాయులకు మెమోలు జారీ చేయడం పట్ల తీవ్ర

అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సాచివేత ధోరణి అవలంబిస్తోందన్నారు. హామీలు తప్ప జిఓలు లేవన్నారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, 11వ వేతన సంఘాన్ని నియమించాలని, బకాయి ఉన్న రెండు విడతల డిఏ విడుదల చేయాలని, స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, అర్ధజీతపు సెలవుకు నగదు 2010 నుండి రిటైరైన వారికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సిని విద్యా శాఖ ద్వారానే నిర్వహించాలని, వెంటనే డిఎస్‌సి ప్రకటించాలని కోరారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో జనవరి 9న జరిగే తాలకా కేంద్రాల ధర్నాలు ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.




ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహా రావు, జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయకుమార్, జిల్లా నాయకులు సిహెచ్.వి.సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ కె.యోహాన్, పి.సీతారామ రాజు, భీమవరం డివిజన్ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అత్తిలిలో**

### సిపిఎస్ రద్దు పోరాటంలో పాల్గొనాలి

పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కొరకు జనవరి 9న జరిగే తాలూకా స్థాయి ధర్నాలలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యుడు టిజె జయకుమార్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 17న అత్తిలిలో జరిగిన పెన్షన్ సాధన సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి మాజీ మండల విద్యాశాఖాధికారి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి పి.విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### పిఆర్‌సి బకాయిలను చెల్లించాలి

పిఆర్‌సి 2010కి సంబంధించిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆర్థిక లోటును సాకుగా చూపడం సరికాదని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. డిసెంబర్ 26న గుంటూరులో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.నాగ మల్లేశ్వరరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిఎస్‌సిని విద్యాశాఖ ద్వారా నిర్వహించాలని, డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, 2008 హామీ పత్రాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ పద్మావతి మాట్లాడుతూ ఉపాధ్యాయులలో సగంమంది మహిళలు ఉన్నారని వారిని చైతన్యపరిచేందుకు కృషి చేయాలన్నారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి. మల్లేశ్వరరావు మాట్లాడుతూ పత్రిక చందాలను పెంచవలసి వుందన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు జరిగే పోరాటంలో అందరూ పాల్గొనాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి యుటియఫ్ దిక్సూచి అన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, సహాధ్యక్షులు విజయ సారధి, బి.ఆదిలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కొల్లిపరలో**

### ఉపాధ్యాయులు పోరాటాలకి సిద్ధంగా ఉండాలి

సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులందరూ పోరాటానికి సిద్ధంగా ఉండాలని, సిపిఎస్ రద్దుకోసం జరిగే పోరాటంతో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. డిసెంబర్ 27న గుంటూరు జిల్లా కొల్లిపర మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి మండలశాఖ అధ్యక్షులు దేవదాసు అధ్యక్షత వహించారు. అనంతరం 2018 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. సమావేశంలో మండల గౌరవాధ్యక్షులు ఎన్.ఆర్.కె.రమేష్, ప్రధానకార్యదర్శి పి.నేతాజి, రజనీకాంత్‌రెడ్డి, రెడ్డెమ్మ, సుగుణకుమారి, సూర్యకుమారి, శ్రీలత, సాయిబాబు, జి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**సూళ్ళూరుపేటలో**

### ప్రాంతీయ విద్యా సదస్సు




స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం ద్వారా విద్యను కార్పొరేట్‌పరంచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసిన కర్తవ్యం యుటియఫ్ కార్యకర్తలపై ఉందని ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకవర్గ సభ్యుడు సిహెచ్ శ్రీహరి అన్నారు. అక్టోబర్ 29న సూళ్ళూరుపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ప్రాంతీయ విద్యా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు జిల్లా కార్యదర్శి జిజె రాజశేఖర్ అధ్యక్షత వహించారు. తడ, సూళ్ళూరుపేట, దొరవారిసత్రం మండలాల నుండి 200మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### బోధన తప్ప బోధనేతర పనులు చేయం

ప్రభుత్వం ఉపాధ్యాయులచే బోధనేతర పనులు చేయించక తగదని, బోధన తప్ప బోధనేతర పనులను బహిష్కరిస్తామని జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.లక్ష్మిరాజా అన్నారు.

# యుటియఫ్ డైరీ ఆవిష్కరణలు



అనంతపురంలో



చిత్తూరులో



గుంటూరులో



కర్నూలులో



విజయనగరంలో



పశ్చిమగోదావరిలో

# FAPTO ధర్నాలు



ఒంగోలులో



అనంతపురంలో



గుంటూరులో




కృష్ణాలో



నెల్లూరులో



శ్రీకాకుళం రాజాంలో



సమ్మేటివ్ పరీక్షలను నిర్వహించుట సరికాదని కర్నూలు జిల్లా నందికొట్కూరులో నిరసన




అక్రమ అరెస్టులను ఖండిస్తూ భీమవరంలో నిరసన ర్యాలీ



ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయులకు నెలవారీ ప్రమోషన్లు ఇవ్వాలి



జిల్లాలో ఆగిపోయిన నెలవారీ పదోన్నతులు ఇవ్వాలని, సెలవు రోజులలో ఓపెన్ స్కూలు పరీక్షలు, వయోజన పరీక్షలకు హాజరైన ఉపాధ్యాయులకు సిసిఎల్ వినియోగించు కొనుటకు ఉత్తర్వులు, టిఎల్ఎం మేళా స్కూలు టైమింగ్స్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు పి.జయకర్, బి.గోపిమూర్తి, జిల్లా విద్యా శాఖాధికారి ఆర్ఎస్ గంగాభవానికి డిసెంబర్ 4న ప్రాతినిధ్యం చేశారు.

### నూతన జిల్లా విద్యాశాఖాధికారికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కమిటీ



పశ్చిమగోదావరి నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన సి.వి.రేణుకను రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి డిసెంబర్ 14న కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెలవారీ పదోన్నతులు చేపట్టాలని, దసరా సెలవులలో పరీక్షల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని, పెండింగ్‌లోఉన్న మెడికల్ రీయింర్స్‌మెంట్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. జిల్లా విద్యారంగ అభివృద్ధికి యుటియఫ్ సహకరిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, జిల్లా కోశాధికారి సూరపరాజు, జిల్లా ఆడిట్ కన్వీనర్ వి.సుబ్రహ్మణ్యం జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, వి.డి.గంగాధరరావు, ఏలూరు మండల, పట్టణ ప్రధానకార్యదర్శులు రాంబాబు, సాయిశ్రీనివాస్, మోహనరావు పాల్గొన్నారు.

### స్కూల్ కాంప్లెక్స్ తేదీలు మార్చాలి

జిల్లాలో 24,25 తేదీలలో జరుగు స్కూల్ కాంప్లెక్స్ తేదీలను సుబ్రహ్మణ్యం షష్ఠి, డిపార్టుమెంటు పరీక్షలు కారణంగా వాయిదా వేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తులు, జిల్లా ఏడి టి.స్వరాజ్యబాబుకు వినతి పత్రం అందచేశారు. జులై, సెప్టెంబర్ నెలలో సెలవు దినములలో జరిగిన వయోజన విద్య పరీక్షల నిర్వహణకు హాజరైన ఉపాధ్యాయులకు సిపిఎల్ మంజూరు చేయాలని వారు కోరారు.

**చిత్తూరు జిల్లా**

### సమస్యలను పరిష్కరించాలని డిఇఓకు వినతి



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మదనపల్లె యుటియఫ్ నాయకులు రవి ప్రకాష్, జి.వి.రమణ, గాలి రవీంద్రలు డిఇఓ పాండురంగస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 బదిలీల కౌన్సిలింగ్‌లో బదిలీ అయి రిలీవ్ కానీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వెంటనే రిలీవ్ చేయాలని, నెలవారీ పదోన్నతులను వెంటనే చేపట్టాలని, ఉపాధ్యా యుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, క్లీనింగ్ కార్మికులకు పెండింగ్‌లో వున్న 8 నెలల గౌరవవేతనం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఓ చేతుల మీదుగా యుటియఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు ముత్యాలరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, ఉత్తన్న, సుధాకర్‌నాయుడు, పురం వెంకట రమణ, భాస్కర్‌రెడ్డి, రమేష్, ఆదినారాయణ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యలపై డిఇఓకు వినతి

**చిత్తూరు అర్బన్ :** యుటియఫ్ నూతన కార్యవర్గం జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామిని కలిసి జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించింది. నెలవారీ పదోన్నతులు చేపట్టాలని, బదిలీలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, వేసవి సెలవుల్లో శిక్షణపొందిన వారికి అర్జిత సెలవులు కేటాయించాలని, పాఠశాలల్లో మరుగుదొడ్లు క్లీనింగ్ చేసేవారికి గౌరవవేతనం ఇవ్వాలని, మధ్యాహ్న భోజనానికి బియ్యం, కోడిగుడ్లు సక్రమంగా పంపిణీ చేయాలి, 2008 డిఎస్‌సిలో నియమితులైన ఉపాధ్యాయులకు వేతన రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాలరెడ్డి జిల్లా నాయకులు దేవరాల నిర్మల, జివి రమణ, రాధాకృష్ణ, రమేష్‌నాయుడు, సోమ చంద్రరెడ్డి, చంద్రారెడ్డి, పరంధామనాయుడు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## విద్యారంగానికి మార్గదర్శకుడు అబుల్‌కలాం ఆజాద్




మౌలానా అబుల్‌కలాం ఆజాద్ 129వ జయంతి కార్యక్రమం కడప యుటియఫ్ జిల్లా కార్యాలయంలో నవంబర్ 11న జరిగింది. అజాద్ చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, సహాధ్యక్షులు దొర్ల రూతు ఆరోగ్యమేరి పూలమాలతో నివాళు లర్పించారు. భారత తొలి విద్యాశాఖామంత్రిగా ఆజాద్ సేవలను కొనియాడారు. లౌకిక విధానాలను విద్యారంగంలో అభివృద్ధి చేయడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె.గంగన్న, వై.మస్తానయ్యా, సి.వి.రమణ, దేవదత్తం, ఎస్.జిలాని, ఎస్.దావుద్దీన్, ఎస్.రఫీక్, రమేష్, ఎస్.జావేద్, ఎస్.మస్తాన్‌భాషా, జి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## సామాజిక ఉద్యమకారుడు జ్యోతీరావుపూలే



**ఎమ్మిగనూరు :** జ్యోతిరావుపూలే 127వ వర్ధంతి ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప మాట్లాడుతూ సమాజంలోని కులవివక్ష, బాల్యా వివాహాలు, వితంతువులపట్ల వివక్ష వంటి విధానాలపై పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావుపూలే అన్నారు. స్త్రీ చైతన్యంతోనే సామాజిక రుగ్మతలను పారద్రోలవచ్చన్నారు. స్త్రీ విద్యకోసం పాఠశాల ఏర్పాటుచేసిన మహనీయుడన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి, రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘవేంద్ర, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కౌలన్న, దేవపాలు, మాధవస్వామి, వీరభద్రయ్య, లక్ష్మన్న, భాస్కర్, నాగేశ్వర రావు, రహమాన్, ఎం.సుధాకర్, బుగ్గ నాగరాజు, నారాయణ, వి.రాజు, లింగన్న, జి.నాగరాజు, ఎం.రాజు, జ్ఞాన ప్రకాష్, విజయ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. మున్సిపల్ టీచర్ల సీనియార్టీపై వివరణ ఉత్తర్వులు
   **మెమో నం.881534/డి1/2017-1 ఎంఏ&యుడి; తేది.1.12. 2017.**
2. ఉద్యోగ నియామకాల్లో వయోపరిమితి 42 సం॥లకు పెంపుదల ఉత్తర్వుల గడువుపెంపు.
   **జిఓ ఎంఎస్ నం.182 జిఏడి; తేది.04.12.2017**
3. ఏపి టెట్ నిర్వహణకు మార్గదర్శకాలు
   **జిఓ ఎంఎస్ నం.91 విద్య; తేది.11.12.2017**
4. 2017 బదిలీలలో రిలీవ్‌కాని టీచర్లకు రిలీవ్ చేయుట గురించి
   **ఆర్‌సి నం.1882/Estt-III/ 2017 సిఎస్ఇ; తేది.04.12.2017**
5. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగింపు
   **జిఓ ఎంఎస్ నం.421 ఎంఏ & యుడి; తేది.05.12.2017**
6. పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరి
   **జిఓ ఎంఎస్ నం.90 విద్య; తేది.28.11.2017**
7. పదవ తరగతి పరీక్షలకు అదనపు ఫీజు వసూలు చేయరాదు
   **ఆర్‌సి నం.877/పిఎస్-1/2017 సిఎస్ఇ; తేది.12.12.2017.**
8. సిపిఎస్‌లోని సమస్యలు పరిష్కరించకపోతే 10 లక్షల జరిమానా
   **మెమో నం.డి4/13188/2013 డిటిఏ; తేది.08.12.2017.**
9. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1వ తేదీనే జీతాల చెల్లింపుపై వివరణ
   **ఆర్‌సి నం.734; తేది.01.12.2017 సిఎస్ఇ**
10. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1వ తేదీన జీతాల చెల్లింపు 2018 జనవరి నుండి వర్తింపు
    **జిఓ ఎంఎస్ నం.196 ఆర్థిక; తేది.12.12.2017**
11. ప్రకాశం, చిత్తూరు, మచిలీపట్నం పట్టణాలకు హెచ్‌ఆర్ఏ పెంపు
    **జిఓ ఎంఎస్ నం.195 ఆర్థిక; తేది.12.12.217**
12. సస్పెన్డ్ అయిన ఉద్యోగులను ప్రాధాన్యతా పోస్టులలో నియమించ రాదు.
    **జిఓ ఆర్‌టి నం.2752 జిఏడి; తేది.11.12.2017**
13. శ్రీకాకుళం యుటియఫ్ మహాసభలకు ఆన్‌డ్యూటీ
    **మెమో నం.18025/8/2017-జనరల్ విద్య; తేది.13.12.2017**
14. ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన వారికి ఆన్‌డ్యూటీ
    **మెమో నం.18025/10/2017-జనరల్ జిఏడి;తేది.14.12.2017**
15. పాఠశాలల్లో కూచిపూడి నాట్య శిక్షణకు ఉపాధ్యాయుల నియామకం.
    **లెటర్ ఆర్‌సి నం.317/బి/ఎస్‌సిఇఆర్‌టి/2017; తేది.19.9.2017**
16. సిఆర్‌టిల గౌరవ వేతనం పెంపుదల
    **ప్రొ.నెం. COTW 17021(33)/4/2017-డి.సెక్. డిటి డబ్ల్యు తేది.12.12.2017.**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించడా నికి పోస్టల్ డిపార్టు మెంట్ వారికి, రిజిష్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతి పాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం. **- సంపాదకవర్గం**



మంత్రి గంటా శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర నాయకత్వం



సమస్యలపై కె.సంధ్యారాణికి వివరిస్తున్న రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు




ఎస్‌టిఎఫ్‌ఐ సిఇసి జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఎస్‌కె సాబ్జీ




పెన్షన్ సాధన సమితి సమావేశంలో ఐ.వెంకటేశ్వరరావు



పెన్షన్ సాధన సమితి సమావేశంలో పి.బాబురెడ్డి




మహాసభల ఆహ్వాన సంఘ అభినందన సభ

ఫ్యాప్టో 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమం










యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీమతి లక్ష్మిరాజ్యం, ఎస్ఏ ఎస్ఎస్ ప॥గో॥ జిల్లా యలమంచిలి (మం) రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-



శ్రీ ఎ.చెల్లారావు, జిహెచ్ఎం, సిహెచ్.ఎస్.ఎన్. ఎంపిఎల్ హైస్కూల్ తుని, తూర్పుగోదావరి జిల్లా రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-



శ్రీ కె.కృష్ణమూర్తి, ఎస్ఏ (సోషల్) రిటైర్డ్ టీచర్ భీమవరం (మం), పశ్చిమగోదావరి జిల్లా పదవీ విరమణ సందర్భంగా రాష్ట్రసంఘానికి విరాళం రూ.2000/-



శ్రీ గుబ్బల గణేశ్వరరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం జువ్వల పాలెం, కాళ్ళ (మం), పశ్చిమగోదావరి జిల్లా పదవీ విరమణ రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-



కృష్ణా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వి.సుబ్బారావు , పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.5000/-



శ్రీమతి ఈ. సువర్ణ కుమారి పిఎస్ హెచ్, కాకినాడ రిటైర్మెంట్ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం 2000/-

RNI. No. 25433/75 IKYA UPADHYAYA Dt. of Pub. : 07/01/2018 Dt. of Posting : 11,12/01/2018 No.of Pages : 56 Licence No. D/VJ/159/2018-20


తూర్పుగోదావరి జిల్లాలో

## జిల్లా మహాసభలు



ప్రకాశం జిల్లా టంగుటూరులో



పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలులో


చిత్తూరు జిల్లా మదనపల్లెలో



గుంటూరు జిల్లా మంగళగిరిలో


కృష్ణా జిల్లా తిరువూరులో



అనంతపురం జిల్లా కొత్తూరులో


విజయనగరం జిల్లాలో



కర్నూలు జిల్లాలో


రాష్ట్ర మహాసభలలో అమరవీరుల స్థూపం వద్ద నివాళుర్పిస్తున్న నాయకులు



రాష్ట్ర మహాసభలలో సాంస్కృతిక కార్యక్రమాలు



ఏపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం నిరవధిక నిరాహారదీక్షలకు మద్దతుగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

To, ____________________________________

____________________________________

____________________________________

____________________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawda-02.
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao